మే - 2016

DECCAN LAND, HYDERABAD

45

₹20

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక



- తొలి స్మృతి కావ్యం ఏది?
- భాగ్యరెడ్డి వర్మ రచనలు
- కెమెరాలో భద్రం 'తెలంగాణ'
- అన్నవరం కుంచెలో సహజత్వం









Artist: Annavaram Srinivas

ప్రత్యేక కథనం: 33వ పేజీలో..















Photographer : A.Gangadhar

ప్రత్యేక కథనం: 8వ పేజీలో..




## మహిళలకు మిగిలేది విచారమేనా?

పురుషులతో పోలిస్తే మహిళలకు మరెన్నో సమస్యలు. శారీరకం, మానసికం, సామాజికం, ఆర్థికం...ఇలా ఎన్నో అంశాల్లో మహిళలు అడుగడుగునా ఇక్కట్లకు లోనవుతున్నారు. పురుషాధిక్య సమాజం వారి ఇబ్బందులను రెట్టింపు చేస్తోంది. ఈ నెలలో మదర్స్ డే నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే నేపథ్యంలో విచారంలో ఉన్న ఓ మహిళ చిత్రం (అన్నవరం శ్రీనివాస్ పెయింటింగ్) ఈ మాసం ముఖచిత్రం. మహిళలను విచారానికి దూరం చేసే ప్రయత్నాలకు మరి ఈ నెలలోనైనా నాంది పలుకుదాం.

TELANGANA RESOURCE CENTRE

"**CHANDRAM**" 490, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: deccanlandindia@gmail.com website : www.deccanland.com







## వాస్తవ పరిస్థితికి దర్పణం

'అందరి సహకారంతోనే అందరికి విద్య' వ్యాసం నేటి వాస్తవ పరిస్థితులకు దర్పణం పట్టింది. రకరకాల విధానాలు, సంస్కరణలతో విద్యారంగాన్ని సంక్లిష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యారంగాన్ని పూర్తిగా ప్రభుత్వరంగంలోనే కొనసాగించడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగాన్ని కొన్ని కట్టుబాట్లతో అనుమతిస్తూ ముందుకెళ్ళాల్సిన అవసరం ఉంది. ఆ దిశలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

**– పి.నరేష్, యాదగిరి గుట్ట**

## తెలంగాణ చరిత్ర రచనలో లోపాలు

ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచేది, వారిని ఒక్కటిగా నిలిపేది ఒక ప్రాంత చరిత్ర, సంస్కృతి. వాటిని రికార్డు చేయడంలో లోపాలు చోటు చేసుకుంటే అది ఇతరత్రాగా అనేక అపోహలకు, అనర్థాలకు దారి తీసే అవకాశం ఉంది. నిజానిజాలను నిగ్గు తేలుస్తూనే ఉజ్వల భవితకు మార్గం చూపేదిగా చరిత్ర రచన ఉండాలి. చరిత్ర రచన ప్రభుత్వపరంగా జరిగితే పాలకుల ఉద్దేశాలు అందులో ప్రతిఫలించే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రభుత్వ సహకారం లేకుండా వ్యక్తులు, సామాజిక సంస్థలు ఈ బృహత్తర పనిని చేయడం అసాధ్యం. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేసి ఆయా రంగాల నిపుణులతో తెలంగాణ చరిత్ర రచనకు నడుం బిగించాలి.

**– కె.వెంకటేశ్, వనపర్తి**

## చరిత్ర సంబంధిత రచనలకు ప్రాధాన్యం

ఓ ఇరవై ఏళ్ళ కిందట...గోదావరి, కృష్ణా నదులు అంటే అవి ఆంధ్రా ప్రాంతంలోనే పారుతాయి అని విద్యార్థులు అనుకునే దుస్థితి ఉండేది. నదులు అనే కాదు...పుణ్యక్షేత్రాల విషయంలోనూ అంతే. అన్నింటా సీమాంధ్ర ప్రాబల్యం ఉండేది. చరిత్ర రచనలోనూ అలానే జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా మన చరిత్రను మనం వెలుగులోకి తెచ్చుకోవాలి. ఏ చిన్న చారిత్రక ఆధారాన్ని కూడా వదలకూడదు. రేపటి నాడు వెలుగులోకి వచ్చే మన మహత్తర చరిత్రకు అదే పెద్ద లింక్ కావచ్చు. ఈ దృష్టితో చూస్తే 'కాకతీయుల మంత్రి నాగయ్యగన్న' లాంటి రచనలు మరిన్ని రావాల్సిన అవసరం ఉంది.

**– వి.సుజాత, ఖమ్మం**

## తెలంగాణ కళలు, హస్తకళలు

కళలకు, హస్తకళలకు, జానపద కళారూపాలకు పెట్టింది పేరు తెలంగాణ. డిజిటల్ యుగంలో వీటి గురించి పట్టించుకునే వారు క్రమంగా కరువైపోతున్నా రు. వాటి విశిష్టతను తెలియజేస్తూ, వాటిని కాపాడుకోవాల్సిన అవసరంపై ప్రజలను చైతన్య వంతులను చేయాల్సిన అవసరం ఉంది. ఆయా అంశాలపై మీరు ప్రచురిస్తున్న వ్యాసాలు ఈ మహత్తర ప్రయత్నానికి ఊతమిచ్చేవిలా ఉన్నాయి. అభినందనలు.

**– టి. భీమయ్య, సంగారెడ్డి**

మీ లేఖలను E-mail: deccanlandindia@gmail.comకు పంపించవచ్చు

# మలి తెలంగాణ ఉద్యమ నవలల పోటీ

విశాల సాహిత్య అకాడమి తరఫున మలి తెలంగాణ ఉద్యమాన్ని చిత్రించే చారిత్రక నవలల పోటీ నిర్వహిస్తున్నాము.

**నిబంధనలు :**

1) 1995 నుండి 2015 దాకా సాగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, ప్రధాన ఇతివృత్తం.
2) రచయితలు రాష్ట్ర స్థాయి ఉద్యమంతో పాటు తమ జిల్లాలో సాగిన ఉద్యమాలను, మలుపులను చిత్రించడం అవసరం. ఇందుకుగాను గ్రూప్-1, గ్రూప్-2 పోటీ పరీక్షల కోసం వెలువడిన పుస్తకాలను చదవడం అవసరం.
3) ఎంపిక చేసిన 5 నవలలకు ఒక్కొక్క నవలకు రూ.10,000 చొప్పున పురస్కారం.
4) ప్రముఖ తెలంగాణ సాహితీ వేత్తలు న్యాయ నిర్ణేతలుగా నవలలను ఎంపిక చేస్తారు.
5) ఏ జిల్లా రచయితలు ఆ జిల్లా ఉద్యమ విశేషాలను కూడా కలుపుకుని రాయాలి.
6) తమ స్థానిక తెలంగాణ భాషలోనే మొత్తం నవలను రాయాలి.
7) నవల రాతప్రతి 200-250 పేజీల మధ్య ఉండాలి.
8) అచ్చులో నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి ప్రమాణాల ప్రకారం 220 పేజీలు వచ్చేట్టుగా ఉండాలి.
9) ఎన్‌బిటి పుస్తకాల్లో సుమారుగా 16 పాయింట్ అక్షరంలో లైన్‌కు సుమారు 30 అక్షరాలు, పేజికి 28 లైన్లు చొప్పున ఉంటాయి. ఇలా నవల సైజును సరిచూసుకుని పంపడం మంచిది.
10) ఆగస్టు 28న ఆదివారం జరిగే బి.ఎస్.రాములు జన్మదిన సభలో పురస్కారాల ప్రదానం.
11) నవల రాత ప్రతులు, డిటిపి ప్రతులు మాకు చేరవలసిన చివరి తేది : 25-07-2016.

**ఇతర వివరాలకు,**
**నవలలు పంపవలసిన చిరునామా:**

విశాల సాహిత్య అకాడమి
బి.ఎస్.రాములు, సామాజిక తత్వవేత్త
201, సులేఖ గోల్డెన్ టవర్స్,
2-2-186/53/5, రామకృష్ణనగర్,
బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్ - 500013
**ఫోన్: 8331 966 987**

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 4 సంచిక : 9 పేజీలు : 60

మే - 2016

సంపాదకులు

**యం. వేదకుమార్**

అసోసియేట్ ఎడిటర్

**ఎన్. వంశీ మోహన్**

సెల్ : 9848902520

లే అవుట్ & కంపోజింగ్

**చరిత ఇంప్రెషన్స్**

కవర్‌పేజీ ముఖచిత్రం

**అన్నవరం శ్రీనివాస్**

వాణిజ్య ప్రకటనలు

**9030626288**

ముద్రణ:

DECCAN PRESS

ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

"CHANDRAM" 490,

St.No. 12, Himayatnagar,

Hyderabad - 500 029.

Mobile: 9030626288

Fax: 040-27635644

E-mail: deccanlandindia@gmail.com

website : www.deccanland.com


# లోపలి పేజీల్లో...




కెమెరాలో భద్రం 'తెలంగాణ' ........ దక్కన్ న్యూస్ ........ 8

తొలి స్మృతి కావ్యం ఏది? ........ డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ........ 9

తెలుగు వాచకాల విశిష్టత ........ బి.ఎస్.రాములు ........ 12

నిర్మల్ బొమ్మలు ........ దక్కన్ న్యూస్ ........ 17

రామాయణ కాలపు జలపాతాలు ........ ద్యావనపల్లి సత్యనారాయణ ........ 19

జాతీయ సాహిత్యంలో తెలుగోళ్ల స్థానమేది? ........ తెలకపల్లి రవి ........ 22

పాటల పాలికేక పాలిశెట్టి లింగయ్య ........ అంబటి వేకువ ........ 23

తీర్పు ........ దక్కన్ న్యూస్ ........ 26

తెలంగాణ చరిత్రలో తప్పులు సరిదిద్దుదాం ........ దక్కన్ న్యూస్ ........ 29

అన్నవరం కుంచెలో జాలువారే సహజత్వం ........ ఎస్.శంకర్ ........ 33

ఇంటి భాషంటే ఎంత చులకనో! ........ నూర్బాషా రహంతుల్లా ........ 36

పైగా టూంబ్స్ ........ యం. వేదకుమార్ ........ 39

పబ్లిక్ డిమాండ్ ........ దక్కన్ న్యూస్ ........ 41

భాగ్యరెడ్డి వర్మ రచనలు వెలుగులోకి రావాలి! ........ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 49

1886లోనే హైదరాబాద్‌లో మూకీల ప్రదర్శన ........ హెచ్. రమేష్ బాబు ........ 51

'జైలు లోపల' కథలు - అనుశీలన ........ డాక్టర్ ఎస్.రఘు ........ 52

పుస్తకం ........ దక్కన్ న్యూస్ ........ 58


## వార్షిక చందా

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక చందాదారులుగా చేరదల్చుకున్న వారు పై చిరునామాకు రూ. 200 ఎం.ఒ. పంపించవచ్చు. లేదా దక్కన్‌ల్యాండ్ పేరిట డీడీ పంపవచ్చు. చిరునామా, ఫోన్ నెంబర్ వివరాలు స్పష్టంగా తెలియజేయగలరు.

'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ప్రత్యేక దినాలు




## మే 2016 కొన్ని ముఖ్యమైన రోజులు

1. మే డే-స్కూల్ ప్రిన్సిపాల్స్ డే-న్యూ హోమ్ ఓనర్స్ డే-ఎగ్జిక్యూటివ్ కోచింగ్ డే-బ్యాట్‌మాన్ డే -మదర్ గూస్ డే
2. బేబీ డే
3. టు డిఫ్రెంట్ కలర్డ్ షూస్ డే-పారానార్మల్ డే-గార్డెన్ మెడిటేషన్ డే-వరల్డ్ ఆస్మా డే
4. పెటైట్ అండ్ ప్రౌడ్ డే-ఫైర్ ఫైటర్స్ డే-స్టార్ వార్స్ డే-స్కూల్ నర్స్ డే
5. కార్టూనిస్ట్స్ డే
6. బీవరేజ్ డే-మిలిటరీ స్పౌస్ అప్రిసియేషన్ డే-నో డైట్ డే-నో హోమ్‌వర్క్ డే
7. రోస్ట్‌లెగ్ ఆఫ్ ల్యాంబ్ డే-ఫ్రీ కామిక్‌బుక్ డే-జాయిన్ హ్యాండ్స్ డే
8. లెమోనెడ్ డే-ఫ్రీ ట్రేడ్ డే-ఐరిస్ డే-నో సాక్స్ డే
9. మస్కటో డే-లాస్ట్ సాక్ మెమోరియల్ డే
10. స్టే అప్ ఆల్ నైట్ నైట్-మదర్ ఓషియన్ డే-వరల్డ్ లుపస్ డే-విండ్ మిల్ డే
11. ట్విలైట్ జోన్ డే-థర్డ్ షిఫ్ట్ వర్కర్స్ డే-ఈట్ వాట్ యు వాంట్ డే -డొనేట్ ఎ డేస్ వేజ్ టు ఛారిటీ డే-రూట్ కెనాల్ అప్రిసియేషన్ డే-రిసెప్షనిస్ట్స్ డే
12. ఇంటర్నేషనల్ నర్సెస్ డే-ఓడోమీటర్ డే-లిమరిక్ డే-నట్టీ ఫడ్జ్ డే
13. టాప్ గన్ డే-లెప్రెచౌన్ డే-ఫ్రాగ్ జంపింగ్ డే-బ్లేమ్ సమ్‌వన్ ఎల్స్ డే
14. ట్రైన్ డే-ఫెయిర్ ట్రేడ్ డే-చికెన్ డాన్స్ డే-ఇంటర్నేషనల్ ఆస్ట్రానమీ డే
15. స్ట్రా హ్యాట్ డే-చాకొలెట్ చిప్ డే-నైలాన్ స్టాకింగ్స్ డే
16. అకౌంటింగ్ డే-సీ మంకీ డే-బయోగ్రాఫర్స్ డే-ఇంటర్నేషనల్ వర్చువల్ అసిస్టెంట్స్ డే-డ్రాయింగ్ డే
17. వరల్డ్ బ్యాంకింగ్ డే-ప్యాక్ ర్యాట్ డే-వరల్డ్ హైపర్‌టెన్షన్ డే-వరల్డ్ టెలికమ్యూనికేషన్స్ డే
18. నో డర్టీ డిషెస్ డే-గోల్ఫ్ డే-మ్యూజియం డే-విజిట్ యువర్ రిలేటివ్స్ డే
19. మే రే డే
20. ఎన్‌డేంజర్డ్ స్పెసీస్ డే-పిజ్జా పార్టీ డే-పిక్ స్ట్రాబెర్రీస్ డే-బి ఎ మిలియనీర్ డే-బైక్ టు వర్క్ డే-వెయిట్స్ అండ్ మెజర్స్ డే
21. రప్చర్ పార్టీ డే-వరల్డ్ విస్కీ డే-ఐ నీడ్ ఎ ప్యాచ్ ఫర్ దట్ డే-లెర్న్ టు స్విమ్ డే
22. గోత్ డే-మారిటైమ్ డే-హార్వే మిల్క్ డే
23. టైటిల్ ట్రాక్ డే-లక్కీ పెన్నీ డే-టర్టిల్ డే
24. బ్రదర్స్ డే-టైరా డే-ఎస్కార్‌గాట్ డే
25. టవల్ డే-సీనియర్ హెల్త్ & ఫిట్‌నెస్ డే-ట్యాప్ డాన్స్ డే
26. వరల్డ్ లిండీ హాప్ డే-బ్లూబెర్రీ చీజ్ కేక్ డే
27. డోంట్ ఫ్రై డే-సెల్లోఫేన్ టేప్ డే-సన్ స్క్రీన్ డే
28. హమ్‌బర్గర్ డే-అమ్నెస్టీ ఇంటర్నేషనల్ డే
29. లెర్న్ అబౌట్ కంపోస్టింగ్ డే-పుట్ ఎ పిల్లో ఆన్ యువర్ ఫ్రిడ్జ్ డే-బిస్కట్ డే-ఇండియానాపోలిస్ 500 డే
30. మింట్ జులెప్ డే-లూమిస్ డే-వాటర్ ఎ ఫ్లవర్ డే
31. నో టొబాకో డే-సేవ్ యువర్ హియరింగ్ డే-వెబ్ డిజైనర్ డే-మాకరూన్ డే

**(గమనిక: ఈ జాబితా సమగ్రం కాదు. కొన్ని 'స్పెషల్ డే'లను మాత్రమే ఇస్తున్నాం)**

చందదారులుగా చేరండి! **దక్కన్ ల్యాండ్** చందదారులను చేర్పించండి!

'తెలంగాణ రిసోర్స్ సెంటర్' ఆధ్వర్యంలో ఎం.వేదకుమార్ సంపాదకత్వంలో ప్రజాఉద్యమాల వేదికగా ఆరంభమైన 'దక్కన్‌ల్యాండ్' తెలుగు సామాజిక రాజకీయ మాసపత్రిక అనతికాలంలోనే అన్ని వర్గాల ఆదరణ పొందింది. తెలంగాణ ఉద్యమకారులకు కరదీపికగా మారింది. ఈ పత్రిక మరిన్ని వర్గాలకు చేరడంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావుల అమూల్య సహకారాన్ని కోరుతున్నాం. చందదారులుగా చేరడంతోపాటు తమకు తెలిసినవారిని చందదారులుగా చేర్పించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

మా చిరునామా
DECCAN LAND
"CHANDRAM" 490, St.No. 12, Himayatnagar
Hyderabad - 500 029. Mob: 9030626288
mail: deccanlandindia@ gmail.com, www.deccanland.com

చందా వివరాలు:
వార్షిక చందా : రూ. 200
2 సం॥లకు : రూ. 400
'దక్కన్ ల్యాండ్' పేరిట ఎంఓ, మనీఆర్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.

# కరువును జయిద్దాం

పదేళ్ళకోసారి, ఇరవై ఏళ్ళకోసారి కరువొస్తేనే తట్టుకోవడం కష్టం. అలాంటి గత ఆరు దశాబ్దాలుగా పదుల సంఖ్యలో కరువుకాటకాలు తెలంగాణను చుట్టుముట్టాయి. కరువు అనేది ప్రకృతి వైపరీత్యంగా భావించి చేతులు దులిపేసుకోలేం. కరువును జయించే మార్గాలు అనేకం ఉన్నాయి. మరి వాటిలో ఏ ఒక్కటి కూడా గత ప్రభుత్వాల హయాంలో ఎందుకు అమలు కాలేదు? కరువును జయించే ప్రయత్నాలు తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాతనే ఎందుకు మొదలయ్యాయి? ఈ రెండు ప్రశ్నలకు జవాబులు తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో లభిస్తాయి.

అరవై ఏళ్ళ పాటు నాటి పాలకులు తెలంగాణ ప్రాంతంపై చూపించిన వివక్ష కారణంగా చిన్న పాటి కరువు కూడా భారీస్థాయి ప్రభావాన్ని కనబరిచే దుస్థితి నెలకొంది. పంటపొలాలు బీళ్ళుగా మారిపోయాయి, పంటలను తగులబెట్టేసుకుంటున్నారు, పాడిపశువులను అయిన కాడికి అమ్ముకుంటు న్నారు, పల్లె కన్నీరెట్టింది, ఎండిపోయిన చెరువులు, చుక్క నీరు లేని బావులు.... ఇలా కరువు కష్టాలను ఏకరువు పెట్టడం సమాజంలోని కొన్ని వర్గాలకు, పార్టీలకు ఇటీవలి కాలంలో ఓ అలవాటుగా మారిపోయింది. ఇక్కడ గమనించాల్సిన అంశం మరొకటి కూడా ఉంది. గత ఆరు దశాబ్దాలుగా కూడా తెలంగాణలో ఇలాంటి దుర్భిక్ష పరిస్థితినే ఉంది. తెలంగాణ ఉద్యమం రావడానికి గల కార ణాల్లో ఇది కూడా ప్రధాన అంశమే.




కరువు అనేది సంబరపడేటందుకు పండుగ లాంటిది కాదు. ప్రజలకు అది అందించేది చేదు జ్ఞాపకాలే. అప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం వల్ల కలిగేది ఉపశమనమే తప్ప అంతిమ ఫలితం కాదు. ఇలాంటి అంతిమ ఫలితాన్ని సాధించాలంటే అందుకు కావాల్సింది నాయకుల్లో చిత్తశుద్ధి. ప్రజల పక్షాన మాట్లాడుతున్నామంటున్న పార్టీలు సంబంధిత పరిష్కార మార్గాలను చూపాలి. తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో ఇప్పుడిప్పుడే పొరుగు ప్రాంతాలకు చెందిన ఒకనాటి నాయకుల వివక్షలు వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణకు వారు ఏవిధంగా అన్యాయం చేసిందీ అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో కరువు నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఏర్పడింది.

గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయి... ఇలా అన్ని స్థాయిల్లోనూ వివిధ రకాలుగా కరువు నివారణ చర్యలను తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కావడంతో ఈ దిశలో చేపట్టిన కార్యక్రమాలు ఇంకా ఓ కొలిక్కి రావడం లేదు. వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. సమాజంలోని విభిన్న వర్గాలు ఇందుకు సహకరించాలి. అప్పుడు మాత్రమే ఈ కరువును మనం సమర్థంగా ఎదుర్కోగలం. మన తెలంగాణ – కరువును జయించిన తెలంగాణ– కావాలి.





(యం. వేదకుమార్)
ఎడిటర్

# కెమెరాలో భద్రం 'తెలంగాణ'







తెలంగాణలో ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, రాజకీయాలకు సీరియస్‌గా తమ కెమెరాలతో దృశ్యరూపం ఇస్తున్న అతి కొద్ది మంది సీనియర్ మీడియా ఫొటోజర్నలిస్టులలో ఒకరు గంగాధర్. ప్రెస్ ఫొటోగ్రఫీలో 20 ఏళ్ళకు పైగా అనుభవం ఉన్న ప్రొఫెషనల్ ఫొటోజర్నలిస్టు ఆయన.

**చదువు:** గంగాధర్ జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుంచి బీఎఫ్ఏ (ఫొటోగ్రఫీ), ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంసీజే చేశారు.

**ఉద్యోగం:** ఆయన ప్రస్తుతం నమస్తే తెలంగాణలో చీఫ్ ఫొటోజర్నలిస్టుగా పనిచేస్తున్నారు. గతంలో ఆయన వార్త దినపత్రికలో 13 ఏళ్ళు, సుప్రభాతం మ్యాగజైన్‌లో 3 ఏళ్ళు పని చేశారు.

**విధి నిర్వహణలో:** నమస్తే తెలంగాణ దినపత్రిక చీఫ్ ఫోటో గ్రాఫర్‌గా తెలంగాణ సంస్కృతి, పండుగలు, జాతరలు, తెలంగాణ ఉద్యమం, టీఆర్ఎస్ పోరాటం లాంటి వాటిపై అత్యధికంగా ఫోటోలు అందించారు. వార్త దినపత్రికలో ఉన్నప్పుడు అన్ని రకాల రెగ్యులర్ అసైన్‌మెంట్స్ నిర్వహించడంతో పాటు సండే మ్యాగజైన్‌కు కథనాలు కూడా అందించారు. టీఆర్ఎస్ పార్టీ 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో ఆవిర్భవించిన నాటి నుంచి ఇప్పటి వరకూ చేపట్టిన కార్యక్రమాల సంబంధిత ఫోటోలు ఆయన కలెక్షన్‌లో ఉన్నాయి.

**అవార్డులు:** న్యూ మిలీనియం సెలెబ్రేషన్స్ థీమ్‌పై జరిగిన జాతీయ స్థాయి ఫోటోకాంటెస్ట్‌లో ఆయన 3వ బహుమతి పొందారు. అప్పటి ఏపీ ప్రభుత్వం, స్టేట్ ఫోటోజర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన వివిధ రాష్ట్రస్థాయి పోటీల్లో ఎన్నో బహుమతులు పొందారు. భారత ప్రభుత్వ సాంస్కృతిక విభాగం నుంచి తెలంగాణ జిల్లాల్లో జానపద కళారూపాల డాక్యుమెంటేషన్‌కు సంబంధించి ఫెలోషిప్ (2002- 2003)ను ఆయన పొందారు.

**ఎన్నో విశేషాలు:** 'టెంపుల్స్ ఆఫ్ తెలంగాణ' కాఫీ టేబుల్ బుక్ తీసుకు రావడంలో ఆయన కీలక ఫోటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వేములవాడ, భద్రాచలం, యాదగిరి గుట్టలపై నమస్తే తెలంగాణ ప్రత్యేక సంచికలు తీసుకువచ్చింది. వాటికి ఆయన తనవంతు సహకారం అందించారు. రాష్ట్రంలోని వివిధ మ్యాగజైన్లు ఆయన ఫోటోలు ప్రచురించాయి. తెలంగాణ ఉద్యమంలో భాగస్వామిని కావడం తనకు గర్వకారణం అని చెబుతారు గంగాధర్. ఆయన వార్తలో పని చేసేటప్పుడు నాటి అసిస్టెంట్ ఎడిటర్ టంకశాల అశోక్‌తో కలసి హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు 160 కి.మీ. బైక్‌పై ప్రయాణిస్తూ తెలంగాణ ఉద్యమంపై వివిధ ప్రజల అభిప్రాయాలను సేకరించడంలో తోడ్పడ్డారు. అది 2001 మే 17న 'సింహగర్జన' రోజున వార్త దిన పత్రికలో బ్యానర్ ఐటమ్‌గా వచ్చింది. దానికి చక్కటి స్పందన లభించింది.

**వ్యక్తిగతం:** కరీంనగర్ జిల్లాకు చెందిన గంగాధర్ 1970 సెప్టెంబర్ 4న జన్మించారు. తండ్రి ఎ.లక్ష్మీనారాయణ రిటైర్డ్ టీచర్. వీరిది పద్మశాలి కుటుంబం.

- దక్కన్ న్యూస్ ద

జ్ఞానం లేని ఉత్సాహం వెలుతురు లేని మంటలాంటిది.

## తెలంగాణ సాహిత్య దృశ్యం

# తొలి స్మృతి కావ్యం ఏది?

స్మృతి కవిత, స్మృతి కావ్యం అనగానే మనకు గుర్తుకొచ్చేవేవి? గోపాలకృష్ణ గోఖలే చనిపోయినప్పుడు రాయప్రోలు రాసిన గీతం గుర్తుకొస్తుంది. గురజాడ మరణించినప్పుడు

"రంగవల్లిక మాయమయ్యెను
చండ తేజము మాసి పోయెను" అని
కృష్ణశాస్త్రి రాసిన కవిత గుర్తుకొస్తుంది.

నాయని రాసిన "మాతృగీతాలు", "విషాద మోహనం" గుర్తు కొస్తుంది. విశ్వనాథ రాసిన "వరలక్ష్మీత్రిశతి" గుర్తుకొస్తుంది.

"కాపురమ్మొచ్చిన కన్ని పాపాయి
ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు" అన్న బసవ రాజు గీతం గుర్తుకొస్తుంది.

"హృదయమును దొంగలించిన రీతిగానే
స్మృతిని సైతంబు నీవు హరింపు మతివ" అన్న దువ్వూరి "భగ్నహృదయం" గుర్తుకొస్తుంది. కానీ వీటన్నింటి కంటె (పైవన్నీ 1915 నుండి రాసినవి) ముందు వచ్చిన తెలంగాణలోని స్మృతి కవితలు

"ఆంధ్ర భాషా నిలయము నీవు కానరాని
భిన్నత నెంతేని జిన్నవోయె
విజ్ఞాన చంద్రిక వెసనిన్ను కనుగోని
ననయంబు వెలవెలలాడ దొగడె – ఎమ్.వి. ఎస్.

"అజుడు వ్రాసిన యల్పాయువగుటజేసి
సారసాప్తుండు తన దినచర్యమాని
పశ్చిమాంబుధి గ్రుంకిన పగిది గ్రుంకె..
దినకరు దినమున దివము జేరె – మైలవరపు నరసింహశాస్త్రి

అన్న స్మృతిపద్యాలు గుర్తుకు రావు. ఎందుకంటె ఆంధ్ర విమర్శకులు, పరిశోధకులు రాయలేదు కనుక. ప్రచారంలో పెట్టలేదు కనుక. ఇంతకు ఇవి ఎవరి గురించిన స్మృతి పద్యాలు? ఎప్పుడు రాసినవి?

తెలంగాణ తొలి మహనీయుడు రావిచెట్టు రంగారావు 1910 లో చనిపోయినప్పుడు రాసినవి. ఎవరీయన? 1901లో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయ స్థాపకులలో ముఖ్యుడు. 1905 నాటి స్వదేశీ ఉద్యమం మొదలు కాక ముందే స్వదేశీ భాండాగారాన్ని స్థాపించిన దేశభక్తుడు. కులవివక్షను, స్త్రీ వివక్షను, అవిద్యను తొలగించడానికి కృషి చేసిన సంఘ సంస్కర్త. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి కృషిచేసి తెలంగాణలో ఆధునికత నెలకొనటానికి పునాది వేసినవాడు.

తెలంగాణలోనే కాదు తెలుగులోనే తొలి ఎలిజీలు ఇవి (చూ. గనుమ సాహత్య వ్యాసాలు డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి పు.ట. 149-153).

మరి తొలి స్మృతి కావ్య మేది?

అది తెలుసుకోవటానికి ముందు ఎలిజీ అంటె ఏమిటో కొంచెం తెలుసుకోవాలె.

"Elegy is a formal and sustained peom of lament for the death of a particular person".




Some times the term is more broadly used for meditative poerms such as gray's. "Elegy written in a country church yard.

అంటె తండ్రి, తల్లి, భార్య, చెల్లె, కొడుకు, కూతురు మొ॥ బంధువులుగాని, మిత్రుడుగాని, దేశ నాయకుడుగాని, ప్రముఖవ్యక్తిగాని, దేశం కోసం, సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తిగాని చనిపోయినప్పుడు వారి గొప్పదనాన్ని, ఆత్మీయతను తలచుకుంటూ రాసే కవితను లేదా కావ్యాన్ని ఎలిజీ అంటారు. తెలుగులో స్మృతి కవిత, స్మృతి కావ్యం, స్మృతిగీతం అని పిలుస్తున్నారు. పైన పేర్కొన్నట్లు రావిచెట్టు రంగారావు మీద రాసిన పద్యాలు తొలి ఎలిజీలు కాగా, తొలి స్మృతి కావ్యం "ఉదయలక్ష్మి".

తెలంగాణలో రెండవ పత్రిక అయిన "నీలగిరి" పత్రికను స్థాపించిన షబ్నవీసు వెంకటరామ నరసింహారావు భార్య జానకీ బాయి. ఆమె జన్మనామం ఉదయలక్ష్మి. ఆమె 1922లో చనిపోయినపుడు ఆమె స్మృతి చిహ్నంగా రాసిన స్మృతి కావ్యం ఈ "ఉదయ లక్ష్మి". దీనికి మరోపేరు "రాజ్యలక్ష్మి". కావ్యం రాయడానికామెలో రెండు మూడు విశిష్టతలున్నవి.

ఒకటి, మూడవ ఆంధ్రమహాసభ అధ్యక్షులైన పులిజాల వెంకట రంగారావు సోదరి ఆమె. రెండు "నీలగిరి" పత్రిక వెలువడటానికి ప్రోత్సాహకురాలు. (కె.శ్రీనివాస్ పే.359) మూడు, దొరసాని అయి ఉండి కూడా సంస్కరణ భావాల్ని స్వీకరించిన ఆధునికురాలు ఆమె.

పసి వయసు, తెల్లకాగితం దేన్నైనా గ్రహిస్తాయి.

ఈ కావ్య కర్తృత్వ విషయంలో, రచనా కాల విషయంలో కొంత సందిగ్ధత ఉంది. షబ్నవీసు రాసినాడని కొందరు, శేషాద్రి రమణ కవులు రాసినారని కొందరు అన్నారు. రెండూ సత్యమే. రెండెట్లా సత్య మవుతాయి? షబ్నవీసుగారు "రాజ్యలక్ష్మి" పేరుతో కావ్యం రాయడం ప్రారంభించగా దానిని "ఉదయలక్ష్మి" పేరుతో పూర్తి చేసింది శేషాద్రి రమణ కవుల్లో ఒకరైన దూపాటి వెంకట రమణాచార్యులని శ్రీరంగాచార్య గారు "నల్లగొండ జిల్లా కవులు- పండితులు" (పే-296)లో రాసినారు. కాని 1995లో ముద్రించిన 'ఉదయలక్ష్మి' కావ్యంలో షబ్నవీసు వారివి రెండు పద్యాలే కనబడుతున్నవి.

ఇక రచనా కాలం విషయం-1995 ముద్రణ ప్రతిలో 1932 మొదటి ముద్రణ అని ఉంది. అంతేకాక ఈ కావ్యానికి ముందుమాట రాసిన శేషభట్టర్ రామానుజాచార్యులు తన సంతకం పక్కన 1932 అనే వేసినాడు. అయితే 1923లోనే దూపాటి వారు రచించగా షబ్నవీసు తను స్థాపించిన వీరేశలింగ కంఠాభరణ గ్రంథ మాల పక్షాన తనే స్థాపించిన "ఉస్మానియా ప్రింటింగ్ ప్రెస్సు"లో అదే సంవత్సరం (1923) ముద్రించినట్లు శ్రీరంగాచార్య గారు తమ పుస్తకం (న.జి.క.పం)లో రాసినారు. అంతేగాక "దూపాటి వెంకటరమణాచార్యుల జీవిత చరిత్రలో ఈ విధంగానే ఉన్నట్లు నాకు ఫోనులో (6 -4-2016) చెప్పినారు. జానకీబాయి 1922లో చనిపోతే కావ్యం 1932లో రాయడం అసంభావ్యంగా ఉంది. అంతేకాక షబ్నవీసు 1929లో చనిపోయినారు. కావ్యంలో షబ్నవీసును ఊరడిస్తూ రాసిన అయిదు పద్యాలు ఉన్నవి. దీనిని బట్టి ఆయన బతికుండగానే ఈ కావ్యరచన, ప్రచురణ జరిగి ఉండవచ్చు. కాబట్టి దీని రచన, ప్రచురణ 1923 అనే నిర్ణయించవచ్చు.



**శ్రీమతి జానకీబాయి**
**(ఉదయలక్ష్మి)**

రచనా కాలం ప్రచురణ కాలం గురించి ఇంత చర్చ ఎందుకు? ఆంధ్రలో స్మృతిగీతాలు వస్తున్న కాలంలోనే ఈ కావ్యం వచ్చినప్పటికీ దీని గురించి చరిత్రకారులు పట్టించుకోలేదని చెప్పటానికి, రెండు, సాహిత్యంలో వస్తున్న ఆధునికతను తెలంగాణ కవులు సకాలంలోనే స్వీకరించారని చెప్పటానికి.

సరే అది అట్లా ఉంచి, సాహిత్య చరిత్రకారులు దీనినెందుకు విస్మరించినారు? సాహిత్య చరిత్రలో కెక్కదగిన గుణగణాలు దీనిలో ఉన్నవా లేవా చూద్దాం.

ప్రాణంబుకంటె నత్యధికంబుగను నన్ను
ప్రేమించి నట్టి సత్ప్రేమధామ
స్వర్లోకమున కేగు సమయమందైన నా
మాట దాటని యట్టి మహితశీల
పెను కష్టములయందు బెగడొందనీక న
న్నూరడించెడునట్టి ధీరచరిత

**రెండెట్లా సత్య మవుతాయి? షబ్నవీసుగారు "రాజ్యలక్ష్మి" పేరుతో కావ్యం రాయడం ప్రారంభించగా దానిని "ఉదయలక్ష్మి" పేరుతో పూర్తి చేసింది శేషాద్రి రమణ కవుల్లో ఒకరైన దూపాటి వెంకట రమణాచార్యులని శ్రీరంగా చార్య గారు "నల్లగొండ జిల్లా కవులు- పండితులు (పే-296)లో రాసినారు.**

మగువ! నీ ఋణమెన్ని జన్మములకైన
నగునె చెల్లింప నీదు సాయంబులేక
జానకీ! నా యదయలక్ష్మి సమసిపోయె
నదయవై నీవు నను వీడి యరుగు కతన.

ఈ కావ్యంలో షబ్నవీసువి ఈ రెండు పద్యాలే. వీటిలో ఆయన ఆధునిక భావన, వారిద్దరి పరస్పర ప్రేమ అనే ఆధునిక భావన కనిపిస్తుంది. దాని నుంచి జనించిన ఆర్ద్రత కనిపిస్తుంది. స్త్రీ పురుష సమానత్వమనే ఆధునిక భావనకు అతడు లోను కాకపోతే ఆ సంస్కారాన్ని స్వీకరించకపోతే ఒక సనాతన బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు, మావిళ్ళగూడెం అనే గ్రామానికి దొర అయినవాడు ఇట్లా స్పందించడం సాధ్యమేనా? ఆంధ్రా నుంచి వచ్చిన ఏ స్మృతి కావ్యానికీ తీసిపోని పద్యాలివి.

ఈ కావ్య అనంతర భాగం 107 పద్యాలలో రచించింది శేషాద్రి రమణ కవులు. పై పద్యాల్లో ఆత్మా శ్రయత కనిపించగా ఈ పద్యాల్లో వస్త్వాశ్రయత కనిపిస్తుంది.

పారమార్థిక మెదలోనం పల్లవింప
ననదలకు పేదసాదల కన్నమొసగి
వలువలను గాసు వీసముల్ పంచి పెట్టి
చేయుధర్మంబు జానకీ బాయి సాధ్వి.

స్మృతి కావ్యాలలో చనిపోయిన వ్యక్తిని ఆత్మీయంగా తలచుకోవడమే గాక ఆ వ్యక్తి సమాజం కోసం చేసిన పనులను కూడా గుర్తు చేసుకుంటారు. అదే ఈ పద్యంలో కన్పిస్తుంది.

"సతులకు విద్య నేర్పుటలు సాహస" మంచును గొందఱున్"
సతీ వ్రతతి గృహాంగణంబు విడరా"దని కొందఱు వల్కి దేశదు
ర్గతి నభివృద్ధి జేయుతతి కాంతుని సాయము గోరి సంఘవి
చ్యుతి తొలగింప పాటువడు చుండెను జానకి బాయి నిత్యమున్

అనే పద్యంలో స్త్రీకి విద్య నేర్పాలి, స్త్రీ ఇంటికి పరిమితం కాకూడదు లాంటి ఆధునిక భావాలను, సంఘ సంస్కరణ భావాలను కవి గుర్తు చేసుకుంటాడు.

"సంఘ సంస్కరణమ్ము సలుపనెంచునుగాని
విగ్రహారాధన విముఖ గాదు
విధవా జనోద్వాహ విధికియ్య గొనుగాని
ప్రౌఢ వివాహ తత్పరత లేదు

యవ్వనం పొరపాటు, నడి వయసు పోరాటం, వార్ధక్యం పశ్చాత్తాపం.



227 - వెంకటరామి నరసింహారావు - షబ్నవీస్

స్త్రీ విద్యకై కృషి చేయుచుండునుగాని
స్త్రీ స్వతంత్రమున కాశింప బోదు"

విధవావివాహం, స్త్రీవిద్య ఆ నాటి సంస్కరణ భావాలు. కొన్ని పరిమితులలో నైనా ఆమె వాటిని స్వీకరించిందని ఇక్కడ చెబుతున్నాడు. ఆ భావాలను ఆచరణలో పెట్టిందని కూడ కింది పద్యంలో తెలుపుతున్నాడు కవి.

"సాహసమైన వితంతూ
ద్వాహము సోదరికి జరుప దలచుచు పతిను
త్సాహించుచుండు.."

ఆమె లేని లోటును ఎంతో కవితాత్మకంగా, ఆర్ద్రత ఉట్టిపడే విధంగా కింది పద్యాల్లో వర్ణించిందు కవి.

"శుష్క గాత్రంబు పతిచెంత జాఱవిడిచి
చనియె జానకి స్వేచ్ఛగా స్వర్గమునకు"
"రమణ గాత్రంబు పంచ భూతముల గలసె"
"ప్రకృతి సైతము వలవంత వడ దొడంగె"
"మందిరంబెగాక మాతృదేశము గూడ
నెన్నో విధంబుల చిన్నవోయె
ప్రాణ నాథుడెగాక భాషా సతియు గూడ
ముక్త కంఠమున వాపోవ సాగె".

ఇంత ఆధునికమైన, కవితాత్మకమైన కావ్యాన్ని సాహిత్య చరిత్ర కారులు విస్మరించి తెలంగాణ సాహిత్యానికి ఎంతో నష్టం చేసినారు.

తెలంగాణలో స్మృతి కవిత్వ ధోరణి ఈ కావ్యానికి ముందూ ఉంది. తర్వాతా కొనసాగింది.

1919లో తనమిత్రుడు చనిపోయినప్పుడు సురవరం ప్రతాప రెడ్డి స్మృతి పద్యాలు రాసిండు. అందులో ఒకటి

"జీవిత సాగరమందున్
నావలపై గొదఱు పయనము తగజేయన్
వేవురు మునిగెదు రీతిన్
నీవపువసు నుడవమేగి నీటన్ మునిగెన్"

(సురవరం కవిత్వం - సంపా. సంగిశెట్టి శ్రీనివాస్)

హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి "Elegy written in a country churchyard" (థామస్‌గ్రే) అనే స్మృతి కవితను అనువదించి (సుజాత- ఆగస్టు 1929) తన ఆధునికాభిరుచిని చాటుకున్నాడు. ఈ ఎలిజీనే హార్కరె గుండేరావు సంస్కృతంలోకి, అలీ హైదరతబత బాయి ఉర్దూలోకి అనువదించినారు. పన్నూరి తిరుమలరావు ఈ మూడింటిని చదివి తెలుగులోకి అనువాదం చేసినాడు.

లక్ష్మీబాయి అన కవయిత్రి నంత తండ్రి ఆలా వేంకట నారా యణరెడ్డి చనిపోయినప్పుడు స్మృతి పద్యాలు రాసింది.

"దార సుతాది వర్గములు తల్లడమల్లడ మందుచూడగా
భాఊరి సుహృజ్జనాళి మదిభోరని దుఃఖము నొందు చుండగా
మీరిటు నున్నిమాని పరమేలుట కేగితిరయ్య నిత్య స
త్పూరి జనంబులో నధిక శోభవహించితిరయ్య నాయనా"
"గోరక్ష గావంత తౌ / ధర నీరూపమునేటితో ముగిసెనా
దైవాజ్ఞయో నాయనా"
"విష్ణులోకంబు దరలినావె / అయ్యో నా తండ్రి నారాయణావ
నీశ"

ఆరోజుల్లో స్త్రీ ఎలిజీ రాయడం ఒక విశేషమయితే, (గోల్కొం డ కవుల సంచిక) నాయనా అనే తెలంగాణ అభివ్యక్తి నెన్నుకోవడం మరొక విశేషం.

ఎలిజీ ప్రక్రియ తెలంగాణలో తరువాత కూడా కొనసాగింది. 'ఎలిజీ' అనే ఈ ఆధునిక ప్రక్రియను సకాలంలోనే తెలంగాణ కవులు స్వీకరించి సమర్థవంతంగా నిర్వహించినప్పటికీ సాహిత్య చరిత్రకారులు, విమర్శకులు గుర్తించకపోవడం శోచనీయం.

-డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి
మొబైల్: 98856 82572
మెయిల్: narayanareddy.sunkireddy@gmail.com

## ఏడాదిలోగా ప్రాథమిక సహకార సంఘాల కంప్యూటరీకరణ

ఏడాదిలోగా రాష్ట్రంలోని ప్రాథమిక సహకార సంఘాలను కంప్యూ టరైజ్ చేస్తామని రాష్ట్ర సహకార అపెక్స్ (టెస్కాబ్) ఛైర్మన్ కొండూ రు రవీందర్‌రావు తెలిపారు. టెస్కాబ్ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జరిగిన వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ సహకార సభ్యులుగా ఉన్న 9 లక్షల మందికి 'రుపే కిసాన్ క్రెడిట్ కార్డులు' ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలోనే టెస్కాబ్ విజయ వంతంగా తన లక్ష్యాలను సాధించిం దని నాబార్డు సీజీఎం సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా 'రుపే కార్డు'లను ఆవిష్కరించారు.

మీ శత్రువు శత్రువు మీకు మిత్రుడు.

# తెలుగు వాచకాల విశిష్టత

## ఐదవ తరగతి తెలుగు వాచకం - జాబిలి - 5

**గత సంచిక తరువాయి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు వాచకాలను రూపొందించడంలో రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థతోపాటు సంపాదక మండలి సువర్ణ వినాయక్, ఆచార్య బన్న అయిలయ్య, దేశపతి శ్రీనివాస్, దహగాం సాంబమూర్తి, ఎస్.రఘు, పత్తిపాక మోహన్ లతో పాటు విషయనిపుణులు నన్నూరు ఉపేందర్ రెడ్డి, ఎం. భూపాల్ గారలు, పాఠ్యపుస్తక ప్రచురణ సమితి తరఫున ఎస్. జగన్నాథ రెడ్డి, కె.కృష్ణమోహన్ రావు, బి.సుధాకర్‌లు చురుకుగా ఒక సమన్వయంతో పాల్గొన్నారు. అలా ఈ వాచకాలకు ఒక సమగ్రమయిన రూపం ఇచ్చారు.

అట్టపై భారతమాతను, తెలంగాణ తల్లిని, జాతీయ జెండాను, తెలంగాణ రాష్ట్ర చిహ్నాలైన పాలపిట్టను, జమ్మిచెట్టును, జింకను, తంగెడు పూలను చిత్రించడంతోపాటు, తల్లికి వందనం చేసే విద్యార్థులను దృశ్యీకరించారు. అట్టలోపలి పేజీలో వట్టికోట ఆళ్వారుస్వామి గురించిన పాటను, ఫోటోను, పరిచయాన్ని పొందు పర్చారు. నాలుగవ తరగతి పాఠ్యపుస్తకం రూపొందించిన వారే ఈ పాఠ్యపుస్తకాన్ని రూపొందించడంలో పాల్గొన్నారు. 5వ తరగతి పాఠ్యపుస్తకంలో 14 పాఠాలు ఉన్నాయి. అవి ఏయే నెలలో అభ్యసించాలో చక్కగా ఇచ్చారు.

1 మనజెండా - దేశభక్తి - గేయం
2 యాదగిరిగుట్ట - దర్శనీయ స్థలం, సంస్కృతి - వ్యాసం,
3 సాలార్‌జంగ్ మ్యూజియం-దర్శనీయ స్థలం, చరిత్ర, సంస్కృతి - డైరీ
జ ప్యారా హైదరాబాద్ - సంస్కృతి - గేయం
4 నీడ ఖరీదు - హాస్యం, మానవ స్వభావం - కథ
5 చెరువు - పర్యావరణం - గేయం,
జ తెలుగు సంవత్సరాలు - సంస్కృతి - కథనం
6 బోనాలు - సంస్కృతి - వ్యాసం
7 మహాభారత నీతి - నైతిక విలువలు - పద్యాలు
8 మనసుంటే మార్గముంటది - వికలాంగుల పట్ల సున్నితత్వం, ఆత్మవిశ్వాసం - లేఖ,
9 చిట్యాల ఐలమ్మ - స్ఫూర్తి, తెలంగాణ చరిత్ర - గేయం
10 వృథా చేయం - పర్యావరణ స్పృహ - సంభాషణ
జ క్రిస్మస్ - సంస్కృతి - వ్యాసం
11 బువ్వ - శ్రమ సౌందర్యం - వ్యాసం
12 గోపి డప్పు - పిల్లల స్వభావం - కథ
13 మార్పు - తీర్పు - సామాజిక స్పృహ - గేయం
జ జడ కొప్పు కోలాటం - సంస్కృతి - డైరీ
14 చింతచెట్టు - పర్యావరణం - స్వగతం
జ పదాలు - అర్థాలు

ప్యారా హైదరాబాద్ మన సంస్కృతి గేయం, తెలుగు సంవత్సరాలు సంస్కృతి వ్యాసం, క్రిస్మస్ సంస్కృతి వ్యాసం, జడ కొప్పు కోలాటం సంస్కృతి డైరీ పుస్తకం చివరలో పదాలు - అర్థాలు ఇచ్చారు.

పాఠాలకు ముందు 10 సంసిద్ధత పాఠాలు చేర్చారు. అవి బొమ్మలు వేసి, బొమ్మలను అనుసరించి తెలుసుకోవడం, పరిశీలించడం, ఊహించడం, కథ అల్లడం మొదలైనవాటికి సంబంధించినవి. ఆటాడుకుందాం, మాట్లాడుకుందాం, గూటిలో పెడదాం, పొదుపు చేద్దాం, స్వేచ్ఛను ఇద్దాం, సాయం చేద్దాం, పండుగ చూద్దాం, మాటలు విందాం, కాపాడుకుందాం!, జెండా ఎగురవేద్దాం అనే వాటి ద్వారా పిల్లల్లో తమ చుట్టూత ఉన్న పరిసరాలను పరిచయం చేస్తూ, మానవీయ విలువలను, సంస్కృతిని, పరిశుభ్రతను, పరోపకారాన్ని, సంస్కారాన్ని, ఉదాత్త మూర్తిమత్వ వికాసాన్ని, పిల్లల్లో గల ఆసక్తులను, ఆటపాటలను, మరింత అభివృద్ధిపర్చడానికి ఎంతగానో తోడ్పడతాయి.

ఒకటో పాఠం 'మనజెండా' ప్రారంభంలో మహాత్మాగాంధీ ఫోటోను ప్రింట్ చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలోన జెండా కలిగించిన చైతన్యం, ఉత్తేజం ఈ పాటలో ఉంది. శేషం లక్ష్మీ నారాయణాచార్య రాసిన స్వరభారతి - 'భక్తి-దేశభక్తి' గేయ సంకలనం నుంచి ఈ పాఠం తీసుకున్నారు. ఇలాంటి పాటలు చాలా వచ్చాయి. పాట చివరన వాటినుంచి కొన్ని పాదాలు పరిచయం చేస్తే మరింత బాగుంటుంది. ప్రాజెక్టు పనిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నలుగురైదుగురు ప్రముఖుల బొమ్మలు సేకరించి, చార్టుపై అతికించి వారిలో ఒకరి గురించి నాలుగైదు వాక్యాలు రాయాలని సూచించారు. సరోజినీ నాయుడు గురించిన ఒక పేరా ఇచ్చి నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు, క్రియాపదాలు ఒక పట్టికగా రాయమని సూచించారు. మన జెండా బొమ్మ గీసి, రంగులు వేసి, కొన్ని నినాదాలు రాసి, ప్రదర్శించాలని సృజనాత్మకతలో సూచించారు. 'భారతదేశం నాకు పావన గంగ, సమస్త భారతం ఒక పవిత్ర భూమి' అనే స్వామి వివేకానంద సూక్తిని పాఠం చివర పొందుపరిచారు.

రెండో పాఠం 'యాదగిరిగుట్ట' పుణ్యక్షేత్రాన్ని పరిచయం చేయడం ఈ పాఠం ఉద్దేశం. యాదగిరిగుట్ట ప్రయాణాన్ని, యాదగిరి గుట్ట దేవాలయం ఫోటోను ప్రచురించారు. అలాగే పాఠం చివర

పడుచువాళ్లకి నేర్పాలి, వృద్ధుల్ని గౌరవించాలి.

కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రం గురించి ఒక పేరా ఇచ్చి చదివి ప్రశ్నలు తయారు చేయమని కోరారు. సృజనాత్మకత శీర్షికలో వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం, కరీంనగర్ జిల్లా మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ప్రకటనను ప్రచురించారు. తద్వారా ఒకే పాఠంలో మూడు ముఖ్య దేవాలయాలను, వాటి ప్రాధాన్యతను చెప్పి సమన్వయం సాధించారు. భాష గురించి క్రియా పదాలను గుర్తించి రాయమని కోరారు. జరిగిన పని, జరుగుతున్న పని, జరగబోయే పని అని క్రియా పదాలను తెలుగులో సూచించడం అభినందనీయం. ప్రాజెక్టు పనిలో తెలంగాణ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలు, దర్శనీయ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో జిల్లాలవారీగా పట్టిక రాసి తరగతి గదిలో ప్రదర్శించమని కోరారు. దేవాలయాలు మన సంస్కృతి మూల స్థంభాలు, వాటిని రక్షించుకోవడం మన కర్తవ్యం అని పేర్కొన్నారు.

మూడో పాఠం 'సాలార్‌జంగ్ మ్యూజియం'. మ్యూజియంను అందులో భద్రపరిచే వస్తువులను, వాటి ప్రాశస్త్యాన్ని ఉద్దేశాన్ని పిల్లలకు తెలుపుడమే ఈ పాఠం ఉద్దేశం. డైరీ రాసే పద్ధతిని పరిచయం చేసే రూపంలో ఈ పాఠం రాయబడింది. సాలార్‌జంగ్ మ్యూజియంలోని అనేక విశేషాలను ఈ పాఠంలో పేర్కొన్నారు. కొన్ని ఫోటోలు ప్రచురించారు. పాఠం తర్వాత నెహ్రూ జూలాజికల్ పార్క్ గురించి కూడా డైరీ రాసే విధానంలో రాయడం బాగుంది. పిల్లలకు డైరీ రాసే అలవాటు చేయడం ఎంతో అవసరం. తద్వారా, సొంతంగా భా వాలను వ్యక్తం చేసే అలవాటు పెరుగుతుంది. అది ఎవరూ చూడరు గనుక సంకోచం ఉండదు. కనుక తోచిందల్లా రాసుకుంటూ పోతే పి ల్లలకు రాసే విధానం, భావాలను వ్యక్తం చేసే విధానం చక్కగా పట్టుపడుతుంది. ప్రాజెక్టు పనిలో హైదరాబాదులోని చూడదగిన స్థలాల బొమ్మలు సేకరించి చార్టు మీద అతికించి వాటిగురించి రాయమని సూచించారు. 'విహార యాత్రలు కేవలం మానసిక ఆనందమే కాదు, విజ్ఞానాన్ని కూడా అందిస్తాయని' మంచి మాట చెప్పారు. చదువు – ఆనందించు శీర్షికలో ప్యారా హైదరాబాద్ గురించిన పాటను, ఫోటోలను ప్రచురించారు. రచయిత పేరు రాయలేదు. బహుశా బతికున్న రచయితల పేర్లు రాయకూడదని రాయలేదేమో.

నాలుగో పాఠం 'నీడ ఖరీదు' పాఠంలో అతి తెలివితో ఇతరులను మోసం చేయాలని సూచేవారికి తగిన బుద్ధి ఎలా చెప్పాలో తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం. 'పిసినారి పాపయ్య చెట్టు నీడను అమ్మడంతో కలిగే సంఘటనలు వివరిస్తూ హాస్యపూరితంగా సాగే ఈ కథ పిల్లలకు ఎంతో ఆనందం కలిగిస్తుంది. పాఠం తర్వాత నవ్వు గురించిన గొప్ప విషయాలను చక్కగా వివరించారు. సృజనాత్మ కతలో ఈ పాఠాన్ని నాటకీకరణ చేయాలని సూచించారు. భాష గురించి పూర్తిగాని క్రియా పదాలను, పూర్తయిన క్రియాపదాలను, వాటి తేడాలను చూపించారు. చూసి, కాలిపోయి, పడిపోయి అనే క్రియలు అసమాపక క్రియలు. చూసిందు, రాసిందు, పడిపోయిందు అనేవి పూర్తయిన సమాపక క్రియలు. పాఠశాల గ్రంథాలయం నుండి హాస్య కథల పుస్తకం తీసుకొని చదివి నచ్చిన కథను వినిపించండి. ఎందుకు నచ్చిందో చెప్పండని ప్రాజెక్టు వర్కు ఇచ్చారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి తోడుపడమని మంచి మాటతో పాఠం ముగించారు.

**సాలార్‌జంగ్ మ్యూజియంలోని అనేక విశేషాలను ఈ పాఠంలో పేర్కొన్నారు. కొన్ని ఫోటోలు ప్రచురించారు. పాఠం తర్వాత నెహ్రూ జూలాజికల్ పార్క్ గురించి కూడా డైరీ రాసే విధానంలో రాయడం బాగుంది. పిల్లలకు డైరీ రాసే అలవాటు చేయడం ఎంతో అవసరం. తద్వారా, సొంతంగా భావాలను వ్యక్తం చేసే అలవాటు పెరుగుతుంది. అది ఎవరూ చూడరు గనుక సంకోచం ఉండదు.**

ఐదోపాఠం 'చెరువు' అందరికి తెలిసిన చెరువు గురించి, దాని ప్రాధాన్యత గురించి చక్కగా వివరిస్తుంది. ప్రతి ప్రాణి జీవించ డానికి నీరే ప్రధానాధారం. ఈ నీరు నదులు, బావులు, కుంటలు, బోర్లు, చెరువుల ద్వారా లభిస్తున్నది. వీటిలో ఎక్కువ భాగం వర్షంపై ఆధారపడి నిలిచేవే. వర్షం పడితేనే నీరు నిల్వచేసుకోవడం సాధ్యం. వర్షం పడడానికి చెట్ల పెంపకం చాలా అవసరం. కాలుష్యం, చెట్ల నరికివేతవల్ల వర్షం పడడం బాగా తగ్గుతున్నది. మన జీవనానికి నీరు ముఖ్యమైనది. పంటలు పండటానికి, దూప తీరడానికి నీరవసరం. నీటిని నిల్వచేసి ఉంచేది చెరువు. చెరువులు ఎన్నిరకాలుగా ఉపయోగపడుతున్నాయో, ఎన్ని జీవులకు బతకునిస్తున్నయో తెలియడం ఈ పాఠం ఉద్దేశం. పాఠం ప్రారంభంలో లక్నవరం చెరువు ఫోటో ప్రచురించారు.

'చెరువు... ఊరి చెరువు, ప్రజల బతుకుల గుండె దరువు, పంట గుండు మునిగి అలుగు పారిందంటె, ఏడాది పొడుగూత ఉండదిక కరువు', 'చెరువు నిండిందంటే ఊరంత సంబురం, కట్ట మైసమ్మకు కనువిందు బోనం, ఈ చెరువు దుంకితే ఆ వూరు మురిసేది, గొలుసు చెరువులకట్ట గొప్పకనికట్టు', 'చెరువుల్ల నీళ్ళుంటె బాయి ఊటలు మెండు...', 'కల్లంల జానపద కళలకే మురిపెం, బంతి తిరుగుత వుంటె బతుకల్ల ధైర్నం, అడుగు నూకేతల్లి ఆశ బంగారం, చెమట చుక్కే మెతుకు చెరువు చుట్టే బతుకు' అని తెలంగాణ భాష, నుడికారంతో చెరువు పాట సాగుతుంది.

ఇవి చేయండి శీర్షికలో ఈ పాట పాడి, సొంత మాటల్లో చెప్పాలని కోరారు. ఈ పాటలో ఏమేం ఉన్నాయో, మీరు చూసిన చెరువు ఎట్లున్నదో చెప్పమని కోరారు. ఈ చెరువు పాఠం పిల్లలకు ఎంతో ఉత్సాహం కలిగిస్తుంది. తెలంగాణ పీఠభూమి ప్రాంతం అనే పేరాను చేర్చి, చెరువుల యొక్క ప్రాధాన్యతను, గొలుసుకట్టు చెరువులు ఎందుకు, ఎలా రూపొందించాలో వివరించారు.

మీరు కూడా చెరువు గురించి ఒక పాట రాయమని సృజనాత్మకతలో సూచించారు.

యవ్వనంలోని తప్పులు వయసు మళ్లేక తెలిసొస్తాయి.

ఈ పాఠంలో ద్విత్వక్షరాలు, సంయుక్త అక్షరాలు పదజాలంలో పరిచయం చేశారు. చెరువు, అలుగు, పంట, ఆకాశం, సింగిడి, బోనం, మొక్కు, పొలం పదాలలో రెండేసి పదాలు ఉపయోగించి సొంత వాక్యాలు రాయిమని కోరడం బాగుంది.

క్రియాపదాల్లో వాక్యం పూర్తయిన క్రియ, వాక్యం పూర్తికాని క్రియలు ఎలా ఉంటాయో, ఎలా మారుతుంటాయో చూపించారు. పూర్తయిన క్రియను సమాపక క్రియ అని, వాక్యం పూర్తికాని క్రియను అసమాపక క్రియ అని సులభంగా అర్థం అయ్యేట్టే చెప్పారు. ప్రాజెక్టు పనిగా మీ ఊరి చుట్టుపక్కల ఉన్న చెరువుల వివరాలను మీకు తెలిసిన పెద్దవారి సహాయంతో సేకరించి రాయండి, తరగతి గదిలో ప్రదర్శించండి అని కోరారు. ఈ పాఠం చివర 'ప్రకృతి వనరులను కాపాడుకోవాలి. లేకుంటె మానవ జీవనమే ప్రశ్నార్థకం అవుతది' అనే సూక్తిని యివ్వడం బాగుంది. ప్రశ్నార్థకం అవుతది అనే దాంట్లో పిల్లలకు పూర్తి అర్థం అందదు. అందువల్ల ఈ సూక్తిని 'ప్రకృతి వనరులను కాపాడుకోవాలె. లేకుంటె సకల జీవరాసులతో పాటు మానవ మనుగడయే కష్టమవుతది' అని పేర్కొంటే బాగుంటుంది.

'చదువు-ఆనందించు' అనే సొంతంగా పిల్లలు చదువుకునే పాఠంలో తెలుగు సంవత్సరాలు మొత్తం చక్కగా ఇచ్చారు. అలా తెలుగు సంవత్సరాలను పరిచయం చేయడం బాగుంది. అయితే ఇందులోని సంభాషణలో 'మా బాబాయి కొడుకు రాముకు పెళ్లి కుదిరింది' అనే వాక్యం ఉంది. బాబాయి అనే పదం బదులుగా మా చిన్నాన్న కొడుకు రాము, అని, మా చిన్నమ్మ కొడుకు రాము అని రాస్తే అది తెలంగాణ భాష. తెలంగాణలో రామును రామూ అని దీర్ఘంగా పలకరు. అలాగే ఇదే పాఠంలో సంభాషణలో 'ఇలా రాశారేమిటి?' అని అడిగింది హారిక' అని పేర్కొన్నారు. 'రాశారేమిటి' అనే బదులుగా 'రాసిన్రేంది?' అని రాస్తే వాడుకలోని తెలంగాణ భాష. ఇలాంటి చిన్న చిన్న విషయాలే భాషా భేదాలను తెలుపుతాయి. అలాగే 'ఏర్పాటు చేశారు' అనే బదులుగా 'ఏర్పాటు చేసిన్రు' అని ఉండాలి. ఈ పాఠంలో తెలంగాణ భాష సరిగ్గా రానివాళ్ళు రాసినట్టుగా ఉన్నది. అందువల్లనే ఓసారి తెలంగాణ వాక్య నిర్మాణం, మరోసారి పత్రికా భాషలో సంభాషణ నడిపించారు. ఇలా రాయడం సరియైంది కాదు. మొత్తం తెలంగాణ వాడుకభాషలో రాయడం అవసరం. ఎందుకంటే ఇది సంభాషణలో సాగిన పాఠం.

ఆరో పాఠం 'బోనాలు' తెలంగాణ ప్రజల సంస్కృతిని తెలుపుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగను అధికార పండుగగా ప్రకటించింది. పాఠం ప్రారంభంలో వినాయ కుడ్ని ఊరేగిస్తున్న బొమ్మ వేశారు. పాఠం పేరుకు ఈ బొమ్మ అనుకూలంగా లేదు. బోనాల ఊరేగింపు బొమ్మ వేస్తేనే బాగుండేది. బోనాల పండుగ వెనుక శాస్త్రీయ కోణం దాగి ఉన్నది అని సంప్రదాయికంగా ప్రజల్లో కొనసాగుతున్న నమ్మకాలను, పండుగ జరుపుకునే తీరును పేర్కొన్నారు. మాతృస్వామ్యానికి, స్త్రీలకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతికి సంబంధించిన

**మాతృస్వామ్యానికి, స్త్రీలకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతికి సంబంధించిన వేల యేళ్ళ నాటి సంస్కృతి, ఆనవాలుగా కొనసాగుతున్న బోనాలు, ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, కట్ట మైసమ్మ, బంగారు మైసమ్మ మొదలైన మాతృస్వామిక దేవతల గురించి, వారి పేరిట ఆషాఢమాసంలో సాగే వన భోజనాల గురించి ఈ పాఠంలో ఒక పేరా చెప్తే బాగుండేది.**

వేల యేళ్ళ నాటి సంస్కృతి, ఆనవాలుగా కొనసాగుతున్న బోనాలు, ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, కట్ట మైసమ్మ, బంగారు మైసమ్మ మొదలైన మాతృస్వామిక దేవతల గురించి, వారి పేరిట ఆషాఢమాసంలో సాగే వన భోజనాల గురించి ఈ పాఠంలో ఒక పేరా చెప్తే బాగుండేది. వచ్చే ముద్రణలో ఈ విషయాలు తెలిసిన వారిని సంప్రదించి మార్పులు చేయడం అవసరం. పాఠం తర్వాత ఎడ్ల కోసం, పొలాల అమావాస్య పండుగ జరిపే సంస్కృతి గురించిన పేరా యివ్వడం అభినందనీయం.

సృజనాత్మకతలో ఇతర మతాలకు చెందిన మీ మిత్రులు ఏ పండుగలు జరుపుకుంటారో తెలుసుకొండి. ఆ పండుగ సందర్భంగా అభినందనలు తెలుపుతూ గ్రీటింగ్ కార్డ్ తయారు చేయండి. వాటిని తరగతి గదిలో ప్రదర్శించండి. అసమాపక క్రియల గురించి మరికొంత వివరిస్తూ 'నేను ఉదయాన్నే నిద్రలేచి, ముఖం కడిగాను' అని ఇచ్చారు. సాధారణంగా తెలంగాణ వాడుకలో 'నేను పొద్దున్నే లేచిన, ముఖం కడిగిన', 'నేను పొద్దున్నే లేచి ముఖం కడుకున్న' అని అంటారు. సాధారణంగా ఉత్తమ పురుషలో ముఖం కడిగిన అని వాడరు. ముఖం 'కడుక్కున్న' అని అంటారు. ముఖం కడిగాను అని అనరు. భాషా నిర్మాణంలో 'కడుక్కున్న' అనే పద నిర్మాణం ఎందుకు వస్తుందో వివరించడం అవసరం. పాఠం చివర సూక్తిగా 'పండుగ అనేది సంస్కృతి సంప్రదాయాలతో పాటు, ఐకమత్యం, విశాలభావం, సోదర భావాలను పెంపొందిస్తుంది. అదే పండుగ లోని గొప్పతనం' అని పేర్కొన్నారు. దాంతో పాటు పండుగ సందర్భంగా ఎక్కడెక్కడో ఉన్న కుటుంబ సభ్యులు అందరు ఆరోజు కలు సుకుంటారు. ఈ విషయం కూడా గుర్తు చేయడం అవసరం.

ఏడో పాఠం 'మహాభారత నీతి' పాఠం ప్రారంభంలో క్లాసు రూంలో పిల్లలు పద్యాలు చదువుతున్నట్టు వేశారు. 'మనసు విరిగెనేని మరి చేర్చరాదయా, విశ్వదాభిరామ వినురవేమ!' అని పద్యాన్ని ఈ బొమ్మలో పొందుపర్చారు. ఇరిగిన మనసును క్షమాపణలతో అతికించవచ్చు. సహృదయంతో తిరిగి స్నేహం చేయవచ్చు. పిల్లలు అప్పుడే పోట్లాడతారు. తిరిగి మళ్ళీ కలుస్తారు. ఈ విషయంకు సంబంధించిన భావం చెప్తే బాగుండేది. అందువల్ల ఇలాంటి పద్యం చేర్చినప్పుడు ఆలోచించాల్సిన అవసరం ఉంది. సానుకూల అంశాలకు బదులుగా, వ్యతిరేక అంశాలు మనసులో నాటే ఇందులోని కొన్ని పద్యాలకు

కుర్రవాళ్లు నేర్చుకోవాలి, వయసు మళ్లినవాళ్లు చేసి చూపించాలి.

బదులుగా వేరే పద్యాలు చేర్చడం అవసరం.

ఈ పాఠం చివరలో ఒక పద్యభాగం వచ్చేట్టు కథ రాయమని సూచించారు. పూర్తి కాని క్రియ, పూర్తయిన క్రియ, వాక్యాలు మళ్లీ ఇచ్చారు. పాఠం చివర 'ప్రయత్నం, సాహసం, ధైర్యం, బుద్ధిబలం, శక్తి, పరాక్రమం... ఈ ఆరు గుణాలు ప్రతి మనిషిలో ఉండడం అవసరం' అనే సూక్తిని పొందుపర్చారు.

ఎనిమిదో పాఠం 'మనసుంటే మార్గముంటది' అని తెలంగాణ భాషలో పాఠం పేరును పెట్టడం మంచిగుంది. అన్ని పాఠాలకు ఇట్ల తెలంగాణ భాషలో పేర్లు పెడితే మంచిగుండది. పాఠం ప్రారంభంలో పరుగు పందెం ఫోటో ఇచ్చారు. అవయవ లోపం ఉన్నవాళ్ళు కూడా ఇతరులతో సమానంగా రాణించగలరని తెలుపడం, వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందడం ఈ పాఠం ఉద్దేశం. చేతులు లేని బాలిక కాళ్ళతో రాస్తున్న బొమ్మ దించడం బాగుంది. ఇందులోని ఉత్తరం చక్కని తెలంగాణ భాషలో రాశారు. ఈ ఉత్తరంలో పిల్లలు ఆడుకునే ఆటలు, అల్లికలు, కుట్టులు, ఎంబ్రాయిడరీ, పనితనం, పట్టుదల, అవగాహన, ఆత్మవిశ్వాసం, శ్రద్ధ మొదలైన అనేక విషయాలను పరిచయం చేయడం మంచిగుంది. పదజాలంలో ఒక పదానికి దోస్తులు, సోపతోల్లు, స్నేహితులు, మిత్రులు వంటి సమానమైన ఇతర పదాలను రాయిమని ఒకటి ఉదహరించి సూచించారు. స్వామి వివేకానంద 'ఆత్మ విశ్వాసం కోల్పోవద్దు. నీకీ లోకంలో అసాధ్యమైనదేదీ లేదు' అని చెప్పిన గొప్ప సూక్తిని పాఠం చివర యివ్వడం మంచిగుంది.

'చాకలి ఐలమ్మ'గా పేరొందిన తెలంగాణ భూపోరాట ఉద్యమ కారిణి చిట్యాల ఐలమ్మ పాట ఇచ్చారు. తెలంగాణ ఎంతోమంది వీరులు, వీర వనితలకు నిలయం. వారిలో ఒకరైన చాకలి ఐలమ్మ గురించి తెలియజేయడం ఈ పాఠం ఉద్దేశం. పాట ఎవరు రాశారో పేర్కొంటే బాగుండేది. సృజనాత్మకతలో ఒక పాట రాయమని కోరారు. భాషా భాగాల్లో కర్త, కర్మ, క్రియలను గుర్తించడం ఎలాగో పాఠం చివర చేర్చారు. తెలంగాణ వీర నారీమణుల వివరాలు సేకరించి, తరగతి గదిలో ప్రదర్శించాలని కోరారు. 'వీరోచితంగా చేసే పనులు విర జిమ్మే పరిమళమే కీర్తి' అనే సోక్రటీస్ సూక్తిని పాఠం చివరన పేర్కొన్నారు.

'వృథాచేయం' అనే పదో పాఠం మొదట్లో నీళ్ళకు సంబంధించిన ఫోటోలు ప్రచురించారు. ఈ పాఠం నీరు, విద్యుత్ వృథా గురించి అవగాహన కలిగించడం, పోస్టరును పరిచయం చేస్తుంది. సంభాషణతో పాఠం సాగుతుంది. సంభాషణంతా పత్రికా భాషలో ఉంది. అలా కాకుండా తెలంగాణ భాషలో మార్చడం అవసరం. అపుడే తెలంగాణ వాడుక భాషలో పాఠం రాసినట్టు. అందువల్ల సంభాషణలు చక్కని తెలంగాణ భాషలో రాయడం అవసరం. పాఠంలో, పాఠం చివర రెండు పోస్టర్లను నమూనాగా ఇచ్చారు. పోస్టర్లను మరొక పాఠంలో 'గోడపత్రికలు' అని పేర్కొన్నారు.

పాఠం చివర సొంత మాటల్లో రాయడాన్ని, కొన్ని పదాలను

**ఎనిమిదో పాఠం 'మనసుంటే మార్గముంటది' అని తెలంగాణ భాషలో పాఠం పేరును పెట్టడం మంచిగుంది. అన్ని పాఠాలకు ఇట్ల తెలంగాణ భాషలో పేర్లు పెడితే మంచిగుండది. పాఠం ప్రారంభంలో పరుగు పందెం ఫోటో ఇచ్చారు. అవయవ లోపం ఉన్నవాళ్ళు కూడా ఇతరులతో సమానంగా రాణించగలరని తెలుపడం, వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందడం ఈ పాఠం ఉద్దేశం. చేతులు లేని బాలిక కాళ్ళతో రాస్తున్న బొమ్మ దించడం బాగుంది.**

సొంత వాక్యాల్లో రాయాలని సూచించారు. సృజనాత్మకతలో గ్రామంలో మొక్కలు నాటాలని సూచించేలా ఒక పోస్టర్‌ను తయారు చేసి ప్రదర్శించమని కోరారు. భాష గురించిన అంశాల్లో, వాక్యాల్లోని క్రియా పదాలను గుర్తించాలని కోరారు. వాక్యాల్లో గల భేదాలను గుర్తించమన్నారు. తెలుగులో క్రియారహిత వాక్యాలు ఎలా ఉంటాయో ఇచ్చారు. 'పోతన గొప్ప కవి' అనే వాక్యంలో క్రియ లేదు. ఇలాంటి వాక్య నిర్మాణం తెలుగులోని ఒక ప్రత్యేకతను తెలుపుతుంది. అందువల్ల దీన్ని ఉపాధ్యాయులు మరికాస్త వివ రించాలి. 'వృథా చేయకపోవడం అంటే సంపాదించడమే' అనే సూక్తి చక్కగా ఉంది.

'చదువు–ఆనందించు' సొంతంగా చదువుకునే పాఠంలో క్రిస్మస్ పండుగ గురించి, దాని పుట్టుపూర్వోత్తరాల గురించి, చక్కగా, ఆసక్తికరంగా పరిచయం చేశారు.

బువ్వ అనే పదకొండో పాఠం ప్రారంభంలో వృథా చేస్తున్న ఆహారం గురించిన బొమ్మ వేశారు. 'బువ్వ' అనే పదాన్ని పాఠం పేరుగా పెట్టడం ఎంతో చక్కని ఆలోచన. బువ్వ మనకు లభించడానికి రైతుపడ్డ శ్రమను, ఆహారపదార్థాల వృథాని అరికట్టవలసిన అవసరాన్ని చెప్పడం ఈ పాఠం ఉద్దేశం. ఈ పాఠంలో చెప్పినట్టు మా తాత కూడా 55 ఏళ్ల క్రితం 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అని కథ చెప్పేవాడు. విత్తనం మొలకై, పండి, రాశులకు ఎత్తి, ఇంటికి తెచ్చి వండి, తినేటప్పుడు వృథా చేస్తే ఆ మెతుకులు ఏడు స్తయి. ఇంత కష్టపడి ఇన్ని దశలు దాటి వచ్చింతర్వాత నన్ను పారే సిరి అని బువ్వ, మెతుకులు ఏడుస్తయి. తినాలె బిడ్డా, పారేయొద్దు అని కథ చెప్పేవాడు.

పాఠం తర్వాత మనిషికి ఆహారం, సహపంక్తి భోజనాలు మొదలైన వాటిని గురించిన పేరా ఇచ్చి ఒక్కొక్క వాక్యంలో ప్రశ్నలకు జవాబులు రాయిమని కోరారు. నూర్పిడి, కలుపు, నాటు, బియ్యం, వడ్లు, బువ్వ, మిల్లు, ప్రయాణం, టిక్కెట్టు, బస్సు, బస్టాండు, ఇల్లు, పునాది, కప్పు, గోడ, నీరు, తాడు, బావి, బక్కెట్టు వంటి పదాలను వరుసక్రమం నుంచి రాయిమని సూచించారు. తద్వారా వాక్య నిర్మాణం రూపొందే క్రమాన్ని అర్థమయ్యే విధంగా పేర్కొనడం బాగుంది. భాష గురించి అంశాల్లో జిత్తుల, తెల్లని, పచ్చటి వంటి పదాలను ఇచ్చి భాషాభాగాల్లోని విశేషణాలను పరిచయం చేసినారు. ప్రాజెక్టు పనిలో చుట్టుపక్కల ఆహార పదార్థాలు ఏవిధంగా వృథా అవున్నాయో

నీ ఆరోగ్యాన్ని ఎక్కడా ఫణంగా పెట్టకు.

వాటిగురించి నివేదిక రాసి ప్రదర్శించమని కోరారు. 'అన్నం పరబ్రహ్మ స్వరూపం, ఆహారాన్ని వృథా చేయకూడదు' అనే ఉపనిషత్తు సూక్తితో పాఠం ముగించడం సందర్భోచితంగా ఉంది.

పన్నెండో పాఠం 'గోపి డప్పు' మొదట్లో బెలూన్లు, పిల్లనగోవి మొదలైన వాటిని ఊదడం, పిల్లలు చూడడం, కావాలని కోరడం, కొనుక్కోవడం దృశ్యీకరించారు. మనం ఇతరులకు సహాయం చేస్తే, మనక్కూడా మేలు జరుగుతుంది. దీనివల్ల మనకు ఆసలైన ఆనందం కలుగుతుంది అని చెప్పడం ఈ పాఠం ఉద్దేశం. ఈ పాఠంలో ఒకచోట తెలంగాణ వాడుక భాష రాస్తూ, మరోచోట మర్చిపోయి పత్రికా భాష రాశారు. ఉదాహరణకు ఆమెకిచ్చిండు అని రాసిన తర్వాత 'ముందుకు పోయాడు' అని రాశారు. 'ముందుకు నడిచిండు' అని రాయడం అవసరం. తన చేతిలోని రొట్టెను ఆమెకు ఇచ్చిండు' అని రాయాలి. ఆమెకిచ్చాడు అని రాశారు. ఉకారానికి సంధి నిత్యం అనే పాత వ్యాకరణ అవగాహనను మార్చుకోవడం అవసరం. తెలంగాణ భాషలో రాసేటప్పుడు పదాలు సులభంగా తెలియడానికి ఇలాంటి సంధులను సంధి పాటించకుండా రాయడం అవసరం. ఆమెకు ఇచ్చిండు అని రాసినప్పటికీ వేగంగా పలికేటప్పుడు ఆమె కిచ్చిండు అనే పిల్లలు, ఉపాధ్యాయులు పలుకుతుంటారు. 'చిన్నాన్న' అనే పదాన్ని పాఠంలో పేర్కొన్నారు. అంతకుముందు పాఠంలో 'బాబాయి' అని పేర్కొన్నారు. ఈ రెండు పాఠాలు వేర్వేరు రచయితలు రాశారని తేలుతున్నది. అయితే ఒకసారి అమూలాగ్రం తుదిదశలో పరిశీలించి 'బాబాయి' పదం తీసివేసి 'చిన్నాన్న' అని అక్కడ చేర్చితే సరిపోయేది. సమన్వయకర్తలు ఈ పని చేయడం అవసరం. తాతా, తాతయ్యా, నాన్నా, నాయిన్నా, అమ్మ, అవ్వ, అన్న, అన్నయ్య, అక్క, అక్కయ్య అని రెండు రకాలుగా వాడుతుంటారు. కనుక రెండు రకాలు కూడా పరిచయం చేయాలి.

పదజాలం శీర్షికలో ఆయా పదాలతో వాక్యాల నిర్మాణం చేయడాన్ని సూచించారు. ఒక పదం నుంచి మరొక పదం తయారుచేసే విధానాన్ని, రామాపురం, కాపురం అని పరిచయం చేశారు. రకరకాల వాయిద్యాల బొమ్మలు సేకరించాలని ప్రాజెక్టు వర్కు ఇచ్చారు. 'పరోపకారంకు మించిన గుణం లేదని' సూక్తి పొందుపరిచారు.

పదమూడవ పాఠం 'మార్పు-తీర్పు' పిల్లల్లో ఏది మంచి, చెడు అని వివేచనను పెంచడం ఈ పాఠం ఉద్దేశం. ఇది మామిండ్ల రామాగౌడ్ 'కవితా సుధా లహరి' నుండి తీసుకున్న మాత్రఛందస్సు గేయం. అవ్వకావాలి, బువ్వ కావాలి, బుక్కిందే కూలి, గుర్రం మూతికి బట్ట కట్టినట్టు వంటి చక్కని సామెతలను, జాతీయాలను పరిచయం చేశారు. పదజాలంలో గళ్ళలో అనేక అక్షరాలు ఇచ్చి పదాలను రూపొందించమని కోరారు. సృజనాత్మకతలో పాఠంలోని విషయాలను గమనించి మిత్రునికి లేఖ రాయమని సూచించారు. భాష గురించిన అంశాల్లో ఏవి విభక్తులో సూచించి విభక్తులను పరిచయం చేశారు.

చదువు – ఆనందించు పాఠంలో జడకొప్పు కోలాటం గురించి చక్కగా వివరించారు.

'చింతచెట్టు' పాఠంలో చింతచెట్టు బొమ్మను చక్కగా దృశ్యీకరించారు. చెట్ల ప్రాధాన్యతను వివరించే ఈ పాఠం అనేక విషయాలను పిల్లలకు తెలుపుతుంది. ఈ పాఠం తెలంగాణ వాడుక భాషలో రాయడం గమనించవచ్చు. ఈ పాఠం చివర కొన్ని పొడుపు కథలు ఇచ్చారు. అవి పిల్లల్లో చక్కని ఆలోచనా శక్తిని, ఊహాశక్తిని పెంచుతాయి. కొత్త, పాత, దూరం, దగ్గర, పెద్దవి, చిన్నవి వంటి వ్యతిరేక పదాలను ఇచ్చి సొంత వాక్యాలు రాయమన్నారు. వ్యాకరణంలోని 'వ్యతిరేక పదాలు' అనే పదబంధాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎందుకు మార్చుకోవాలో ఇలాంటి వాటన్నిటిని మరోచోట వివరిస్తాను. రెండు వాక్యాలను కలిపి, ఒక వాక్యంగా మార్చే ప్రక్రియను చేయాలని సూచించారు. చింతపండుతో తయారుచేసే వంటకాల గురించి తెలుసుకోవాలని ప్రాజెక్టు వర్కు ఇచ్చారు. 'వృక్షో రక్షతిరక్షిత:' చెట్టును మనం రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది అని చక్కని సూక్తిని పాఠం చివరన చేర్చారు. వాచకం ముగింపులో పదాలు-అర్థాలు ఇచ్చారు. చివరి అట్టలోపలి పేజీలో మన ప్రతిజ్ఞను రూపొందించిన పైడిమర్రి వేంకట సుబ్బారావు గురించి పరిచయం చేశారు. మొదటి అట్టలోపలి వట్టికోట ఆళ్వారు స్వామి, చివరి అట్టలోపల పైడిమర్రి వేంకట సుబ్బారావుగురించి పరిచయం చేయడం ఎంతో సముచితంగా ఉంది.

**'చిన్నాన్న' అనే పదాన్ని పాఠంలో పేర్కొన్నారు. అంతకుముందు పాఠంలో 'బాబాయి' అని పేర్కొన్నారు. ఈ రెండు పాఠాలు వేర్వేరు రచయితలు రాశారని తేలుతున్నది. అయితే ఒకసారి అమూలాగ్రం తుదిదశలో పరిశీలించి 'బాబాయి' పదం తీసివేసి 'చిన్నాన్న' అని అక్కడ చేర్చితే సరిపోయేది. సమన్వయకర్తలు ఈ పని చేయడం అవసరం. తాతా, తాతయ్యా, నాన్నా, నాయిన్నా, అమ్మ, అవ్వ, అన్న, అన్నయ్య, అక్క, అక్కయ్య అని రెండు రకాలుగా వాడుతుంటారు.**

ఐదో తరగతి తెలుగు వాచకంతో జాబిలి సిరీస్ పూర్తవుతాయి. అనగా ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన పాఠాలు పూర్తవుతాయి. ఈ సిరీస్ పాఠాలను మరింత సమగ్రంగా రూపొందించడానికి ముఖ్యాంశాలను ఇక్కడ సూచిస్తున్నాను. **– బి.ఎస్. రాములు**

**ఫోన్: 8331966987**
**మెయిల్:** bsramulu@gmail.com

## యూట్యూబ్‌లో 'చర్చ' వీడియోలు

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించిన 'చర్చ' కార్యక్రమం వీడియోలో యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే కొన్ని వీడియో లను అప్‌లోడ్ చేశాం. మరి కొన్నింటిని త్వరలోనే అప్‌లోడ్ చేస్తాం.

పరిగెత్తే ముందు నడక నేర్చుకో.. నడక నేర్చిన తరువాతే పరుగు ప్రారంభించు.

# నిర్మల్ బొమ్మలు

**నిర్మల్!**

ఈ పేరు చెబితేనే చాలు...సహజత్వం ఉట్టిపడేలా ఉండే కొయ్య బొమ్మలు, విలక్షణ శైలికి పేరొందిన పెయింటింగ్స్ గుర్తుకు వస్తాయి. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ కొయ్య బొమ్మలు దేశీయంగానే గాకుండా అంతర్జాతీయంగా కూడా ఎంతగానో పేరు ప్రఖ్యాతులు పొందాయి. స్థానికంగా అడవిలో లభించే పొనికి కర్రను ఉపయోగించి వనమూలికలు, సహజరంగులతో ఈ బొమ్మలను రూపొందిస్తారు.

**ఇదీ నేపథ్యం**

నిర్మల్ సంస్థానాన్ని పాలించిన నిమ్మనాయుడు పద్మనాయక వంశానికి చెందిన వాడు. అప్పట్లో ఆయన దేశం నలుమూలల నుంచి కళాకారులను నిర్మల్‌కు రప్పించి హస్తకళలను అభివృద్ధి చేశారు. మరీ ముఖ్యంగా మరట్వాడ ప్రాంతంలో నివసించే నకాశి కళాకారులను రప్పించి వారికి ఉపాధి కల్పించాడు. వారి కోసం కసుబా ప్రాంతంలో ఇళ్ళు కూడా నిర్మింపజేశాడు. వీరు తయారు చేసిన బొమ్మలు పొరుగు రాజ్యాధిపతులను సైతం ఆకట్టుకోవడం వీరి సృజనాత్మక కళావైశిష్ట్యానికి నిదర్శనం. నిమ్మనాయుడి ఆదరణతో నకాశి కుటుంబీకులకు గౌరవప్రదమైన జీవనోపాధి లభించింది. ఆయన హయాంలో నిర్మల్ పేరు ఖండాంతరాలు దాటింది. ఆయన అనంతరం పాలించిన శ్రీనివాసరావు, జలపతిరావు, వెంగళరావు, కుంటి వెంకపూటాయుడు తదితరులు ఈ కుటుంబాలను ఆదుకొని నిర్మల్ కళలు అంతరించిపోకుండా అండగా నిలిచారు. నిర్మల్‌లో కొయ్య బొమ్మల పరిశ్రమ 17వ శతాబ్దిలో ప్రారంభమైనట్లు భావిస్తారు. నకాషీ కులానికి చెందిన కళాకారులు ఎక్కువగా ఈ బొమ్మలను తయారు చేస్తారు. ఈ బొమ్మల తయారీ శాతవాహన కాలం నుంచి కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అజంతా లోని వర్ణచిత్రాలను పోలిన బొమ్మలను వేయడం ఇందుకు నిదర్శనంగా భావిస్తారు.

**ముచ్చటపడ్డ నిజాం నవాబు**

నిజాం నవాబు ఒకసారి నిర్మల్ పట్టణాన్ని సందర్శించేందుకు వచ్చిన సమయంలో ఆయనకు సకల లాంఛనాలతో స్వాగతం పలికి కోటలోకి ఆహ్వానించారు. నవాబు సింహాసనంపై కూర్చోగానే పైనుంచి పూలవర్షం కురిసింది. అవి మామూలు పూలు కావు. అచ్చంగా బంగారు పువ్వులను తలపించేలా నిర్మల్ కళాకారులు రూపొందించిన చెక్క పుష్పాలు. వాటిని చూసి నిజాం నవాబు కూడా ముచ్చటపడ్డాడని అంటారు. నిజాం రాజులతో పాటుగా మహారాష్ట్ర బోంస్లే రాజులు, గోండు రాజులు, బహమనీ సుల్తానులు, వెలమరాజులు ఎందరో వీటిపట్ల ఆకర్షితులయ్యారు.



**తయారీ విధానం**

ఈ బొమ్మలను తయారు చేసేందుకు పొనికి కర్రను తీసుకువచ్చి కావాల్సిన రీతిలో ముక్కలుగా చేసి బొమ్మ ఆకారానికి మలుస్తారు. చింతగింజల పిండితో తయారు చేసిన జిగురుతో చిన్న చిన్న చెక్క ముక్కలను కావాల్సిన రీతిలో చెక్కి ఆ బొమ్మలకు అతికించి దానికొక రూపం తీసుకువస్తారు. ఆ తరువాత బొమ్మను ఎండలో ఆరబెట్టి రంగులు వేస్తారు. అడవుల్లో దొరికే ఆకుపసర్లు, సహజవర్ణాలు ఉపయోగించి బంగారు రంగును తయారు చేస్తారు. ఈ రంగు చేసేందుకు బాగా శ్రమించాల్సిందే.

**ఎన్నెన్నో బొమ్మలు**

ఈ కళాకారులు తయారు చేసే బొమ్మల్లో పక్షులు, జంతువులు, కూరగాయలు, పండ్లు, లవంగాలు, యాలకులు, అగ్గిపెట్టె, సిగరెట్ పెట్టె లాంటివెన్నో ఉంటాయి.

**నిర్మల్ పెయింటింగ్స్**

బొమ్మల తరహాలోనే నిర్మల్ పెయింటింగ్స్ కూడా ఎంతో జనాదరణ పొందాయి. ముని కోపం వల్ల శిలారూపం దాల్చిన గంధర్వ కన్య, యుద్ధరంగంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి చేసే గీతాబోధన, ప్రకృతి రమణీయత, దేవతల చిత్రాలు..ఇలా ఎన్నో పెయింటింగ్స్ లభ్యమ

నిన్న గడిచింది తిరిగి రమ్మన్నా రాదు.

వుతాయి. ఈ చిత్రాల్లో బంగారు వర్ణం ఎక్కువగా కన్పిస్తుంటుంది. ఈ చిత్రాలు సహజత్వం ఉట్టిపడేలా చూసేందుకు ఆకర్షణీయంగా ఉంటాయి. చెట్ల రసాలు, పువ్వుల నుంచి రంగులను ఈ చిత్రకళలో ఉపయోగిస్తారు. కొత్త అందాల్లో సజీవరీతుల్లో కన్పించే ఈ చిత్రాలకు దేశవిదేశాల్లో మంచి డిమాండ్ కూడా ఉంది. చిత్రకళలో ఇక్కడి కళాకారులు బ్రహ్మరౌతు పద్మారావు శైలిని కొనసాగిస్తున్నారు. ఈ చిత్రాలను డ్యూకో రంగులను ఉపయోగించి చెక్కతో చేసిన చట్రాలపై వేస్తారు. ఈ చట్రాల పరిమాణాలు 1.6 అడుగులు × 1 అడుగుగా ఉంటాయి. ఈ చిత్రాలను బహుమతులుగా ఇచ్చేందుకు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. వివిధ రకాల శైలులతో 150కిపైగా థీమ్‌లతో ఈ చిత్రాలు లభ్యమవుతున్నాయి.

1948లో పద్మారావు తండ్రి రాజేష్, బూసాని రాములు కలసి నిర్మల్ ఇండస్ట్రీస్‌ను హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రాంతంలో నెలకొల్పారు. ఈ సంస్థ ద్వారా బొమ్మలు ఉత్పత్తి చేయడమే గాకుండా ఇతరులు చేసిన బొమ్మలు, పెయింటింగ్స్ కూడా విక్రయిస్తుంటారు.

**ఎన్నో కష్టాలు**

ఈ బొమ్మలను తయారు చేసేందుకు ఉపయోగించే పొనికి కర్ర, ఇతర ముడిపదార్థాలు లభించడం కష్టంగా మారుతోంది. ఈ కారణంగా కళాకారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం లో ప్రభుత్వం తమకు సహకరించాలని వారు కోరుతున్నారు.

**చరిత్రలో..**

ప్రముఖ యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్ర చరిత్ర గ్రంథంలో ఈ ప్రాంతాన్ని ప్రస్తావించారు. అప్ప ట్లోనే ఇది ఒక పట్టణంగా ఉండేది. నిర్మల్ బొమ్మలు, పంచపాత్రల గురించి పేర్కొన్నారు. అతి పరిచయం వల్ల కలిగే ఉదాసీనతతో ఈ బొమ్మల విశిష్టత ఇక్కడి వారికి తెలియడం లేదని, ఇక్కడ ఏ ఇంట్లో చూసినా నిర్మల్ పంచపాత్రలు వాడుకలో కనిపించడం లేదని ఆయన రాశారు. 1955లో నిర్మల్ కొయ్యబొమ్మల సహకార సంస్థ ఏర్పడింది. ఈ కళాకారులకు రాష్ట్రపతి అవార్డు కూడా లభించింది.

దేశవిదేశాల్లో ప్రఖ్యాతిగాంచిన నిర్మల్ కొయ్యబొమ్మల పట్ల ఉమ్మడి రాష్ట్రంలో నాటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయి. నాలుగు



శతాబ్దాల చరిత్ర ఉన్న నిర్మల్ బొమ్మలు నేడు కానరాకుండా పోయాయి. సమైక్య పాలకులు కొండపల్లి బొమ్మలకు ప్రాచుర్యం కల్పించి నిర్మల్ కొయ్య బొమ్మలను పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆరు దశాబ్దాల పాటు సరైన మార్కెటింగ్ సౌకర్యం లేక ఆదరణ తగ్గిపోవడంతో నిర్మల్ కొయ్య బొమ్మల తయారీ కళాకారులు ఆర్థికంగా చితికిపోయారు. కళను నమ్ముకొని బతికే నకాషీ కుటుంబాలు కొయ్య బొమ్మల తయారీని పక్కనబెట్టి బతుకుదెరువు కోసం ఇతర పనులు చేపట్టాల్సిన దుస్థితి ఎదురైంది. ఇప్పుడిప్పుడే వీటికి ఆదరణ క్రమంగా పెరుగుతోంది. ఆన్‌లైన్‌లోనూ ఇవి లభ్యమవుతున్నాయి.

నిర్మల్ పెయింటింగ్స్ మధ్యతరగతి వారికి అందుబాటు ధరల్లో లభ్యమవుతాయి. ఒక్కో దాని వెల రూ.200 నుంచి రూ.1000 దాకా ఉంటుది. రూ. లక్షలు పలికే పెయింటింగ్స్ కూడా ఉంటాయి. విదేశాలకు సైతం ఇవి ఎగుమతి అవుతున్నాయి.

హైదరాబాద్ నుంచి ఉత్తరంగా 210 కి.మీ. దూరంలో జాతీయ రహదారిపై నిర్మల్ ఉంది.

– దక్కన్‌న్యూస్ ద





పుస్తకాలకంటే వయసు అనుభవమే ఎక్కువ.

# రామాయణ కాలపు జలపాతాలు

పర్యాటకంలో అన్ని వర్గాల వారికీ అమితానందాన్నిచ్చేవి జల పాతాలు. కాని అవి మన రాష్ట్రంలో తక్కువగా ఉండి పర్యాటకంలో జలపాతాల లోటు ఉంది అనుకుంటున్నాం. కాని బాగా తెలుసుకుంటే ఒక్క కరీంనగర్ జిల్లాలోనే... అదీ ఒక్క మండలంలోనే మూడు జల పాతాలున్నాయని తెలిసి ఆశ్చర్యానికి గురై ఆనందించేందుకు బయలు దేరుతాం.

మనం దర్శించి హర్షించే జలపాతాలు గౌరీ గుండం జల పాతం, దాని పరిసర గుండాలైన సీతమ్మ కొల్లుగుంట, పులిగుండం మరియు రాముని గుండాలు. ఇవన్నీ రామగుండం పరిసర ప్రాంతాల్లో ఉన్నాయి. వీటన్నిటికీ రామాయణ కాలపు నేపథ్యగాథలు ఉన్నాయి. మొదటి మూడు గుండాలు హైదరాబాద్‌కు కరీంనగర్, పెద్దపల్లి, సబ్బితం మీదుగా ప్రయాణిస్తే 200 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. వాటిల్లో ప్రధానమైన గౌరీ గుండం సులువుగా చేరుకొని ఆనందించ డానికి అనువుగా ఉంది. ఇక రాముని గుండాల హైదరాబాదు నుండి పెద్దపల్లి, రామగుండం బి-పవర్‌హౌజ్ గడ్డ మీదుగా ప్రయాణిస్తే 210 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**గమ్మత్తైన గౌరీ గుండం**

సబ్బితం నుండి గట్టుసింగారం వైపు కచ్చారోడ్ మీద ప్రయా ణిస్తున్నప్పుడు మనకు అడ్డంగా దక్షిణం నుంచి ఉత్తరం వైపుకు కొన సాగుతున్న కొండల వరుస పచ్చని అడవులతో కళకళలాడుతూ కని పించి కనువిందు చేస్తుంది. మనం కొండలకు దగ్గరవుతున్నకొద్దీ ఆ పచ్చని కొండల మధ్యనున్న ఒకే ఒక నల్లని లోయ మన దృష్టిని ఆక ర్షిస్తుంది. ఆ నల్లని లోయ మీద దృష్టి నిలువగానే కొండలపై నుండి ఆ లోయలోకి దుంకుతూ కనిపించే తెల్లని జలపాతం మన ఉల్లమును జల్లనిపిస్తుంది. ఆ సుందర దృశ్యానికి తోడు ఆ జలపాతపు హోరు మన ఉత్సాహాన్ని ఉరకలు పెట్టిస్తుంది. ఇక ఆగితేనా! మనలో ఒకర్ని విడిచి ఒకరు ఉరుకులు పరుగుల మీద ఆ జలపాతాన్ని చిటికెలో చేరుకుంటాం. సుమారు 150 అడుగుల ఎత్తున కొండల వరుస శిఖరాగ్ర మధ్య భాగం నుండి... అంటే సుమారు 70 అడుగుల ఎ త్తు నుండి పశ్చిమాభిముఖంగా 'సుయ్' మని సూటిగా నింగి నుండి నేలకు దుంకుతున్న సుందర దృశ్యం ఈ జలపాతం సొంతం. నయనా నందకరం దాని పరిసరం. వీనుల విందు దాని పొందు. కరచరణ స్ఫురితం దాని చరితం. స్వరపేటిక ప్రేరితం దాని పాటవం. కవి కలానికి ఇంపు దాని సొంపు. దాని సోయగాన్ని చూసి, దాని నడక సవ్వడిని విని, దాని కింద తడిసి ముద్దయితే మనం ఈ జలపాతాన్ని చూస్తే తప్ప ఆనందానికి నిర్వచనం లేదనడం అతిశయోక్తి కాదు. ఎందుకంటే, అలాంటి ఆ నందానికి పాత్రులమయి చెప్పే మాటలివి.

జలపాతపు తెల్లదనమే దాని కింద ఏర్పడిన గుండంలో కూడా



గౌరీ గుండం

కనబడడం, పైగా ఆ గుండం ఎనిమిది అడుగుల కన్నా ఎక్కువ లో తు లేకపోవడంతో ముందుగా మనం అందులోకి దిగి స్నానాలు చే యొచ్చు. ఈతకొట్టచ్చు. కేరింతలతో క్రమక్రమంగా ముందుకి వెళ్లి జలపాతపు ధార కిందికి చేరొచ్చు. మన తల, వీపులపై నురగలు గ క్కుతూ గమ్మత్తుగా దుంకుతున్న జలధారల స్పర్శానుభూతికి పరవశు లమవ్వచ్చు. చిన్నపిల్లలమై మరింత స్వరం పెంచి కేరింతలు కొట్టొచ్చు. ఐదు నిమిషాల తర్వాత అకస్మాత్తు జలపాతపు ప్రవాహం పెరుగొచ్చు. మొదట భయపడొచ్చు. బయటికి పరుగెత్తుకు రావాలనుకుంటుండ గానే మరో వింత జరగొచ్చు. మళ్ళీ అకస్మాత్తుగా జలపాతం తడవలు తడవలుగా చల్లగా ఓసారి, వెచ్చగా ఓసారి పడటం ప్రారంభమవ్వొ చ్చు. అది గమ్మత్తైన వింత అనుభూతిని ఇవ్వసాగడంతో ఏమైతే అద వుతుందని అలా ఆనందిస్తూ దాని కిందే ఉండిపోవచ్చు. 'ఇలా జల పాతం కింద ఉంటే అరగంటలో అద్భుతమైన నీటి మసాజ్ అయ్యి

తప్పు ఎన్నటికీ ఒప్పుకాదు.

చర్మ రోగాలన్నీ మాయమౌతాయి' అని కితాబివ్వొచ్చు. నిజానికి సచ్చితం గ్రామస్థులు చెప్పినట్లే... మన కేరింతల శబ్దాల ప్రతిధ్వనులు చుట్టూ ఉన్న గుట్టల్లో ప్రకంపనలు పుట్టించి వాటిల్లో నిక్షిప్తమైన వెచ్చని నీటిని బయటికి లాగుతాయని అర్థమవుతుంది.

**పరిసరాల పరవశం**

ఈ జలపాతపు కుడివైపు ఉత్తరాన ఉన్న గుండుకు గౌరీ విగ్రహం చెక్కించబడి ఉండడంతో ఆ దేవత పేరు మీదనే ఈ జలపాతానికి గౌరీ గుండం అనే పేరొచ్చింది. దాని పక్కనే వినాయక విగ్రహముంది. ఈ మొత్తం శిల్ప సముదాయం సప్తమాతృకలకు సంబంధించింది అయ్యుంటుంది. జలపాతానికి ఎడమవైపు దక్షిణాన 15 అడుగుల ఎత్తున గుట్టలోపలికి నిలువెత్తు గుహను తొలిచి, మూడు స్తంభాలపై ఆలయ పైకప్పు ఉన్నట్లు తీర్చిదిద్ది ఆలయం లోపల ఈశాన్యం మూలలో త్రిమూర్తుల రేఖా చిత్రాలను, మధ్యలో శివలింగాన్ని చెక్కారు. స్తంభాలు అజంతా స్తంభాలను పోలి ఉన్నాయి. కాబట్టి, ఈ ఆలయ చరిత్ర సుమారుగా వేయిన్నర సంవత్సరాలనాటిదని చెప్పవచ్చు. ఆలయం ముందు వాయువ్యంలో జలపాతం తుంపర్లలో తడుస్తున్న బండకు పద్మాసన స్థితిలో కూర్చున్న జైన తీర్థంకర విగ్రహం, దానికి కుడివైపున నాగబంధం, నెమలి, సూర్యచంద్రుల శిల్పాలు చెక్కి ఉన్నాయి. ఈ ఆలయ సముదాయ శిల్పాలను స్థానికులు గొల్లభామలు అంటున్నారు. జలపాతపు కొండపైన శిథిలమైన 'బయ్యన్నగుడి' అనే జైన దేవాలయం ఉంది. ఈ జైన వాస్తు శిల్ప సాంప్రదాయం రాష్ట్రకూట రా జుల కాలానిది (క్రీ.శ.8-10 శతాబ్దాలది) అయ్యుంటుంది.

బయ్యన్నగుడికి అల్లంత దూరంలో 'మామిడికుంట' అనే చెరువుంది. దాని పరిసరంలో సుమారు రెండు వందల ఎకరాల భూమి ఉంది. దాన్నంతటినీ సాగు చేయవచ్చు. కాబట్టి ఈ మధ్య కాలంలో ఉపాధి హామీ పథకం కింద గ్రామస్థులకు కూలీలిచ్చి కొన్ని ఎకరాల భూమిని సేద్యయోగ్యం చేయించారు. ఫలితంగా ప్రస్తుతం సుమారు 20 ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తున్నారు కూడా. అక్కడికి వెళ్ళేందుకు కూడా కొండ మీదకి ఏటవాలును బట్టి రైతులు, పశువులు వెళ్ళే మార్గం కూడా ఏర్పరచుకున్నారు. కొండపైన ఇలా వందల ఎకరాల సమతలం ఉండడం, మిగతా ప్రపంచంతో మాత్రం ఏమాత్రం సంబంధం లేకుండా ఉండడం. ఇవన్నీ చూస్తే 'ఆకాశంలో ఐలాండ్'ను చూస్తున్నట్లుంటుంది.

ఇక ఓపికున్నవారు ఈ జలపాతానికి దక్షిణాన కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న 'సీతమ్మ కొల్లుగుంట' అనే గుండాన్ని, ఉత్తరాన ఒక కిలోమీటరు దూరంలో ఉన్న 'పులిగుండం' అనే గుండాన్ని కూడా చూడవచ్చు. వాటి ప్రాకృతిక సౌందర్యాన్ని చూసి వాటి వద్దకు నడిచిన శ్రమను మరచిపోతాం.

**రాముని గుండాలు**

రామగుండం పట్టణానికి ఆ పేరు రావడానికి కారణం ఆ పట్టణంలో ఉన్న గుట్టపైనున్న 'రామగుండం' అనే చెరువు. కొన్ని



కిలోమీటర్ల పొడవుతో దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపు కొన సాగుతున్న కొండ వరుస మధ్యలో ఈ చెరువు ఉంది. వర్షాలు ఎ క్కువైనప్పుడు చెరువు నిండి పొంగే ప్రవాహం ఉత్తరం వైపుకు లోయ మార్గంలో ప్రవహిస్తూ ఒక కొండ కొన మెట్ల మీద నుంచి దుంకుతూ మూడు నాలుగు దఫాలుగా చిన్న చిన్న జలపాతాల్లాగా దర్శనమిస్తుంది. ఈ జలపాతాల కింద రెండు నుంచి నాలుగు గజాల వ్యాసంతో అందమైన గుండాలేర్పడ్డాయి. ఇవే 'రామగుండాలు'. ఈ గుండాల్లో నిలబడి జలపాతాల కింద జలకాలాడడం మ ధురానుభూతినిస్తుంది. గుండాల ఒడ్డు మీద కూర్చుని గుండంలోకి కాళ్ళు జారవిడిచి ఆ నీళ్ళల్లో 'చలక్ చలక్' మని కొట్టడం... నడవడం... ఒకరిపై ఒకరు నీళ్ళు జల్లుకోవడం... ఈ చిలిపి చిన్నారి పనులన్నీ పెద్దలకు కూడా ఇక్కడ సాధ్యమే. గుండాల్లో నుంచి పారుతున్న నీళ్ళన్నీ ఇరుకైన రాతి లోయలో నుంచి తూర్పు వైపున కుంటలోకి చేరుతాయి. రెండు గుట్టల పాదాల మధ్య ఆ కుంట చాలా అందంగా కనిపిస్తుంది. ఆ అందాన్ని మరింత ఆస్వాదించాలంటే ఆ కుంటలో చిన్న చిన్న బోట్లు ఏర్పాటు చేయాలి.

కొండ పైనున్న గుండంలో కూడా ఈ ఏర్పాటు చేయవచ్చు. ప్రస్తు తానికైతే కొండ పైనున్న ఈ గుండంపై వరకు ఒక కిలోమీటరు దూరం వరకు ట్రెక్కింగ్ చేసి ఆనందించవచ్చు.

పనివల్ల సుగుణం, సుగుణం వల్ల గౌరవం వస్తాయి.

**పరిసరాల వైశిష్ట్యం**



రాముని గుండాల పరిసరాలు

రాముని గుండాల వైపు వెళ్తున్నప్పుడు గుట్ట కింద తూర్పుకు అభిముఖంగా ఉన్న ఒక వీరగల్ విగ్రహముంది. స్థానిక ప్రజల సంరక్షణ కోసం శత్రు సైన్యాలతో యుద్ధం చేసి వీరమరణం పొందినవారి త్యాగాన్ని స్మరించుకోవడం కోసం మూడు నాలుగు వందల సంవత్సరాల క్రితం వరకు ఇలాంటి వీరగల్ విగ్రహాలను ప్రతిష్ఠించేవారు - సాధారణంగా యుద్ధం జరిగిన ప్రదేశంలోనే. ఈ విగ్రహానికి ఇప్పుడేమో భక్తులు జాజుపూసి దాన్ని హనుమంతుడుగా పేర్కొంటున్నారు. ఈ వీరగల్ విగ్రహం దాటి కొంచెం దూరం ముందుకు వెళ్ళగానే ఆరు అడుగుల ఎత్తైన ఏకశిలా వినాయక విగ్రహముంది. అది ఈ మధ్యనే వర్షాల వరదల్లో గుట్టపై నుండి కిందికి దొర్లి పడిందట. ఆ విగ్రహ శైలీ విశేషాలను బట్టి అది కనీసం వేయి సం వత్సరాలకు ముందటిదని అర్థమవుతుంది. వినాయక విగ్రహంలాగే కొండ మీద వేంకటేశ్వర విగ్రహం కూడా బయటపడిందట. అక్కడికి వినాయక విగ్రహం దాటి కొండ ఎక్కి వెళ్ళాలి. ఆ విగ్రహానికి ఆలయం కట్టించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ముందుకొచ్చారట. కాని స్థానిక నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ వారు ఆ పనిని తామే చేస్తామని ముందు కొచ్చి మూడు కోట్ల రూపాయలతో ప్రస్తుతం కొండపైకి రోడ్లు వేయిస్తున్నారు. కొండ శిఖరాగ్ర భాగాన ఒక అందమైన శిలా మండపం ఉంది. దీన్ని గౌరీ మంటపం అంటున్నారు. ఇది రోడ్ మీద ప్రయాణించే ప్రయాణికులకు కూడా క నిపిస్తుంది. ఈ రాముని గుండాల రాతి గుట్టలు చాలా ప్రత్యేకమైనవి, అరుదైన అందం తో అలరారుతున్నవి. చాలా భాగం వరకు చెట్లు లేకుండా ముడి ఇనుప గుట్టల్లాగా కన్పిస్తాయి. వీటిల్లో అక్కడక్కడా గుహలేర్పడ్డాయి. వాటిలో విగ్రహాలను పెట్టి వాటి చుట్టూ చిన్న చిన్న దేవాలయాలు కట్టారు.

మొదట ఈ ప్రాంతం నాగజాతి వారి దేమో - అందుకే నాగశిల్పాలు అరడజనుకు పైగా వివిధ రూపాల్లో ఉన్నాయి. తరువాత ఇక్కడికి రాముడు వచ్చిన నిదర్శనంగా ఇక్కడి గుండాల్లో రాముడు సీత ఆనందించారనడానికి నిదర్శనంగా ఇక్కడ రాముడు-సీత ఆలింగన శిల్పాలు అర ఫీటు ఎత్తుతో కన్పిస్తాయి. రామాలయం పక్కన రామానుజ స్వామి విగ్రహముంది. ఈ ఆల యాలకు ముందు శైవ తదితర శిల్పాలు, దేవాలయాలున్నాయి. వీటిల్లో ఎక్కువ శాతం కళ్యాణి చాళుక్యుల కాలంలో (క్రీ.శ.10-11 శతా బ్దాలు) కట్టినట్లు వాస్తు విశేషాలనుబట్టి తెలుస్తుంది.




ఇలా చారిత్రక ప్రాకృతిక సౌందర్యాలకు అలవాలమైన ఈ గౌరీగుండం, రాముని గుండాల జలపాతాలు ప్రకృతీ ప్రియులను అలరిస్తాయనడంలో అనుమానం లేదు.

**-ద్యావనపల్లి సత్యనారాయణ**
**ఫోన్:94909 57078**
**మెయిల్:** dyavanapalli@gmail.com

**(తెలంగాణ కొత్త విహార స్థలాలు' పుస్తకం నుంచి)**

**ప్రతులకు:**
తెలంగాణ రిసోర్స్ సెంటర్, చంద్రం 490,
వీధి నెం.12, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500029, తెలంగాణ.
వెల: రూ.100

మొదట పని, తర్వాత విశ్రాంతి..

# జాతీయ సాహిత్యంలో తెలుగోళ్ల స్థానమేది?

హైదరాబాదు పబ్లిక్ స్కూలులో 2016 హైదరాబాదు లిటరరీ ఫెస్టివల్ సందర్భంగా సమన్వయకర్త ప్రొఫెసర్ విజయ కుమార్ చెప్పిన మాటలు చాలా ఆసక్తికరంగా వున్నాయి. ఈ ఉత్సవాలకు ప్రసిద్దులతో సహా 150 మంది రచయితలు హాజరుకావడం, యువ పాఠకులు ఆసక్తిగా పాల్గొనడం సంతోషకరమైన అనుభవం. అదే స మయంలో ఇదంతా చూశాక కొన్ని ఆలోచనలుకూడా వచ్చాయి. తెలుగు సాహిత్యకారులను గురించి సామాజిక జీవితం గురించి భార తీయాంగ్ల నవలల్లో ఎందుకు ప్రస్తావనలు దాదాపు కనిపించకపోవ దానికి కారణమేమిటన్నది నా ప్రశ్న. శ్రీశ్రీ, చలం వంటి వారితో సహా తెలుగు మహా రచయితల గురించి బయట తెలిసింది చా లా తక్కువనేది ఎప్పుడూ చెప్పుకునేదే. అను వాదాలు జరక్కపోవడం ఇందుకు కారణం గా చెబుతుంటారు. తెలుగువారికి పరస్పర గౌరవం వుండకపోగా ఈర్ష్యలు ఎక్కువని కూడా అంటుంటారు. ఇవన్నీ మామూలుగా మాట్లాడుకోవడానికి బావుంటాయి గాని శా స్త్రీయ చారిత్రిక కారణాలవుతాయా అనేది సందేహం. పాతకాలపు రచయితలు తెలియకపోవడం అటుంచి ఇప్పుడు ఇంగ్లీషులో రాసి పేరు (డబ్బు కూడా) తెచ్చుకున్న చేతన్ భగత్ లాటి వారు ఇక్కడి నుంచి ఎందుకు రావడం లేదు? పోనీ వారి రచనల్లో ఈ తెలుగు రాష్ట్రాల గురించి ఎందుకు రాయడం లేదు? కందుకూరి గురించి గురజాడ గురించి కొంత ప్రస్తావన కనిపిస్తుంది. గురజాడ అప్పా రావు మొదట సారంగధర రాసిందే ఇంగ్లీషులో గనక శంభుచంద్ర ముఖర్జీ దానిపై చర్చ చేశారు. అది మినహాయిస్తే తొలినాటి కాంగ్రెస్, కమ్యూనిస్టు ఉద్యమాలు, తెలంగాణ సాయుధ పోరాటం, అభ్యు దయ సాహిత్యం, నక్సలిజం, గతంలోని ప్రత్యేక ఉద్యమాలు, తిరుపతి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, అనేకచారిత్రిక ప్రదేశాలు, తెలుగుదేశం విజయం, సారా వ్యతిరేక ఉద్యమం, కారంచేడు చుండూరు వంటి ఘాతుకాలు, ఇటీవలి తెలంగాణ ఉద్యమం, దళిత స్త్రీ వాద ఉద్యమాలు విస్తారమైన సినిమా రంగం వంటివి ఎందుకు ఇతి వృత్తాలు కాలేకపోయాయి?

**గత పదిహేను ఇరవై ఏళ్లలో మనం కేవలం ఎంట్రన్స్‌ల చుట్టూ అరకొర ఇంగ్లీషు మీడియం చుట్టూనే తిరుగుతున్నాం. ఫలితంగా మనకు శక్తివంత మైన రచనలు చేసే వారు కొరవడ్డారు. వున్నంతలో కవిత్వం రాసి నంతగా వచనం రాయడం లేదు.**

ఆనాటి మద్రాసు రాష్ట్రంలో విజయనగరం, బందరు, మదన పల్లి వంటివి గాని, నిజాం కాలం నాటి హైదరాబాదు గాని ఇంగ్లీషు సాహిత్యంతోనూ ఇంగ్లీషు పాలకులతోనూ బాగా సంబంధాలను కలిగివున్నవే. అయినా హైదరాబాదు గురించికూడా పెద్దగా సాహిత్య ప్రస్తావనలు లేవు. మొన్నటి సమావేశాలకు హాజరైన నయనతార సెహగల్ మతశక్తుల అసహనం గురించి మా ట్లాడితే గవర్నర్ నరసింహన్ ఖండించారు. అదలా వుంచితే ఆమె హైదరాబాదు రావడం ఇదే మొదటి సారట! కోల్‌కతా, చెన్నై, ముంబా యి బ్రిటిష్ పాలనలో కేంద్రాలుగా వెలుగొందిన పరిస్థితి దక్షిణాదికి లేకపోవడం వల్ల మన గు రించి జాతీయ స్థాయిలో రావలసినంత అవ గాహన రాలేదన్నది ఒప్పుకోవలసిన నిజం. శ్రీశ్రీతో సహా చాలా మంది ప్రసిద్ధులు చెన్నైలో నివసించినా వారికి తమిళనాడులో ప్రచారం శూన్యం. తెలుగువారికి సుబ్రహ్మణ్య భారతి నుంచి జయకాంతన్ వరకూ తెలుసు. కన్నడంలో గిరీష్ కర్నాడ్లు మళయాలంలో తగళి శివ శంకర పిళ్లైలు అందరితో అంతో ఇంతో పరిచయం. ఈ విధమైన ఆదాన ప్రదానాలు తెలుగు సాహిత్యకారుల విషయంలో లేకపోవడం నిజంగా బాధాకరం. మహా నగరాల్లో వుండే తరహా ప్రతిష్టాత్మక కళాశాలలు మనకు ఎన్ని వు న్నాయి? కళాసాహిత్యాలు చరిత్ర అధ్యయనాల పట్ల ఎంత వరకూ ఆదరణ వుంది అంటే సమాధానం లేదు. ఇది మరో కారణం.

యువరచయితలైనా ఎందుకు రాలేదంటే గత పదిహేను ఇరవై ఏళ్లలో మనం కేవలం ఎంట్రన్స్‌ల చుట్టూ అరకొర ఇంగ్లీషు మీడియం చుట్టూనే తిరుగుతున్నాం. ఫలితంగా మనకు శక్తివంతమైన రచనలు చేసే వారు కొరవడ్డారు. వున్నంతలో కవిత్వం రాసినంతగా వచనం రాయడం లేదు. ఇది విజయకుమార్ విశ్లేషణ. ఇందులో సత్యం వుంది. కొంతమంది యువతీయువకులు ఇంగ్లీషులో కవిత్వం రాస్తు న్నారు దాన్ని పరిశీలించి ప్రోత్సహించవలసిన బాధ్యత పెద్దలపై వుం టుంది.

చివరి లేదా మొదటి కారణం.. తెలుగు రచయితల పుస్తకాల కు ప్రచురణ కర్తలు లేకపోవడంతో వారే ప్రచురించుకోవడం. అమ్మకం లేదా అవసరం వున్న రచనలు తప్ప ఇతరమైనవి ప్రచురించేవారు దొరకడం ఎప్పుడైనా కష్టమే. పైగా ఇప్పుడు రచయితలలో ఒక భాగం ఆర్థిక స్తోమత కారణంగా తాము వేసుకోవడం సాధ్యపడుతున్నది. శ్రీశ్రీ మహాప్రస్థానమే చాలా ఆలస్యంగా ముద్రితమైంది. గురజాడ కూడా ప్రచురణ సమస్యను కన్యాశుల్కం పీఠికలోనే పొందుపర్చారు. ఇప్పుడా పరిస్థితి లేదు. కాని – స్వయం ప్రచురణలు కావడంతో వి మర్శనా దృష్టి ప్రమాణాలు కూడా పలచబడుతుంటాయి. ఇంగ్లీషులో ఒక పుస్తకం ప్రచురణ కావాలంటే చాలా ప్రక్రియ వుంటుంది. ఏజంట్ల నుంచి పరిశీలనగా చదివే పాఠకుల వరకూ వుంటారు. తర్వాత ప్ర మోషన్ ప్రక్రియ వుంటుంది. ఈ కారణంగా వైవిధ్యం నూతనత్వం లోతు తప్పనిసరి అవుతుంటాయి. వంద సినిమాలకుపైగా రాయడమే గాక సాహిత్యంపైన కూడా అపారమైన ఆసక్తి కలిగిన ఒక రచయిత ఇటీవల ఇతర భాషల సాహిత్యం చదివాక మన తెలుగులో లోతు తక్కువేనని అన్నారు. అలా అంటే చాలా మందికి చాలా కోపం వ స్తుంది గాని నిజం నిజమే. తెలుగు పుస్తకరంగం విస్తరించకపోవడానికి అదో ప్రధాన కారణం.

చరిత్ర సమాజం వంటి వాటి ప్రగాఢ పరిశీలన లేకుండా భావప్రసరణ లేదా వైయక్తిక అనుభూతులే ప్రధానంగా రచనలు చేసే ధోరణి మారితే గాని తెలుగులో సృజనాత్మక సాహిత్యం విస్తరిం చదు. పాఠకులకు వాటిని చేరువ చేసే పని కూడా సమాన స్థాయిలో జరగాల్సి వుంటుంది. కొత్తవారిని ప్రోత్సహించేందుకు సీనియర్లు పెద్ద మనసు చూపించాలి కూడా. ఇవన్నీ విమర్శలు కావు. ఈ వ్యాఖ్యలన్నీ సమగ్రమైనవీ కావు. కొన్ని ఆలోచనలు మాత్రమే.

**– తెలకపల్లి రవి**

(http://www.telakapalliravi.com)

# పాటల పాలికేక పొలిశెట్టి లింగయ్య





ఒడిదుడుకుల జీవితంలో కూడ పాటే ప్రాణంగా బతికిన కవి, గాయకుడు పొలిశెట్టి లింగయ్య. ఆయన పాటల్లో పాండిత్యం ఉంటది, జానపద లాలిత్యం ఉంటది. తెలంగాణ ఉద్యమ రణ నినాదం ఉంటది. నల్లగొండ జిల్లా మట్టివాసనల్ని తన పాటల నిండా ఒంపుకొని, జానపద్ర బ్రహ్మగా, సినీకవిగా విరాజిల్లిండు. మజ్ను, ప విత్ర బంధం వంటి ఎన్నో సినిమాలకు ఘోస్ట్‌రైటర్‌గా పనిచేసిండు, ఎందరికో అడిగిన వెంటనే అలవోకగా పాటలు రాసి వాళ్ళ ఉన్నతిని కాంక్షించిండు. ఎవరిని ఎప్పుడు ఏమి అడగక, ఆశించక దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించిండు. చివరిదాక పెదాలమీదే పదాలల్లుతూ తనువును చాలించిండు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం దగ్గరలోని సల్కునూరు గ్రామంలో పూసలి కులస్థులైన పొలిశెట్టి నారాయణ తిరుపతమ్మ దంపతులకు కలిగిన ఇద్దరు సంతానంలో పొలిశెట్టి లింగయ్య పెద్దవాడు. తర్వా పద్మ అనే ఒక ఆడపిల్ల జన్మించింది. పొలిశెట్టి నారాయణ దంపతులు ఉండిలేని వ్యవసాయంతో కూలిపనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకునేటోల్లు. ఈ క్రమంలోనే కొడుకు పొలిశెట్టి లింగయ్య చదువు ఎనిమిదవ తరగతితోనే ఆగిపోయింది. పద్మకు చిన్నతనంలోనే పెండ్లిచేసి అత్తగారింటికి పంపించిండ్రు. అయితే పొలిశెట్టి లింగయ్య తల్లి తిరుపతమ్మ కలుపుల్లోను, కోతల్లోను ఎన్నో పాటల్ని అశువుగా పాడేది. అందరిచేత పాడించేది. కష్టాన్ని మరిపింప జేసే పాటల్ని నిత్యం పాడుకుంటూ ఉండేది. పెండ్లీలు, శుభకార్యాలలో భక్తిపాటలు, మంగళహారతులు పాడి అందరిచేత మెప్పు పొందేది. దీంతో తిరుపతమ్మ గ్రామంలో ఎనలేని గౌరవం పెరిగింది. తిరుపతమ్మ పాటల ప్రభావమే కొడుకు లింగయ్య మీద పడ్డది. సహజంగా తల్లిని మించిన గురువు ఎవరూ ఉండరు. అట్ల తల్లి నుంచి సాహిత్య వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న లింగయ్యకు తన తల్లే సాహిత్య గురువుగా మారింది. పాఠశాల దశ నుంచే పాటలు రాసిన మొనగాడు పొలిశెట్టి లింగయ్య. అస్తవ్యస్తమైన కుటుంబజీవనంతో అల్లాడుతున్న సమయంలో లింగయ్యకు పాట జీవనాధారం అయ్యింది. జయమ్మను వివాహం చేసుకున్న పొలిశెట్టి లింగయ్య అరుణ, శివ అనే ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చిండు. అరుణోదయ ప్రభావంతో తన బిడ్డకు అరుణ అనే పేరు పెట్టినట్టు కూడ జనానికి తెలుసు. గద్దర్, విమలక్కల సాన్నిహిత్యం కూడా లింగయ్యకు ఉన్నది. ఆరోజుల్లో కొంత నిర్బంధాన్ని కూడా లింగయ్య ఎదుర్కొన్నట్టు, అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినట్టు కూడ స్థానికులు ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కారుడు బచ్చలకూరి శ్రీనివాస్ ద్వార తెలిసింది. పాటలే ప్రపంచంగా బతుకుతున్న పొలిశెట్టి లింగయ్య బైరాగి తత్వాన్ని తట్టుకోలేని భార్య జయమ్మ భర్తని పిల్లల్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది. దీంతో లింగయ్య మరింత మనస్తాపానికి గురైండు. అయినప్పటికి జీవితంలోని అసంతృప్తి ఛాయలు ఎక్కడా కూడ తన పాటల మీద ప్రభావం చూపలేదు. 'మరదలుపిల్లా' అనే పేరుతో జానపద పాటల క్యాసెట్‌ను విడుదల చేయడం జరిగింది. అందులో

**"అల్లో నేరడల్లో – నల్లగొండ జిల్లా పిల్లో**
**జోరు జొన్నలుదొక్కె సోకు నూకలు బుక్కె**
**ఆకువక్కల్లే ఎర్రంగ పొక్కే!**
**దారెంట దొరోరి కోట – కోటలో కోలాటమాట**
**కొడికుయ్యంగ ఆడేను పిల్లో కోరుకున్నంత ఆనందమల్లా"**

అంటూ పూర్తిగా గ్రామీణ నుడికారంతో, సామెతలతో పాటని కైగట్టిన తీరు అమోఘం. జానపదుల జీవనచిత్రాన్ని ఈ పాట ద్వార కళ్ళ ముందుంచడంతో పొలిశెట్టి లింగయ్య పాట పొలిమేర దాటింది. ఇలాంటి ఎన్నో లెక్కలేనన్ని జానపద పాటలు రాసిన పొలిశెట్టి లింగయ్యకు రసమయి కళామండలి వారు 'జానపదబ్రహ్మ'గా గుర్తించి గౌరవించిండ్రు.

సమాజంలోని మూఢనమ్మకాల మీద, రుగ్మతల మీద ముఖ్యం

గా ఎయిడ్స్‌కు సంబంధించి ఎన్నో పాటల్ని రాసిండు.

**“నమ్మొద్దు నమ్మొద్దు మూఢ నమ్మకాలు**
**/ఆ నమ్మకాలు అన్నికావు నిజాలు**
**మాటలే మంత్రము చేతలే తంత్రము**
**అనుమానం మనిషి పెంచుకున్న భూతము**
**అజ్ఞానమందు మునిగి తేలుతుంది లోకము”** అంటాడు.

అదేవిధంగా పెడదారిపడుతున్న యువతకు సందేశం ఇచ్చే విధంగా కూడ పొలిశెట్టి లింగయ్య ఎన్నో పాటల్ని రాసిండు. సమాజంలో జరిగే ప్రతివిషయం స్పందించే గొప్ప గుణమ్ము లింగయ్య అలవోకగా పదాలను పరిగెత్తించోడు లింగయ్య. పాటలు గజ్జెలబండి సవారి చేసినట్టుండేది. గలగలమని సెలయేరు ఎగిరి దునికినట్టు ఎంతో హృద్యంగా ఉండేది.

**“ఏమాని చెప్పుడు ఎంతాని చెప్పుడు కుర్రకారు కొంటెజోరు**
**మరిగిన అలవాట్లు జరిగిన పొరపాట్లు**
**బతుకు చితుకుతున్న తీరు**
**అరె ఏమనుకున్నరో ఏమి జేస్తున్నరో మత్తుకైతే మరిగినారు**
**ఫ్యాషనో ట్యూషనో ప్రభుత్వ రేషనో ఊబిలోన మునిగినారు”**

అంటూ యువతరం తీరుని దుమ్మెత్తి పోస్తడు. యువతీ యువకులు సమాజ నిర్మాతలని బతుకును చిద్రం చేసుకోవద్దనే సందేశమిస్తడు.

జనసభతో ప్రారంభమైన తెలంగాణ మలివిడత ఉద్యమంలో ప్రజా వాగ్గేయకారుడు, యుద్ధనౌక గద్దర్ రాసిన “అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా” అన్న పాట ప్రభావంతో తెలంగాణ గోస పడుతున్న తీరును అర్థం చేసుకున్న పొలిశెట్టి లింగయ్య తెలంగాణ ఉద్యమ పాటవైపు మల్లిండు.

**“ఎన్నాళ్ళింక అరని కన్నీళ్ళు ఓ చెల్లమ్మా –**
**ఎన్నేళ్లింక తీరని కష్టాలు**
**నోరులేని జీవాళ్ళు మనవాళ్ళు నా చెల్లమ్మా**
**– తెలంగాణకే బానిస సంకెళ్ళు”** అంటూ అర్తిని పెట్టుకుండు.

ఆ తర్వాత నాటి తెలంగాణ ఉద్యమ రథసారధిగా కేసీఆర్ చేస్తున్న పొలికేకలు, గర్జనలతో దశదిశలా వ్యాపించిన తెలంగాణ నినాదంతో ‘వచ్చెర తెలంగాణ” అనే పాటల క్యాసెట్ విడుదల చేసిండు.

**“ఏమురా తమ్మి వస్తవా తెలంగాణ పిలుస్తుంది**
**జల్దిగ బయలెల్లు పిలగ తెలంగాణ పిలుస్తుంది”** అంటూ పల్లెపల్లెని మేల్కొలిపే ప్రయత్నం చేసిన పాటగాడు పొలిశెట్టి లింగయ్య, అనేక పోరాటాలతో అగ్గి రగలుతున్న తెలంగాణ నేలని తల్చుకుంటూ

**“కాసెలుబోసి కత్తులు దూసిన తెలంగాణము**
**ఇది బరిసెలు బల్యాలు గొడ్డండ్లెత్తిన**
**తెలంగాణము వీర తెలంగాణము**
**నా పల్లెఏమన్నయి పోరుకు సిద్ధం గమన్నయి”** ఉద్యమ జెండాని ఎగరేస్తాడు పొలిశెట్టి. ఊరూరు ఉప్పెనై జననేతలకు జయహొ అంటూ స్వాగతం పలుకుతున్న సందర్భంలో

**“ఉయ్యాల ఉయ్యాలో ఉయ్యాల తెలంగాణ తల్లికి ఉయ్యాల**
**ఊరూర హారతులే ఉయ్యాల ఉద్యమ నేతకి ఉయ్యాల”** అంటూ ఉయ్యాల గానంతో ఊపేసిండు. తెలంగాణ ప్రజలను, అమ్మలక్కలను పోరుకు సిద్ధం చేస్తడు. ఇట్ల జానపద సామాజిక గీతాలు మొదలు దళితజాతి మేలుకొలుపు కోసం ఎన్నో పాటల్ని రాసిన పొలిశెట్టి లింగయ్య జీవితంలో మరో కొత్త కోణం ఉన్నది. అదే సినిమా. పొలిశెట్టి జానపదశైలిని చూసిన సిని నిర్మాతలు ఘోస్ట్ రైటర్‌గా ఉపయోగించుకున్నరు. ఎన్నో అద్భుతమైన పాటల్ని, రాసి పేరు కీర్తి లేకుండ చేసుకున్నడు. తన దరిద్రాన్ని ఆకలిని వాళ్ళు సొమ్ము చేసుకున్నరు. ఒక్క స్వర్ణక్క సినిమాలో మాత్రం తన పేరుతో ఒక్క పాట ఉన్నది. నవ్వులేమైనయే స్వర్ణక్క – సిగ్గులెటుబొయినయే” అనే పాట. ఇప్పటికి ఆనాడు పొలిశెట్టితో సన్నిహిత సంబంధం కలిగిన నేటి వర్ధమాన సినీరచయితలు కొందరు లింగయ్య రాసిన పాటల్ని తమ పాటలుగా చెలామణి చేసుకుంటూ డబ్బుతోపాటు పేరుని సంపాదించుకుంటున్నరు.

ఏది ఏమైన ఒక అసాధారణ ప్రతిభకలిగిన గొప్ప పాటగాడు పొలిశెట్టి లింగయ్య. తనకు గల ఇద్దరి సంతానంలో కూతురు అరుణ చిన్నప్పుడే పెండ్లి చేసుకొని అత్తగారింటిలో ఉంది. కాని కొడుకు మాత్రం ఎక్కడో సుదూర ప్రాంతాల్లో జీవనపోరాటం కొన సాగిస్తుండు. నిండా ఇరవై సంవత్సరాలు కూడా లేని పొలిశెట్టి శివ దిక్కులేని జీవితాన్ని గడుపుతున్నడు. మే 13, 2012లో చనిపోయిన పొలిశెట్టి లింగయ్య వర్ధంతి సభను సల్పునూరు గ్రామంలో నాటి నుంచి నిర్వహిస్తూనే ఉన్నారు. మే నెలలో జరగబోయే సభకు పెద్దఎత్తున సాహితీ అభిమానులు, కవులు కళాకారులు హాజరై పొలిశెట్టి లింగయ్య కుమారుడికి కొంత ఓదార్పు నిస్తారని, లింగయ్య ఆత్మకు శాంతి చేకూరుస్తారని ఆశిస్తున్నాము.

**–అంబటి వేకువ**
**మొబైల్: 94927 55448**
**మెయిల్:** varjj.ambati@gmail.com



# ఎన్నాళ్ళింక ఆరని కన్నీళ్ళు

ఎన్నాళ్లింక ఆరని కన్నీళ్ళు ఓసెల్లెమ్మా
ఎన్నేళ్ళింక తీరని కష్టాలు
నోరులోని జీవాల్లు మనవాల్లు నాసెల్లెమ్మా
తెలంగాణకే బానిస సంకెళ్లు..
గంజీ గటకా మింగి మనము బతుకుతున్నామమ్మా
ఎండమావి సీల్లు తాగి గొంతులెండేనమ్మా
సాహసాల పురిటిగడ్డ చిన్నబోయెనమ్మా ॥ఎన్నాళ్ళింక॥

లక్షల కొలది ఎకరాలున్న
సుట్టుముట్టు నదులెన్నున్న
అందని ద్రాక్ష పులుపె మిగిలిందా ఓసెల్లెమ్మా
భూగర్భంలో గనులెన్నున్నా
ముడి సరుకులు మన ముందే ఉన్నా
పరాయి పక్షే తన్నుకుపోయిందా నాసెల్లెమ్మా
కాలి కుండలు కూలి బతుకులు మనవైనాయమ్మ
అందలమెక్కి ఆంధ్రోల్లందరు దొరలైనారమ్మ
॥ఎన్నాళ్ళింక॥

ఫైనాన్సులు రియలెస్టేటులు
తోటలు కార్లు బంగ్లాలెన్నో
ఆంధ్రుల కాదిపత్యం మిగిలిందా ఓసెల్లెమ్మ
కంపెనీలు, ఫ్యాక్టరీలు ॥ఎన్నాళ్ళింక॥

హొటలు మరి సినిమాహాల్లు
పెత్తందార్ల స్తొయినాదమ్మ నాసెల్లెమ్మ
రాజకీయ రణ చదరంగంలో
పావులు మనమమ్మా
పాలుబోసిన చేయిని కరిచే
పాములు వాళ్ళమ్మా
॥ఎన్నాళ్ళింక॥

ఉగ్గుపాల రుణమును తీర్చి
తల్లికి సిరుల తిలకం దిద్ది
సౌభాగ్యాన్ని అందించాలమ్మా ఓసెల్లెమ్మా
చెరలో ఉన్న మన సంపదను
పస్తులు పండే నిరుపేదలను
సమరం చేసి రక్షించాలమ్మ నాసెల్లెమ్మా
నాటి వీరుల పోరుపౌరుషం చూపించాలమ్మా
తెంపుగుణముతో తెలంగాణను సాధించాలమ్మా
॥ఎన్నాళ్ళింక॥

– పొలిశెట్టి లింగయ్య

## పర్యావరణ పండుగలు పుస్తకావిష్కరణ



తోట లక్ష్మణరావు, నిజాం వెంకటేశం సంపాదకత్వంలో మానేరు పర్యావరణ సమితి - (కరీంనగర్) ప్రచురణ ఆధ్వర్యంలో వెలువడిన 'పర్యావరణ పండుగలు' పుస్తకావిష్కరణాన్ని అరణ్య భవన్‌లో ఆవిష్కరిస్తున్న అటవీ, పర్యావరణం, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న. కార్యక్రమంలో రమణాచారి తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావ్ పూలే 190వ జయంతి రాష్ట్ర స్థాయి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌లో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. రమణ రావు పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## పాఠకులకు గమనిక

గత మూడేళ్ళుగా దక్కన్‌ల్యాండ్ మాస పత్రికను ఎన్నో కష్టనష్టాలకోర్చి తీసుకు వస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ఉద్యమకాలంలో సామాజిక, సాహిత్య పత్రికగా ముందు నిలిచిన దక్కన్ ల్యాండ్ తెలంగాణ పునర్‌నిర్మాణంలోనూ తన వంతు కీలకపాత్రను పోషించనుంది. ఈ క్రమంలో పాఠకుల నుంచి సహకారాన్ని కోరుతున్నాం.

- పత్రికకు పాఠకులే ప్రాణం. పాఠకు లంతా తమ చందాలను పునరుద్ధరించు కోవడంతో పాటుగా కొత్త చందాదారు లను చేర్పించాల్సిందిగా కోరుతున్నాం.
- పత్రిక వెల ఈ మాసం నుంచి రూ. 20కి పెంచాం. ఈ విషయాన్ని గుర్తించా ల్సిందిగా కోరుతున్నాం.

– ఎడిటర్

# ఎన్నికల సంస్కరణలు చేపట్టాలని ఈసీని అడగలేం

## వ్యాజ్యాన్ని తిరస్కరించిన సుప్రీంకోర్టు



ఎన్నికల సంస్కరణలు సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్నవేనని సుప్రీంకోర్టు అంగీకరించింది. కానీ ఎన్నికల్లో పోటీచేస్తున్న వారి వివరాలను పరిశీలించేలా ఈసీని ఆదేశించాలంటూ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కరించింది. వైమానికదళ మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణస్వామి తదితర ప్రముఖులు ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. చట్టసభలు, ఎన్నికల సంస్కరణలు తేవాలని, అయితే వారు చేయరేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. 'ఎన్నికల సంస్కరణలు సుదీర్ఘంగా ఎదురు చూస్తున్నవి. వారు (లెజిస్లేచర్) మాత్రమే చట్టం చేయగలరు. కానీ వారు చేయరని తెలుసు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ ఠాకూర్ నేతృత్వంలోని జస్టిస్ ఆర్.భానుమతి, జస్టిస్ యు.యు.లలిత్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'అభ్యర్థుల ఆస్తులతో సహా వివరాల పరిశీలన సంక్లిష్ట ప్రక్రియ. దీనిపై పార్లమెంటు స్పందించాలి. ఈసీని చేపట్టమని న్యాయస్థానం అడగలేదని' పేర్కొంది. వేల వేల అభ్యర్థుల వివరాలను ఎన్నికల సంఘం పరిశీలించగలదని మీరెలా ఆశించగలరని ధర్మాసనం ప్రశ్నించింది. దీన్ని న్యాయస్థానం బయట.. ఎన్నికల సంఘం, ఇతర అధికారుల ముందు ఉంచండి. వారెలా స్పందిస్తారో చూద్దామని వ్యాఖ్యానిస్తూ వ్యాజ్యం ఉపసంహరణకు ధర్మాసనం అనుమతిచ్చింది. వ్యాజ్యం దాఖలు చేసిన వారిలలో మాజీ కాగ్ విజయ్ కె శుంగ్లు, మాజీ డీజీపీ ప్రకాశ్ సింగ్, ఐఐటీ మాజీ డైరెక్టర్ ఎస్.కె. దుబే తదితరులున్నారు.

## ఆలయ ప్రవేశం మహిళల ప్రాథమిక హక్కు

మహారాష్ట్రలోని శనిసింగనాపూర్ శనీశ్వరాలయంలోకి మహిళల ప్రవేశాన్ని అడ్డుకోవద్దని బాంబే ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) పేర్కొంది. గర్భగుడిలోకి ప్రవేశించడం వారి ప్రాథమిక హక్కు అని.. అక్కడ పూజలు నిర్వహించాలనుకునే మహిళలకు మహారాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆదేశించింది. న్యాయస్థానం తాజా మార్గదర్శకాలతో శనిసింగనాపూర్ ఆలయంలో వందల ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి అడ్డుకట్ట పడనుంది. ఈ ఆలయంలో మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని సవాల్ చేస్తూ సామాజిక కార్యకర్త విద్యా బాల్, న్యాయవాది నీలిమా వర్తక్ బాంబే ఉన్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీన్ని విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీహెచ్ వాఘేలా, జస్టిస్ ఎమ్మెస్ సోనక్‌లతో కూడిన ధర్మాసనం ఆలయంలోకి ప్రవేశించకుండా వారిని అడ్డుకునే చట్టమేది లేదని పేర్కొంది. అలాగే మహిళలను నిలవరించే వారిపై మహారాష్ట్ర హిందూ ప్రార్థన స్థలాల చట్టం 1956 ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపింది. అంతకుముందు మహిళల ప్రవేశం విషయంలో దేవుడి పవిత్రతకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నివేదించాలని ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహిళల ప్రవేశంపై అభ్యంతరం లేదని, లింగ వివక్షకు ప్రభుత్వం పూర్తి వ్యతిరేకమని, హిందూ ప్రార్థన స్థలాల చట్టం నిబంధనల గురించి అన్ని జిల్లాల అధికారులకు వెంటనే మార్గదర్శకాలు జారీ చేస్తాం అని ఏజీ రోహత్ దేవ్ న్యాయస్థానానికి తెలిపారు. ఆలయాల్లో లింగ సమానత్వం కోసం ఉద్యమిస్తున్న భూమాత బ్రిగేడ్ అధ్యక్షురాలు తృప్తి దేశాయ్ ఉన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతించారు.

## ప్రజలు ముఖ్యమా.. ఐపీఎల్ మ్యాచ్‌లా?

మహారాష్ట్రలో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగవనే విషయం తేలి పోయింది. రాష్ట్రాన్ని కరవు పీడిస్తున్నా బీసీసీఐ.. ముంబయి, మహారాష్ట్ర క్రికెట్ సంఘాలు మ్యాచ్‌లు నిర్వహించ తలపెట్టడాన్ని బొంబాయి హైకోర్టు తప్పు పట్టింది. మహారాష్ట్ర నుంచి మ్యాచ్‌లను నీటి సంక్షోభం లేని మరో చోటుకి తరలిస్తే మంచిదని సూచించింది. "బీసీసీఐకి నీటి సరఫరా నిలిపివేస్తే కానీ.. మీకు బాధ అర్థంకాదు" అని కోర్టు అభిప్రాయపడింది. అంతిమంగా నీటి వృథా గురించి ఏ చర్యలు తీసుకోవాలనుకుంటున్నారో చెప్పాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. "నీటిని మీరు (క్రికెట్ సంఘాలు, బీసీసీఐ) ఎలా వృథా చేస్తారు. మీకు ప్రజలు ముఖ్యమా.. ఐపీఎల్ మ్యాచ్‌లు ముఖ్యమా? ఇంత నిర్లక్ష్యంగా ఎలా ఉండగలుగుతారు? ఇలా నీటిని వృథా చేయడం పెద్ద నేరం. మహారాష్ట్రలో పరిస్థితి ఎలా ఉందో మీకు తెలుసు" అని జస్టిస్ వీఎం కనాడె, ఎంఎస్ కార్నిక్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఐపీఎల్ మ్యాచ్‌లకు నీటిని ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఓ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని ధర్మాసనం విచారించింది. "నీరు పుష్కలంగా ఉన్న ఇతర రాష్ట్రాలకు మ్యాచ్‌లను తరలిస్తే మంచిది" అని ధర్మాసనం చెప్పింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## రాజ్యాంగమే ప్రధానం.. ఆచారాలు కాదు!

ప్రఖ్యాత శబరిమల ఆలయంలోకి మహిళలు ప్రవేశించే హక్కును రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా నిర్ణయించాలి తప్ప. సనాతన ఆచారాల ప్రకారం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మహిళల ప్రవేశంపై నిషేధం ద్వారా లైంగిక సమానత్వం ప్రమాదంలో

బుద్ధిమంతులు ప్రతిపాదిస్తారు. మూర్ఖులు నిర్ణయిస్తారు.

పడిందిన వ్యాఖ్యానించింది. రాజ్యాంగం ప్రకారం మాత్రమే తాము మార్గదర్శకాలు ఇవ్వగలమని పేర్కొంది. శబరిమల ఆలయంలోకి మహిళ ప్రవేశాన్ని కోరుతూ ఇండియన్ యంగ్ లాయర్స్ అసోసియేషన్ (ఐవైఎల్ఏ) దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని జస్టిస్ వి.గోపాల గౌడ, జస్టిస్ కురియన్ జోసెఫ్‌ల ధర్మాసనం రెండు గంటల పాటు విచారణ జరిపింది. మహిళలకు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించే హక్కును కాదనగలమా? దేన్నైనా నిషేధించడానికి గల కారణాలు అందరికీ ఒకేలా రాజ్యాంగ మూల సూత్రాలకు అనుగుణంగా ఉండాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా ఆలయ ప్రవేశ నిషేధానికి మద్దతుగా వాదిస్తున్న న్యాయవాదిని ఉద్దేశించి.. ఆలయ బోర్డు ఏ రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా నిషేధం విధించిదని ధర్మాసనం ప్రశ్నించింది. శతాబ్దాల తరబడి ఆచారంగా కొనసాగుతోందన్న వాదనలతో ధర్మాసనం ఏకీభవించ లేదు. 'విగ్రహాల రూపంలో ఉన్న దేవుడు లేదా దేవతలను ఎవరైనా పూజించవచ్చు... దేవుడిపై నమ్మకం ఉన్న నేను శిరసు వంచుతాను .. అని ఎవరైనా అంటే అలా వద్దని మీరు చెప్పగలరా?' అని ట్రావెంకోర్ దేవస్థానం బోర్డు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. హిందూ ధర్మం ప్రకారం తండ్రి కంటే ముందు తల్లిని కుల గురువు, కుల పురోహితులు ప్రస్తుతిస్తారని.. అలాంటపుడు ఆలయంలోకి మహిళలు ప్రవేశించకుండా నిషేధించరాదని పేర్కొంది. ఎక్కువ మంది మహిళలు నిషేధం మంచిదని భావిస్తున్నారన్న విజ్ఞాపనను న్యాయస్థానం అంగీకరించలేదు. సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ స్త్రీ, పురుష తేడాలతో వివక్ష చూపడాన్ని వ్యతిరేకించారు. స్త్రీ, పురుష వివక్షను దేవుడే చూపించనప్పుడు, ఆలయాల్లో ఎందుకని ధర్మాసనం ప్రశ్నిం చింది. రుతుక్రమం వచ్చే వయసులో ఉన్న మహిళలకు ప్రవేశాన్ని నిషేధించే ఆచారం శతాబ్దాల తరబడి ఉందని ఆలయ బోర్డు తరుపు న్యాయవాది కె.కె. వేణుగోపాల్ వాదించారు. కేరళ ప్రభుత్వ విధానం కూడా హఠాత్తుగా వాదాన్ని మార్చుకున్నట్లుందని ధర్మాసనం పేర్కొంది. ఆలయ ప్రవేశానికి వ్యతిరేకంగా మీ వాదంపై దాఖలు చేసిన ప్రమాణ పత్రాన్ని పరిశీలిస్తామని.. ఎవరైనా వాదాన్ని మార్చు కోవచ్చని పేర్కొంది. కేరళ ప్రభుత్వం ఇటీవల దాఖలు చేసిన ప్రమాణ పత్రంలో మహిళలపై నిషేధం మత సంబంధ అంశంగా పేర్కొంది.

## 'ఉపాధి'పై జాప్యమొద్దు

కరువు రాష్ట్రాల్లో ఉపాధి హామీ నిధుల విడుదల జాప్యంపై సుప్రీంకోర్టు మరోసారి కేంద్రానికి మొట్టికాయలు వేసింది. 'నిధులను ముందుగా విడుదల చేస్తే పనులకు అవాంతరం కలగదు. ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించరు. చెల్లింపుల్లో జాప్యమే అసలు సమస్య. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు' అని మండిపడింది. రాష్ట్రాల్లో కరువును ప్రకటించడంలో కేంద్రం పాత్ర ఏంటని జస్టిస్ ఎంబీ లోకూర్ నేతృత్వంలోని బెంచ్ కేంద్రాన్ని ప్రశ్నించింది. ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో తగినంత కరువు సహాయం ప్రకటించలేదన్న పిటిషన్‌ను బెంచ్ మళ్లీ విచారించింది. 10 కరువు రాష్ట్రాల్లోని వివరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని, ఎన్ని జిల్లాల్లో, ఎన్ని గ్రామాల్లో ఎంతమంది ప్రభావితమయ్యారో చెప్పాలని ఆదేశించింది. కరువు ప్రాంతాల ప్రకటనకు సంబంధించిన ప్రకటన వివరాలను, జాతీయ విపత్తు నిర్వహణ దళానికి, రాష్ట్ర విపత్తు స్పందన నిధికి జరిపిన బడ్జెట్ కేటాయింపుల వివరాలనూ సమర్పించాలంది. కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) పీఎస్ నరసింహ వాదనలు వినిపిస్తూ.. కరువు ప్రకటనపై పూర్తి అధికారాలు రాష్ట్రానికే ఉంటాయని, కేంద్రం సలహాదారు పాత్రే పోషిస్తుందన్నారు. నిధుల కేటాయింపు, పర్యవేక్షణే కేంద్రానిదన్నారు. జస్టిస్ ఎన్వీ రమణ స్పందిస్తూ, అయితే ఇందులో కేంద్రం ప్రమేయమేం లేదా, ఇది రాష్ట్రాలు, కోర్టుల మధ్యనే ఉంటుందా అని ప్రశ్నించారు. కరువు మార్గదర్శకాల అమలు పర్యవేక్షణకు స్వతంత్ర కమిషనర్‌ను నియమించాలనడాన్ని ఏఎస్‌జీ వ్యతిరేకించారు. అలాంటప్పుడు ప్రతీ చట్ట అమలుకు ఒక కమిషనర్‌ను నియమించాల్సి ఉంటుందని, అవసరమైతే దీనిపై కోర్టు ఉత్తర్వులు జారీ చేయొచ్చన్నారు. దీనిపై బెంచ్ మండిపడుతూ.. 'మేం ఏవైనా ఆదేశాలిస్తే పరిధిని అతిక్రమించారంటారు. మేము ఏదైనా చెబితే అది మీకు సమస్య. రాజ్యాంగం కల్పించిన ప్రతీ హక్కును పరిరక్షించడానికి మేమున్నామని భావిస్తారు. ఉపాధి హామీ నిధులను రేపు విడుదల చేయాలని ఆదేశిస్తే.. మీరు ఆ పని చేస్తారా..' అని అడిగింది. పిటిషనర్ స్వరాజ్ అభియాన్ తరుపున వాదనలు వినిపించిన ప్రశాంత్ భూషణ్ కోర్టు కమిషనర్‌ను నియమించాలని కోరారు. తదుపరి విచారణను వాయిదా వేశారు.

## క్యాట్‌ఫిష్ పెంపకం ఆపండి

నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున క్యాట్‌ఫిష్ పెంపకం జరుగుతోందని, ఈ క్యాట్‌ఫిష్ చెరువులను ధ్వంసం చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్, ధరూర్, ఆలంపూర్, కొల్లాపూర్, వాడేపల్లి, ఐజ తదితర మండలా ల్లో క్యాట్‌ఫిష్ పిల్లల ఉత్పత్తి, పెంపకం, రవాణా, మార్కెటింగ్ జరుగుతోందని పిటిషనర్లు వివరించారు.

ఈ వ్యాజ్యాన్ని ఎంపీటీసీ రాధాకృష్ణారెడ్డి, జి.రాఘవేందర్‌రెడ్డిలు దాఖలు చేశారు. ఇందులో మత్స్యశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్, డైరెక్టర్, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో పాటు స్థానిక పోలీసులను ప్రతివాదులగా పేర్కొన్నారు. అనుమతులు తీసుకోకుండా వ్యవసాయ భూములను చేపల చెరు వులుగా మార్చి క్యాట్‌ఫిష్‌లను పెంచుతున్నారన్నారు. జిల్లాలో వేయి నుంచి 2వేల ఎకరాల్లో క్యాట్ ఫిష్ పెంపకం జరుగుతోందని ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

-దక్కన్ న్యూస్ ద

కోరిక దుఃఖ కారకం.

## బుద్ధిజం స్ఫూర్తితో రాజ్యాంగం

బుద్ధుడి సిద్ధాంతాన్ని సామాజిక, ఆర్థికంగా అశోకుడు కార్య రూపంలోకి తీసుకెళ్తే.. ఆధునికయుగంలో అంబేద్కర్ బుద్ధిజాన్ని స్వీకరించి సమానత్వం, న్యాయం, తదితర అంశాలు రాజ్యాంగంలో పొందుపర్చారని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ నిర్వాహకులు మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. బుద్ధాస్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ (బీఎల్ఐఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'బోధి సత్య ఉత్సవం'లో లక్ష్మయ్య 'రూట్స్ ఆఫ్ బుద్ధిజం' అనే అంశంపై మాట్లాడుతూ భారతదేశంలో బుద్ధుడి తర్వాత మహా విప్లవం సృష్టించింది అంబేద్కర్ అన్నారు. సంఘం హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు డా.ఎస్.బాలు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో బీఎల్ఐఏ సౌత్ ఈస్ట్ ఏసియా ఇన్‌చార్జి చుమాన్ బుద్ధుడి బోధనలను ఉద్బోధించారు. బీఎల్ఐఏ హైదరాబాద్ చాప్టర్ ఉపాధ్యక్షులు సాయజీరావు, ప్రధాన కార్యదర్శి ప్రేరణ, భిక్షువులు పాల్గొన్నారు.

## మేయర్లు మార్గదర్శకులుగా పనిచేయాలి

మేయర్లు వారి ప్రాంతాల్లో 'మార్గ దర్శకులు'గా పని చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి ఎం.వెంకయ్యానాయుడు ఆకాక్షించారు. ఆర్థికాభివృద్ధికి పట్టణాలే వృద్ధి యంత్రాలని అభివర్ణించారు. అఖిల భారత మేయర్ల మండలి ఢిల్లీలో నిర్వహించిన మేయర్ల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్యా నాయుడు మాట్లాడుతూ.. 2051 వరకు దేశ జనాభాలో సగం మంది పట్టణ ప్రాంతాల్లోనే నివసించొచ్చని అభిప్రాయపడ్డారు. మెట్రోపాలిటన్ నగరాల సంఖ్య 100కు పైగా, పట్టణ కేంద్రాల సంఖ్య 10వేలకు పైగా ఎగబాకొచ్చని పేర్కొన్నారు. ముమ్ముందు జీడీపీలో 75-80% వాటా పట్టణ ప్రాంతాల నుంచే వస్తుందని, దేశాభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భారత్‌లో నగరాలు, పట్టణాల విస్తరణ, నగరీకరణను వెనక్కి మళ్లించలేమని, ఇది మరింత పుంజుకుంటుందన్నారు. ఈ నేపథ్యంలో పట్టణాభి వృద్ధి శాఖ కూడా పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక సేవలనే మూడు స్తంభాలపై దృష్టి పెట్టిందన్నారు. పురపాలక సంస్థల సాధికారతకు ఉద్దేశించిన 74వ రాజ్యాంగ సవరణ అమలుకు కట్టుబడి ఉన్నామని వివరించారు. పురపాలక సంస్థలు కూడా నిధుల సమీకరణకు, ఆర్థిక స్వావలంబనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సూచించారు. చాలా నగర పాలక సంస్థలకు భూములు అందుబాటులో ఉన్నాయని, అయితే వాటిని సరిగ్గా వినియోగించు కోవటం లేదని అభిప్రాయపడ్డారు. ఆక్రమణలకు గురైన, ఖాళీగా ఉన్న భూములను నగదీకరించుకోవటంపై దృష్టి పెట్టాలని సూచించారు. మున్సిపల్ బాండ్లనేవి మరో అవకాశమని, ఇందుకోసం నగరాలు మంచి క్రెడిట్ రేటింగ్‌ను సాధించాల్సి ఉందన్నారు. నేటి 'అమృత్' పట్టణాలే రేపటి ఆకర్షణీయ నగరాలని వెంకయ్యానాయుడు వ్యాఖ్యానించారు. ఈ రెండు పథకాల అమలు కోసం ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకురావాలని నిర్ణయించామని తెలిపారు. ప్రస్తుతం అమృత్, ఆకర్షణీయ నగరాల పథకాలకు కేటా యిస్తున్న నిధులు సరిపోవన్నారు. 'పట్టణరంగంలో వచ్చే 5-6 ఏళ్లలో రూ.18 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేందుకు అవకాశముందన్నారు. వీటిల్లో అమీత్ కింద రూ.లక్ష కోట్లు, ఆకర్షణీయ నగరాల కింద రూ.2.50 లక్షల కోట్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద రూ.66వేల కోట్లు వస్తాయి' అని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం 2016-2019 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా స్థానిక పట్టణ సంస్థలకు నేరుగా రూ.87,147 కోట్లు ఇవ్వనుందని మేయర్లకు తెలిపారు.

## కరువుపై దేశవ్యాప్త నిరసనలు

దేశంలో నెలకొన్న కరువును అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా వచ్చే నెల 5, 6 తేదీల్లో నిరసనలు చేపట్టనున్నట్లు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు పార్టీ జాతీయ కార్యదర్శివర్గం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. పార్టీ నేత పల్లా వెంకటరెడ్డితో కలిసి సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కరువు పింఛన్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశారు. పనామా పేపర్స్‌లో పేరు వచ్చిన అవినీతిపరులపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం తీవ్ర వైఫల్యం చెందిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఆ కంపెనీలన్నీ చట్టబద్ధమైనవనే విధంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తీరిక లేకుండా ఉన్న ప్రతిపక్ష పార్టీ ఎంపీలు పార్లమెంటు రాలేరని గమనించే త్వరలో పార్లమెంటు సమావేశాలు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైందని ఆరోపించారు. ఖమ్మం జిల్లా పాలేరు ఉప ఎన్నికలో అభ్యర్థిని నిలపడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదన్నారు.

## కమ్యూనిస్టుల ఐక్యత ఆవశ్యకం

కమ్యూనిస్టు పార్టీలు 1964లో విడిపోవడానికి దారితీసిన పరిస్థితులకు, నేటి అవసరాలకు ఏమాత్రం పోలిక లేదని, కాబట్టి తాము సీపీఎంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని సురవరం తెలిపారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి సీపీఐ, సీపీఎం పార్టీ గుర్తుల్లో తేడా లేకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేయడాన్ని ప్రస్తావిస్తూ పై వ్యాఖ్యలు చేశారు.

తాము విలీనానికి సంసిద్ధంగా ఉన్నప్పటికీ సీపీఎం ముందుకు రావడం లేదని అన్నారు. కాషాయశక్తులు విజృంభిస్తున్న ఈ సమయంలో లెఫ్ట్ పార్టీలు విలీనం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంలో తమకేమాత్రం తొందర లేదన్నారు. ద

పైసా జాగ్రత్తలేనివాడు కాసులు పోగు చెయ్యలేడు.

# తెలంగాణ చరిత్రలో తప్పులు సరిదిద్దుదాం!



ఇంతవరకూ రాసిన చరిత్రలో దొర్లిన తప్పులను సరిదిద్దుతూ, తెలంగాణ కేంద్రంగా కొత్తగా చరిత్రని నిర్మించాలని నూతనంగా ఏర్పాటైన 'తెలంగాణ చరిత్ర పరిశోధక సంఘం' అభిప్రాయ పడిం ది. ఇటీవల హైదరాబాద్‌లో సమావేశ మైన చరిత్రకారులు, పరిశోధ కులు అన్ని విషయాలు కూలంకషంగా చర్చించి కొన్ని తీర్మానాలు చేశారు. తెలంగాణ సమగ్ర చరిత్ర సంపుటాల తయారీకి బృహత్తర ప్రణాళిక రూపొందించుకొని ప్రజాకేంద్రంగా చరిత్రని పునర్నిర్మించాలని తీర్మానించారు. అలాగే స్థానిక, ప్రాంతీయ, ఉప జాతీయ చారిత్రక సంబంధాలపై లోతైన అధ్యయనం చేయడమే గాకుండా, వివిధ జిల్లాల్లో చరిత్ర పరిశోధక కేంద్ర శాఖలను ఏర్పాటు చేసి జిల్లాల వారి చరిత్రను కూడా నిర్మించాలని, చారిత్రక, పురావస్తు, నాణేలు, శాసనాలు, రాత ప్రతులు, అపురూప గ్రంథాలు, చారిత్రక ప్రాధాన్యతగల వస్తువుల సేకరణ, రాష్ట్ర స్థాయి ప్రదర్శనశాల ఏర్పాటు చేయడమే గాకుండా రాష్ట్రేతర ప్రాంతాలకు తరలించిన తాళపత్ర గ్రంథాలు, విలువైన కళాఖండాలను వెంటనే తెలంగాణకు తెప్పించాలని తీర్మానించారు. విద్యాత్మక రంగాల వారినే గాకుండా వివిధ రంగాలకు చెందిన పరిశోధకులని ఆహ్వానించి ప్రతి ఏటా రెండు రోజుల జాతీయ సదస్సు జరిపి కొత్త విషయాల్ని, చారిత్రక ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సదస్సులో తీర్మానం చేశారు. జిల్లా స్థాయిలో చారిత్రక ప్రాధాన్యత గల వస్తువులు, కళాఖండాలు, శాసనాలను సేకరించి ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలి. చారిత్రక కట్టడాలు, ఇతర సామాగ్రిని పరిరక్షించి, భవిష్యత్ తరాల వారికోసం డాక్యుమెంట్ చేయాలి. భద్రపరచాలి. వివిధ విషయాలపై ప్రణాళికలు తయారు చేసి వాటిని పూర్తి చేసేందుకు కృషి చేయాలి. కాలక్రమం లో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేసుకోవడమే గాకుండా అర్కయివల్ మెటీరియల్ అంతా ఒక్క దగ్గరికి చేర్చేందుకు కృషి చేయాలని సదస్సు భావించింది. తెలంగాణ చరిత్రకు సంబంధించిన సామాజిక, సాంస్కృతిక, డయస్పోరా, జానపద కళలు, ఆదివాసులు/ గిరిజనులు, వివిధ వ్యవస్థలు, ఆర్థిక చరిత్ర, సజీవ జ్ఞానాంశాలు, స్త్రీలు, ఉపకులాలు, సబాల్టర్న్ చరిత్రపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని తీర్మానించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతిని రక్షించుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని సంఘం భావించింది. ఈ సంఘం తరపున తీసుకు రాబోయే పత్రికకు సంగి శెట్టి శ్రీనివాస్ సంపాదకులుగా ఉంటారు.

ప్రఖ్యాత న్యూమిస్మాటిషియన్ (ప్రాచీన నాణాల విశ్లేషకులు/ చరిత్రకారులు) దేమె రాజారెడ్డి, అడపా సత్యనారాయణ, వి.ప్రకాశ్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, రంగాచారి,ముదిగంటి సుజాతారెడ్డి, కె. విమల ఇంకా అనేక మంది ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'తెలంగాణ పరిశోధక సంఘం' కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు.

1. గౌరవాధ్యక్షులు: దేమె రాజారెడ్డి
2. అధ్యక్షులు : అడపా సత్యనారాయణ
3. సలహాదారులు: 1. బి. నరసింగరావు, 2. అనురాధారెడ్డి, 3. అయూబ్ అలీ, 4. కొల్లూరి చిరంజీవి, 5. వి. ప్రకాశ్
4. ఉపాధ్యక్షులు:
   1. ముదిగంటి సుజాతారెడ్డి,
   2. సంగిశెట్టి శ్రీనివాస్
5. ప్రధాన కార్యదర్శి: సుంకిరెడ్డి నారాయణరెడ్డి
6. కార్య నిర్వాహక కార్యదర్శి: కటికనేని విమల
7. సహాయ కార్యదర్శులు:
   1. సంగనభట్ల నర్సయ్య,
   2. సామిడి జగన్‌రెడ్డి
8. కోశాధికారి: ద్యావనపల్లి సత్యనారాయణ
9. సభ్యులు: 1.ప్రొ.దయాకరరావు, 2. రంగాచారి, 3. భంగ్యా భూక్యా, 4. జి. అంజయ్య, 5. సిల్మా నాయక్, 6. దేవకీదేవి 7. హెచ్. రమేశ్‌బాబు, 8. సిద్ధ సాయారెడ్డి, 9. ముచ్చర్ల దినకర్

– దక్కన్ ల్యాండ్ ద

ఐశ్వర్యవంతుడైనవాడికి జాగ్రత్త ఎక్కువ, అంతరాత్మ తక్కువ వుండాలి.




'తెలంగాణ ఐటీ పాలసీ 2016' ప్రకటన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, గవర్నర్ నరసింహన్, ఇన్ఫోసిస్ చీఫ్ మెంటర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, మంత్రులు నాయిని నరసింహారెడ్డి, కడియం శ్రీహరి, కె.తారకరామారావు, జూపల్లి కృష్ణారావు తదితరులు

## 100 రోజుల ప్రణాళికపైన కేటీఆర్ సుదీర్ఘ సమీక్ష

100 రోజుల ప్రణాళికపైన మెట్రో రైల్ భవన్‌లో జరిగిన సమావేశంలో వివిధ విభాగాలపైన సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి కె. తారక రామారావు, నగర మేయర్ బొంతు రామ్మోహన్, మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ యంజి గోపాల్‌తో పాటు మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి, హెచ్ఎండీఏ, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





రవీంద్రభారతిలో జరిగిన ఉగాది పంచాగ శ్రవణంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, స్పీకర్ మధుసూదనాచారి, మంత్రులు కడియం శ్రీహరి, ఈటెల రాజేందర్..





కళాకారుల ప్రదర్శనలు




జూలూరు గౌరీశంకర్, పెన్నా శివరామకృష్ణ సంపాదకత్వంలో వెలువడిన "తెలంగాణ సంస్కృతి - కళలు" పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ కె. కేశవరావు. చిత్రంలో సీఎం పీఆర్ఓ జ్వాలా నర్సింహారావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జూలూరు గౌరీశంకర్, పెన్నా శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ లక్ష్మణ్, డా॥ కిశోర్ తదితరులు

హైటెక్‌సిటీ ప్రాంతంలో రాహ్‌గిరి కార్యక్రమంలో భాగంగా వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా నిర్వహించిన ఐరిస్ డే కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ అధ్యక్షులు యం.వేదకుమార్, లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ తదితరులు












హైదరాబాద్‌లో నిర్వహించిన కిసాన్ స్వరాజ్ సమ్మేళనంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ ప్రొ॥ కోదండరామ్, డా॥ రమా మేల్కోటి, ఎస్. జీవన్‌కుమార్. మేల సమ్మేళనంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల తృణ ధాన్యాల స్టాల్స్



# అందరూ మనవాళ్లే

జనవరి 2016 నాటి దక్కన్‌లాండ్‌లో జి.సుబ్రహ్మణ్య శాస్త్రిగారు రాసిన వ్యాసంలోని కొన్ని అంశాలతో నేను విభేదిస్తున్నాను. నేను ఒక విశ్రాంత అధ్యాపకుడిని. అదే సంచికలో 56వ పేజీలో నేను 'నాకు ఐడెంటిటీ లేదు' అనే చిన్న కథ రాశాను. సుబ్రహ్మణ్యం గారు దాన్ని చదివి అందులో ఎంతవరకు తెలంగాణ యాస ప్రతిబింబిం చిందో చెప్తే సంతోషిస్తాను. తమ ప్రాంతపు ఘనతను ప్రచారం చేసుకుంటే తప్పులేదు కాని ఇతరులను కించపరిచే విధంగా విమర్శించ టం మంచిదికాదు అన్న వారి భావనను నేను అంగీ కరిస్తాను. ఐతే వారికి తెలుసో తెలియదో కాని తెలంగాణలోని అత్య ధిక విధ్యావంతులు కూడా సీమాంధ్రుల (ఎక్కువగా ఆంధ్రోళ్ళ) చేతిలో భాష-యాసల గురించి, సంస్కృతి గురించి ఎన్నో సందర్భాలలో చిన్నప్పటినుండి పెద్దయ్యేవరకు ఘోరంగా పరాభవించబడినవారే. ఎందరో అక్కడక్కడ తమ కెదురైన పరాభవ అనుభవాలను తెలంగాణ ఉద్యమవేదికలమీద ఆక్రోశంతో చెప్పుకోవటం జరిగింది, మరోచోట చెప్పుకునే దిక్కులేక. అంటే తెలంగాణవారు ఎవరు చెప్పదలచినా, ఏమి చెప్పదలచినా, ఎందరు చెప్పదలచినా అవకాశాలే లేకుండె. అవిచెప్పటానికి వేదికలే వి? తెలంగాణవారి వెతలను-కథలను వేసు కునే పత్రికలేవి? చూపించే టీవీ చానళ్ళు, సినిమాలేవి? తెలంగాణ వారిని పలు విధాలుగా కించపరచిన సి నిమాలెన్నో వచ్చినవి కాని వాటిని సుబ్రహ్మణ్యంగారు చూడలేదో, వారికవి కించబరచినవిగా అనిపించలేదో తెలియదు. ఇట్లాంటి అంశాలు ఒకటిరెండు ఉత్తరాలతో తెగేవి కావు.ప్రతినెలా ఇదే పత్రికలో ఇటువంటి భాష-యాసలకు సంబంధించిన ఇక్కడి వారి-అక్కడివారి చర్చలు,అభిప్రాయాలు ప్రచురిస్తే ఇప్పటికైనా కొందరి అపోహలు తొలగిపోతాయి.అవి తొలగి పోయినప్పుడు వారన్నట్టు నిజంగా అందరూ మనవారే అనిపిస్తుంది.

-రాములు చందా,
9440573543
విశ్రాంత రాజనీతిశాస్త్ర అధ్యాపకులు
అధ్యక్షులు,
తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

## యూట్యూబ్‌లో 'చర్చ' వీడియోలు

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించిన 'చర్చ' కార్యక్రమం వీడియోలో యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే కొన్ని వీడియో లను అప్‌లోడ్ చేశాం. మరి కొన్నింటిని త్వరలోనే అప్‌లోడ్ చేస్తాం.

## మన టీవీ... దక్కన్ టీవీ!

DECCAN tv

తెలంగాణ ప్రసార మాధ్యమాల్లో సరికొత్త ఆశా కిరణంగా తెలంగాణ ప్రజానీకం ముందుకు వచ్చింది దక్కన్ టీవీ. తెలంగాణ నూతన రాష్ట్రంగా ఆవిర్భవిస్తున్న సమయానికి కాస్త అటూ ఇటూగా తన కార్యకలాపాలను ముమ్మరం చేసింది దక్కన్ టీవీ.

మీడియా అంటే పాలకవర్గాలకు వంతపలకడం కాదు. అదే సమయంలో మీడియా అంటే అయినదానికీ, కానిదానికీ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోయడం కూడా కాదు. ప్రజల పక్షం వహిస్తూ అభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన బాధ్యత మీడియాపై ఉంది.

అరవై ఏళ్ళుగా తెలంగాణపై కొనసాగిన వివక్ష కారణంగా చోటు చేసుకున్న అన్యాయం, అక్రమం ఒక్కరోజులో చెరిగిపోయేది కాదు. అంత త్వరగా కానరాకుండా పోయేది కాదు. అందుకే తెలంగాణ పునర్‌నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించాలని దక్కన్ టీవీ భావిస్తోంది. ప్రజా ఉద్యమాలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, అన్యాయాలను, అక్రమాలను ఎదిరిస్తూ.. యావత్ ప్రపంచానికి తెలంగాణ గొంతుక వినిపించడమే దక్కన్ టీవీ లక్ష్యం.

మీడియాను మీడియాగానే చూస్తూ దాన్ని ప్రజల మనో భావాలకు వేదికగా మారుస్తూ తెలంగాణ ప్రజానీకం ముందుకు వస్తోంది దక్కన్ టీవీ.

ఈ నేపథ్యంలో దక్కన్ టీవీని ఆదరిస్తూ మన టీవీగా దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత యావత్ తెలంగాణ సమాజంపై ఉందని మేము విశ్వసిస్తున్నాం. ప్రజల సమస్యలను మా దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరుతున్నాం. వార్తలు, వాణిజ్య ప్రకటనలు.. ఇలా ప్రతి అంశంలో దక్కన్ టీవీకి సహకరించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

మా చిరునామా:

**Deccan TV**

Studio : Burri Residency, 8-2-624,
Road No. 10, Near City Center Mall,
Banjara Hills, Hyderabad - 500 034,
Email : vc.deccantv@gmail.com,
Cell : 9505656000

DECCAN tv
Voice of Telangana
www.deccantv.com Telugu News Channel deccantvhyd@gmail.com

ఎక్కువ తెలిసినవాడే తక్కువ మాట్లాడుతాడు.

# అన్నవరం కుంచెలో జాలువారే సహజత్వం



**ఆయన కల ఫైన్స్ ఆర్ట్స్ అభ్యసించాలని. ఆయన కుటుంబ సభ్యులు మాత్రం అది అదృష్టపరీక్షలాంటిదని, దాన్ని అభ్యసించా ల్సిన అవసరం లేదని భావించారు. అయినా కూడా ఆయన పట్టు వీడలేదు. తాను ఎంచుకున్న రంగంలోనే రాణించారు. ఆయనే ప్రముఖ చిత్రకారుడు అన్నవరం శ్రీనివాస్.**

అన్నవరం శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా పోతారం గ్రామంలో సంప్రదాయ వృత్తికారుల కుటుంబంలో 1969 ఫిబ్రవరి 16న జన్మిం చారు. ఆయన తండ్రి అన్నవరం దశరథం రిటైర్డ్ ఉపాధ్యాయులు, కళాకారులు. ఆయన తల్లి కేదారమ్మ గృహిణి. చిన్నతనంలో ఉ మ్మడి కుటుంబంలో గడిపిన శ్రీనివాస్ కుటుంబసభ్యుల కళాత్మకతను ఒంట పట్టించుకున్నారు. ఆయన తాతగారైన మల్లయ్యకు ఒక పెద్ద పాటరీ వర్క్‌షాప్ ఉండేది. ఇందులో కుటుంబసభ్యులంతా అక్కడ పని చేసే సిబ్బందితో పాటుగా తమకు కేటాయించిన విధులు నిర్వహించే వారు. కుండలు, పాత్రలు, జాడీలు లాంటివి ఇక్కడ త యారయ్యేవి. వేసవిలో చెరువు నుంచి మట్టి తీసుకురావడం మొదలుకొని కుమ్మరి చక్రంపై ఆ మట్టికి ఒక ఆకారం తీసుకురావడం నుంచి మార్కెట్‌కు పంపించే వరకు ఎన్నో దశలు. ఇవన్నీ చేసేందుకు ఎంతో జాగ్రత్త, ఓపిక అవ సరం. బాల్యంలో అన్నవరం శ్రీనివాస్‌కు ఈ అద్భుతమైన హస్తకళ ఎంతో అబ్బురమనిపించేది. ఈ విధమైన సృజనాత్మకత ఆయనను కళాత్మక రంగాన్ని ఎంచుకునేలా చేసింది. అందమైన, ఉజ్వల భవిత ఉండే చిత్రకళారంగంవైపు ఆయనను అడుగులు వేయించింది. "బహుశా ఈ అనుభవాలే పసితనం లోనే నాకు ఓపిక, ఏకాగ్రత, అంకితభావం అలవర్చిఉంటాయి" అని అంటారు శ్రీనివాస్.

చిన్నతనంలో తల్లి రామాయణం, మహాభారతం, హరిశ్చంద్ర, శిబి చక్రవర్తి లాంటి పౌరాణికకథలు, బాలనాగమ్మ లాంటి జానపద కథలు చెప్పేవారు. 'ఈ కథలు నన్నెంతో ప్రభావితం చేసేవి. ఊహాశక్తిని పెం చాయి. ఆ కథలు వింటుంటే భారీ తెరపై వాటికి దృశ్యరూపం కనిపిం చేది. కొన్ని సార్లు నాకు తెలియకుండానే ఆ కథల్లో నేను లీ నమైపోయే వాడిని. కథలో విషాదం ఉంటే ఏడ్చేవాడిని. అప్పు డు అమ్మ నన్ను ఓదారుస్తూ, అది కథ మాత్రమే నని, నిజం కాదని చెప్పేది. ఇలా కథలు వినడం నాలో ఊహాశక్తిని రగిల్చి నా ఆలోచనసరళికి దిశానిర్దేశం చేసింది' అంటారు.



శ్రీనివాస్ తండ్రి పోతారం గ్రామంలోని అ ప్పర్ ప్రైమరీ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా ఉం డేవారు. ఆయన క్రమశిక్షణతో, కట్టుబాట్లతో ఉండేవారు. పాఠశాల లో, ఇంట్లోకూడా వాటిని అమలు చేసేవారు. అందమైన చేతిరాతతో, బొమ్మలతో ఆయన పాఠాలు చెప్పేవారు. అది విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించేది. అదే శ్రీనివాస్‌లో ని చిత్రకారుడిని మేల్కొలిపింది. తీరిక సమయాల్లో తండ్రి సైన్ బోర్డులపై రాయడం, బొమ్మలు వేయడం చేస్తుండే వారు. తండ్రిని దగ్గరగా చూస్తూ ఉండడం వల్ల తన కళానైపు ణ్యాలకు మెరుగులు దిద్దుకునే అవకాశం శ్రీనివాస్‌కు లభించింది. వివిధ రకాల బ్రష్‌లను, ఎనామిల్ పె యింట్స్‌ను ఏవిధంగా హ్యాండిల్ చేయాలో గమనించేవారు. ఖాళీ బోర్డులపై ప్రైమరీ కోట్స్ వేసేందుకు, వెట్ బ్రష్‌తో గోడలపై రాతలకు, బొమ్మలు వేసేందుకు తండ్రి అవకాశం ఇచ్చేవారు. చాలా సందర్భాల్లో శ్రీనివాస్ స్కూల్ నోట్‌బుక్స్ అన్నీ కూడా రకరకాల బొమ్మలతో నిండిపోయేవి. ఆయన స్నేహి తులు, కొందరు ఉపాధ్యాయులను అవి ఆక ట్టుకునేవి. పాఠాలు వినకుండా బొమ్మలు వేస్తు న్నందుకు కొంత మంది ఉపాధ్యాయులు తిట్టే వారు కూడా. బొమ్మలు గీయడం అంటే ఎంతో పిచ్చి. ఒక్కోసారి అన్నం తినకుండా ప్లేటుపై బొమ్మలు గీస్తూ ఉండేవారు. కాంపౌండ్ వాల్‌కు ఏడాది విడిచి ఏడాది రంగులు వేసే వారు. ఆ గోడ లన్నీ కూడా బొగ్గు ముక్కలతో శ్రీనివాస్ గీసే బొ మ్మలతో నిండిపోయేవి. తల్లి ఆ బొమ్మలను ఎంతో మురిపెంగా చూసేది. ఎం తో గర్వించేది. ఇంటికి వచ్చే బంధుమిత్రులకు వాటిని చూపించి ఆనందించేది. ఎక్కడ ఏది కనిపిస్తే దానిపై శ్రీనివాస్ బొమ్మలు గీసేవాడు.

చెడు సావాసం వున్నవాడు చెడు నేర్చుకుంటాడు.

చివరకు బెడ్‌షీట్స్‌ను కూడా వదలలేదు. బాల్ పాయింట్ పెన్నులతో వాటిపై బొమ్మలు గీసేవాడు. ఇసుక కన్పిస్తే చాలు...కట్టెముక్కలతో చిత్రాలు వేసేవాడు. వర్షపు నీటి ధారలు, చెట్ల కాండాలపై ఉండే వివిధ రకాల ఆకృతులు, రకరకాల రూపాల్లోని మేఘాలు లాంటి వాటిని పరిశీలించడం తరచూ ఆయనకు స్ఫూర్తినిచ్చేది. అది ఆ యనను అబ్ స్ట్రాక్ట్, సెమీ అబ్‌స్ట్రాక్ట్ ప్రపంచం లోకి తీసుకెళ్ళింది.

చిత్రకళపై శ్రీనివాస్ మక్కువ చూసి ఆయన అన్నయ్య అన్న వరం దేవేందర్ వాటర్ కలర్స్, బ్రష్‌లు, పేపర్లు తీసుకువచ్చి ప్రోత్స హించే వాడు. ఏ విధంగా బొమ్మలేయాలి, ఏం బొమ్మలేయాలి, ఆర్ట్ అంటే ఏమిటి...ఇలా ఎన్నో అంశాల గురించి చర్చించేవాడు. అలా తమ్ముడిని ఆయన అంతర్జాతీయ చిత్రకళాజగత్తులోకి తీసుకెళ్ళాడు. పాబ్లో పికాసో, మఖ్బూల్ ఫిదా హుసేన్, తోట వైకుంతం లాంటి ప్ర ఖ్యాత చిత్రకారుల గురించి వివరించే వా డు. తొమ్మిదో తరగతి చదువుతున్నప్పుడు ప్రఖ్యాత దర్శకుడు బి.నరసింగరావు రూ పొందించిన రంగులకల సినిమా చూ సేందుకు శ్రీనివాస్ హైదరాబాద్ వెళ్ళాడు. కళ గురించి ఆయన దృక్పథాన్ని ఈ సినిమా మార్చివేసింది. అక్కడే ఆయన ఆర్ట్ లవర్స్ సంస్థ గురించి, దాని కార్యకలా పాల గురించి తెలుసుకున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక పునరుజ్జీవం తలెత్తుతున్న రోజులవి. సాధారణ ప్రజా నీకం చై తన్యవంతమై తమ సామాజిక, ఆర్థిక దుస్థితులపై పాలక వర్గాలను ప్రశ్ని స్తున్న రోజులు. టీనేజ్‌లో ఉన్న శ్రీనివాస్‌కు నాటి సమకాలీన రాజకీ యాలపై పెద్దగా అవగాహన లేనప్పటికీ ఆయా పాటలు, కార్యకలా పాలతో ఆయన స్ఫూర్తి పొందాడు.



టీనేజ్ యువకుడిగా శ్రీనివాస్‌కు పుస్తకాలు చదివే అలవాటు ఉండేది. వ్యక్తిత్వ వికాసం పుస్తకాలు ఎక్కువగా చదివేవారు. తన భా వోద్వేగాలను నియంత్రించుకునేందుకు, లక్ష్యాలను నిర్దేశించుకునేం దుకు అవి ఆయనకు తోడ్పడ్డాయి. సి.నరసింహారావు రచించిన ఒక పుస్తకం ఆయనకు ఎన్నో విధాలుగా తోడ్పడింది. తన కలలను నిజం చేసుకునేందుకు, చక్కటి చిత్రకారుడిగా మారేందుకు అది ఆయనకు సహకరించింది.

శ్రీనివాస్ తన హైస్కూల్ విద్యను హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో పూర్తి చేశారు. అక్కడ ప్రతీ తరగతిలో మూడు నాలుగు సెక్షన్లు ఉండేవి. ఒక్కో సెక్షన్‌లో వంద మంది దాకా విద్యార్థులు ఉండేవారు. బోధన కూడా సరిగా ఉండేది కాదు. దాంతో ఆయన చదువుపై పెద్దగా దృష్టి పెట్టలేకపోయారు. తరగతిలోనే బొమ్మలు వేయడం చేసేవారు. ఆటల్లో పెద్దగా రాణించ లేకపోయినా, డ్రాయింగ్ పోటీలలో మాత్రం మొదటి బహుమతి పొందేవాడు. హైస్కూల్ విద్య పూర్తయిన తరువాత హుస్నాబాద్‌లోనే ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాడు. బైపీసీ గ్రూప్ తీసుకున్నాడు. అందుకు ప్రధాన కారణం రికార్డ్, ప్రాక్టికల్ బుక్స్‌లో బొమ్మలు వేసేందుకు అవకాశం ఉండడమే. అది ఆయనకు పెద్దగా సంతృప్తి ఇవ్వలేకపోయింది. గ్రామీణ వా తావరణంలో గ్రామీణుల మధ్య వారి ఇతివృత్తాలతో చిత్రాలు గీయ డమే ఆయనకు ఆనందాన్ని అందించేది. అలాంటి అవకాశం ఆయ నకు లభించింది. కల్మషాలు లేని గ్రామీణ కుటుంబ జీవితం ఆయనకు నచ్చేది.

పల్లెల్లో ఇళ్ళు, వీధులు, ఇంటి లోపలిభాగాలు చక్కగా అలం కరించబడి ఉండేవి. ప్రతీ సామాజికవర్గానికి వారి సొంతదేవుళ్ళు ఉంటారు. వారి ఇళ్ళు కూడా వారి ఆచారవ్యవహారాలను ప్రతిబింబిం చేలా ఉంటాయి. శ్రీనివాస్ తండ్రి విరామ సమయాల్లో వైద్యసేవలు అందించేవారు. అలా శ్రీనివాస్‌కు సంపన్నుల ఇళ్ళను చూసే అవ కాశం కలిగింది. వాటిని చూసి ఆయన వాటిని పేదల ఇళ్ళతో పో ల్చు కునేవారు. పేదల ఇళ్ళకు వెళ్ళి నప్పుడు వారి భావాలను, బాధలను పంచు కునేవారు. పోషకాహార లేమితో సహా వారి పలు బాధలను ప్రత్యక్షంగా గమ నించే వారు. పేదరికంలో ఉన్నప్పటికీ వారంతా తమ సొంత ఉనికి, నైతిక విలువలు, కళాత్మకతలను కలిగి ఉండే వారు. మరో వైపున సంపన్న కుటుం బాల్లో వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి, వారసత్వం, వారి రాజరికం లాంటి ధోరణులను ఆయన గమనించేవారు. ఒకే గ్రామంలో ఈ రెండు రకాల సహజీవనం కనిపించేది. శ్రీనివాస్ తొలి పెయింటింగ్స్‌లో ఈ గ్రామీణ నేపథ్యం కనిపిస్తుంది.

టీనేజ్‌లో ఉన్నప్పుడు శ్రీనివాస్ అంతర్జాతీయ కళకు సంబంధిం చి విశేషాలు తెలుసుకునేందుకు ఆసక్తి కనబర్చే వాడు. తన సీనియర్ స్నేహితులు, శ్రేయోభిలాషుల నుంచి దినపత్రికలు, మ్యాగజైన్ క టింగ్స్‌ను సేకరించేం దుకు ఎంతో కష్టపడేవాడు. అప్పట్లో సోవియట్ యూనియన్ నుంచి వచ్చే రెండు మ్యాగజైన్ల నుంచి కూడా కళలకు సంబంధించిన సమాచారాన్ని పొందే వాడు. ఈ మ్యాగజైన్ల ద్వారా అంతర్జాతీయ చిత్రకళ, కలర్ స్కీమ్స్, స్టయిల్, కాంపోజిషన్, సబ్జెక్ట్స్ లాంటి వాటిపై ఆయన దృక్పథం మరింత విశాలమైంది.

ఇంటర్మీడియెట్ పూర్తయిన తరువాత, సొంత గ్రామానికి దగ్గ ర్లోనే పై చదువులు చదివేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ, ఆయన మాత్రం హైదరాబాద్‌కు వెళ్ళేందుకు ఇష్టపడ్డారు. ఫైన్ ఆర్ట్స్ చదవాలని భావించారు. ఆయన తండ్రి, ఇతర కుటుంబసభ్యులు మాత్రం 'ఆర్ట్ అనేది హాబీగా మాత్రమే ఉండాలి. వృత్తిగా కాదు. చక్కగా బతికేందుకు అది తోడ్పడదు' అని భావించారు.

హైదరాబాద్‌లో ఆయన బీఎస్సీ, బి.ఎడ్ చదివారు. ఆ తరువాత

ఏమీ లేనివాడికి ఏభయమూ ఉండదు.

**మనం ఊపిరి తీయడం ఎంతో సహజమో... సరిగ్గా అలాంటి సహజత్వం అన్నవరం శ్రీనివాస్ పెయింటింగ్స్‌లో కనిపిస్తుంది.**

ఎమ్మెస్సీ (బాటనీ) కూడా చేశారు. ఈ చదువులు చదువుతున్నప్పటికీ ఆయన లోని కళాతృష్ణ మాత్రం చల్లారలేదు. అది రగులుతూనే ఉంది. అందుకే ఆయన డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పూర్తి చేశారు. డ్రాయింగ్ మాస్టర్ అయ్యేందుకు టీచర్ ట్రైనింగ్ కూడా చేశారు. చదివే సమయంలో ఆయనకు విరామసమయం బాగా లభించేది. దీంతో ఆయన స్టేట్ లైబ్రరీ, సిటీ సెంట్రల్ లైబ్రరీ, ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ, తెలుగు యూనివర్సిటీ లైబ్రరీ, బ్రిటిష్ లైబ్రరీ లాంటివాటికి వెళ్ళేవారు. తెలుగు మీడియంలో చదివిన శ్రీనివాస్‌కు ఇంగ్లీషు భాషను అర్థం చేసుకోవడం కష్టంగానే ఉండేది. ఆర్ట్ గ్యాలరీలకు కూడా తరచూ వెళ్ళేవారు. వివిధ చిత్రకారుల ఒరిజినల్ పెయింటింగ్స్‌ను బాగా సన్నిహితంగా చూసే అవకాశం ఆ విధంగా ఆయనకు లభించింది. ఆబిడ్స్‌లో ఆదివారం పాతపుస్తకాలు అమ్మేవారు. తన పాకెట్ మనీతో శ్రీనివాస్ పాత ఆర్ట్‌బుక్స్, మ్యాగజైన్లు కొనేవారు. వాటి అధ్యయనం ఆయన అవగాహనను మరింత పెంచింది.



వివిధ సంస్థలు నిర్వహించే పెయింటింగ్ పోటీలో ఆయన పాల్గొన్నారు. ఎన్నో మొదటి, రెండవ బహుమతులు పొందారు. రాష్ట్రస్థాయి పోస్టర్ పెయింటింగ్ పోటీలో ఉన్న ఐదు బహుమతుల్లో మూడు గెలుచుకున్నారు. ఈ విజయాలన్నీ ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. ఆర్టిస్ట్‌గా, ఇలస్ట్రేటర్‌గా యాడ్ ఏజెన్సీల్లో ఉద్యోగం పొందేందుకు ఆ బహుమతులు తోడ్పడ్డాయి. తన సోదరుడు కవి కావడంతో ఎన్నో పుస్తకాలకు కవర్‌పేజీలు రూపొందించారు. లోగోలు, డిజైన్లు, ఇన్‌సైడ్ ఇలస్ట్రేషన్స్ అందించారు.

పెయింటర్‌గా శ్రీనివాస్ అక్రిలిక్స్, చార్‌కోల్స్, మిక్స్‌డ్ మీడియాలో తన పెయింటింగ్స్ రూపొందించారు. చార్‌కోల్స్ ఉపయోగించి డ్రాయింగ్స్ వేయడంలోనూ ఎంతో సంతృప్తి పొందారు. 2004లో ఆయను సుమారు 100 క్యారెక్టర్లతో ఒక పెయింటింగ్ వేశారు. ఒక గ్రామంలో 'పెళ్ళి ఊరేగింపు'లో అన్ని వర్గాలకు చెందిన వారు పాల్గొనడం అనే అంశానికి దృశ్యరూపం ఇచ్చారు. ఆయనకు ఎంతో నచ్చిన పెయింటింగ్ అది. దానికి ఎంతగానో ప్రశంసలు వచ్చాయి.

శ్రీనివాస్ ఎన్నో అవార్డులు పొందారు. 2004లో డాక్టర్ పి.టి.రెడ్డి అవార్డు స్వీకరించారు. 2008 జనవరి 12న జరిగిన కార్యక్రమం ఆయన కెరీర్‌ను, కళాదృక్పథాన్ని గణనీయంగా మార్చింది. అది తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర వార్షిక సమావేశం. కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో అది జరిగింది. పేరొందిన డిజైనర్, ఇలస్ట్రేటర్, అమెచ్యూర్ ఫోటోగ్రాఫర్ కావడంతో దాన్ని డాక్యుమెంట్ చేయాల్సిందిగా నిర్వాహకులు కోరారు. తెలంగాణ నలుదిక్కుల నుంచి ప్రఖ్యాత, వర్ధమాన కవులు, రచయితలెందరో ఆ సమావేశానికి హాజరయ్యారు. నాటి సెషన్స్‌లో ఒకదానికి బి.నరసింగరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తనకు ఎన్నో విధాలుగా స్ఫూర్తినిచ్చిన మహోన్నత వ్యక్తిని కలుసుకునే అవకాశం శ్రీనివాస్‌కు ఆ సందర్భంగా లభించింది. ధైర్యాన్ని కూడగట్టుకుని నరసింగరావు వద్దకు వెళ్ళి తనను తాను పరిచయం చేసుకున్నాడు. 'అన్నవరం శ్రీనివాస్ అంటే నీవేనా? మూడేళ్ళుగా నేను నీకోసం వెదుకుతున్నాను. నీవు వేసిన కొన్ని కవర్ డిజైన్లు, ఇలస్ట్రేషన్స్ నేను చూశాను. ఎంతో బాగున్నాయి' అని ఆయన అనడం శ్రీనివాస్‌ను ఆశ్చర్యపరిచింది. కార్యక్రమం చివర్లో నరసింగరావు తన విజిటింగ్ కార్డును శ్రీనివాస్‌కు ఇచ్చి తనను కలుసుకోవాల్సిందిగా సూచించారు. ఫైన్ ఆర్ట్‌లో డిగ్రీ లేకపోవడం ఒక విధంగా శ్రీనివాస్‌కు ఎన్నో స్టైల్స్‌లో ప్రయోగాలు చేసే అవకాశాన్ని ఇచ్చినా, మరో వైపున ఆర్ట్ గ్యాలరీల్లోకి, ప్రజల్లోకి తన పెయింటింగ్స్ తీసుకెళ్ళే అవకాశాన్ని దూరం చేసింది. కళారంగంలో తన సందేహాలను తీర్చుకునేందుకు ఎంతో మందిని కలిసినా లాభం లేకపోయింది. ఆ సమయంలో శ్రీనివాస్ తన వర్క్‌తో బి. నరసింగరావును కలిశారు. తన కంటూ ఒక విశిష్ట శైలిని రూపొందించుకోవాల్సిందిగా ఆయన శ్రీనివాస్‌కు సలహా ఇచ్చారు. అది శ్రీనివాస్ 'పేటెంట్ స్టయిల్'గా ఉండాలని సూచించారు.

తర్వాత సుమారు 40,000 సం॥ చరిత్ర గల ఆస్ట్రేలియన్ అబారిజనల్ స్టైల్ ఆర్ట్‌ను తన స్థానికతకు అనుకూలంగా అభివృద్ధి పరుచుతూ 100కు పైగా పెద్ద సైజు కాన్వాసులపై చిత్రించాడు. అన్నవరం శ్రీనివాస్ నూతనంగా అభివృద్ధిపరచిన చిత్రకళాశైలి ఎంతో మంది ప్రఖ్యాత చిత్రకళావిమర్శకుల మన్ననలను పొందింది.

'సృజనాత్మకత, పెయింటింగ్స్ బాల్యంలో హాబీగా ఉండేవి. క్రమంగా అది కంపల్షన్‌గా మారింది. ఇప్పుడది కంపల్సివ్ ప్రొఫెషన్‌గా మారింది. నా పెయింటింగ్స్ నిజానికి నా ప్రపంచపు అసంకల్పిత స్పందనలు. ఆర్ట్ ద్వారా నా అంతర్ భావనలను వ్యక్తీకరించడంలో ఆనందం పొందుతాను. అది నన్ను సానుకూల శక్తి ప్రవాహంతో సజీవంగా ఉంచుతుంది" అని అంటారు శ్రీనివాస్.

మనం ఊపిరి తీయడం ఎంతో సహజమో... సరిగ్గా అలాంటి సహజత్వం అన్నవరం శ్రీనివాస్ పెయింటింగ్స్‌లో కనిపిస్తుంది.

-ఎస్. శంకర్ ద

ఊపిరి ఉన్నంవతకాలం ఆశ ఉంటుంది.

# ఇంటి భాషంటే ఎంత చులకనో!

భాషను కేవలం కొన్ని కులాల వాళ్ళే పుట్టించారు. వివిధ కులాల వాళ్ళు వాళ్ల వృత్తుల్ని బట్టి, అవసరాలను బట్టి పదాలను పుట్టిస్తూ, వాడుతూ ఉండటం వల్ల ఆ భాష అభివృద్ధి చెందుతుంది. అన్ని పదాలూ మాగ్రంథాల్లోనే ఉన్నాయనే అహంకారం పనికిరాదు. అన్ని కులాల వాళ్ల భాషనూ, వాళ్ళు వాడే పదాల్నీ నిజాయితీగల భాషా శాస్త్రజ్ఞుడు గుర్తిస్తాడు, గౌరవిస్తాడు, గ్రంథస్థం చేస్తాడు. కొన్ని కులాల వాళ్ళ భాషనూ, వాళ్ళువాడే పదాలను అపహాస్యం చేస్తూ, నీచంగా భావిస్తూ, అసలు గ్రంథాల్లోకి ఎక్కత గని భాషగా చిత్రీకరిస్తూ, భాష సంపన్నం కాకుండ గతంలో అడ్డుతగిలారు. అలా అడ్డుతగిలే పని ఈనాటికీ చేస్తూనే ఉన్నారు. మన పల్లె భాషను గౌరవించుదాం. మన పక్కెలు, జెల్లలు, గెడ్డలు, మదుములు, పరసలు, పరజలు,... ఇంకా నీచమని భావించి మన సంస్కృతాభిమాన పండితులు వదిలేసిన తెలుగు పదాలన్నీ తెలుగు నిఘంటువుల్లోకి ఎక్కిద్దాం. కొల్లేరు ప్రక్షాళన కార్యక్రమం ఎలా జరుగుతుందో చూద్దామని వెళ్ళిన విలేఖరులకు అక్కడి ప్రజలు ఎన్ని రకాల చేపలు, పక్షులపేర్లు చెప్పారో చూడండి: మట్టగిడస, కర్రమోను, బొమ్మిడయి, శీలావతి, గొరక, ఇంగిలాయి, జెల్ల, బొచ్చె, జడ్డువాయి, చేదు పరిగె, కొరమీను, వాలుగ, పండుకప్ప, గండి బొగడ, కొయ్యంగ, మునుగపాము, గడ్డు గాయి, చామరాయి, పొట్టిదిలాసు, కట్టినెరసు, బుడపార, చాకరొయ్య, గడ్డి కొయ్య, మాల తప్పడలు, ఏటిజెల్ల, మార్పులు, పల్లెంకాయ, పాలజెల్ల, పారాటాయి..... పరజ, గూడ, ఆసాబాతు, కళాయి, చేతన బాతు, నల్లముక్కులు, సముద్రపుచిలుక, నత్తకొట్టుడు.... భాషాసమృద్ధే స్వతంత్రతా బీజం అన్నారు నెహ్రూ. పై పదాలన్నీ తెలుగు పదాలు కావా? వృత్తి పదకోశాల్లోకి ఎక్కించడానికి గతంలో కొంత ప్రయత్నం చేశారు. ఏడాదికి సగటున 5 కొత్త యూనివర్శిటీలు ఏర్పడుతున్నా ఇండియాలో 7 శాతం మించి పి.జి స్థాయికి చేరటం లేదు. దానికి కారణం పేదరికం కాదు, ఇంగ్లీషు భాషపై పట్టులేకపోవటమేనని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.సి రెడ్డి అన్నారు. (ఆంధ్రజ్యోతి 18-10-2005) అంటే ఇంగ్లీషు భాష మీద పట్టులేకపోతే మన దేశంలో ఏ వ్యక్తీ, అతనికి ఎంత జ్ఞానం, విజ్ఞానం ఉన్నప్పటికీ ఉన్నత విద్యలోకి ప్రవేశించలేడన్న మాట. ఇంగ్లీషొస్తేనే జ్ఞాని, విద్యావంతుడు. ఇంగ్లీషు రాకపోతే అజ్ఞాని, అనాగరికుడు అని మనమే నిర్ధారించుకుంటున్నాం. ఇంగ్లీషే అన్నింటికీ మూలం అన్నట్లుగా మారింది పరిస్థితి. తెలుగును ప్రాచీన భాషగా ప్రకటించాలని అన్ని పార్టీలవాళ్లా అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించారు. కేంద్రానికి పంపారు. కోర్టుకు గూడ వెళ్ళారు. కొ ద్ది రోజులకే జార్జిబుష్ హైదరాబాద్ రావటం, సిలికాన్ వ్యాలీలో ఉన్న ప్రతి ముగ్గురు భారతీయ ఉద్యోగుల్లో ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని తేల్చటం, దిల్‌కుష్ అతిథి భవనంలో అమెరికా వెళ్ళటానికి వీసాలిచ్చే కేంద్రం పెడతామనటం, మన మధ్యతరగతి కుటుంబాలన్నిటికీ ఇంగ్లీషు ఉచ్చు బిగించిపోవటం చకచకా జరిగిపోయాయి. మరోసారి తాజాగా తెలుగుతల్లి సాక్షిగా ఉద్యోగాల కోసం మన పెద్దలు మోకరిల్లారు. ఇలా ఆంగ్లాన్ని స్తుతించారు: ఆంగ్లమేరా జీవితం- ఆంగ్లమేరా శాశ్వతం ఆంగ్లమే మనకున్నది- ఆంగ్లమేరా పెన్నిధీ ఆంగ్లమును ప్రేమించు భాయీ- లేదు అంతకు మించి హాయీ బబఆంగ్లబబ తెలుగును విడిచీ- ఆంగ్లము నేర్చీ అమెరికా పోదామూ- బానిసలవుదామూ డాలర్లు తెద్దామూ బబతెలుగుబబ అంటూ పాటలు కూడ పాడుతున్నారు. తెలుగుకంటే ఇంగ్లీషెందుకు ముద్దో కారణాలతో సహా వివరిస్తున్నారు:

- తెలుగులో పెద్దగా విజ్ఞాన సాహిత్యం లేదు. తెలుగు భాషా దురభిమానం ప్రదర్శించటం తప్ప మన పాలకులు, పండితులు మన భాషలో పాలనను పెద్దగా ప్రోత్సహించటం లేదు. తెలుగులో చదివితే ఉద్యోగాలూలేవు.
- పెద్ద కులాలవాళ్ళు, ఆస్థిపరులు ఇంగ్లీషులో చదువుకుంటూ, పేదకులాల వాళ్ళకు ఇంగ్లీషు చదువులు దక్కకుండ చేయటానికి తెలుగు భాషా ఉద్యమాలు చేయిస్తున్నారు.
- నిర్బంధ చట్టాలతో తెలుగుభాషను తేవాలని చూసినా, పారిభాషిక పదజాలం యావత్తూ సంస్కృతమయం చేస్తూ, పండి తులు తెలుగుభాషను తెలుగువాళ్ళకు రాకుండా చేస్తున్నారు. తెలుగు చదువు కృత్రిమమై ఇంగ్లీషు చదువే సులువుగా ఉంటోంది.
- దేశం మొత్తానికీ కలిపి ఒకే లిపిలేదు. మరో రాష్ట్రం వెలితే దుకాణాల బోర్డులపేర్లు చదవాలన్నా ఇంగ్లీషు రావాల్సిందే. హిందీ కూడ అందరికీ రాదు. ఆంగ్ల లిపి పిల్లలకు సులభంగా వస్తుంది.
- యవ్వనం వచ్చాక బాల్యావస్థకు తిరిగి వెళ్ళగలమా? ఇంగ్లీషొచ్చాక తెలుగెందుకు? ఆధునిక ప్రామాణిక తెలుగు భాష వచ్చాక ఎవరైనా ఇంటి భాషను కోరుకుంటారా? ఆంగ్ల పాలనలో ఎంతో ప్రావీణ్యం సంపాదించిన మన తెలుగుజాతి మళ్ళీ తిరిగి తెలుగుకు పరిమితమై కుంచించుకుపోవాలా?
- కంప్యూటరుకు ఆంగ్లం అవసరం. ఇంగ్లీషు రానివాళ్ళు ఎందుకూ పనికిరాని వాళ్ళవుతారు. మనం విశ్వమానవులం. అధునాతన విశ్వ చైతన్యాన్ని అందిపుచ్చుకోవాలంటే తెలుగును బలి చేసైనా ఇంగ్లీష్ నేర్వాలి.
- అప్పడగా బోయిందీ అదీ ఒక తప్పా? ఇప్పుడు తెలుక్కొచ్చిన ముప్పేమీలేదు. మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుళ్ళతో తెలుగు సంస్కృతికొచ్చే నష్టం ఏంటట? భాషోద్యమాలతో ఎందుకీ గోల?

---

చెప్పడానికి ఏమీ లేనప్పుడు ఏమీ చెప్పవద్దు.

ఇదంతా ప్రాంతీయ దురభిమానంతో చేస్తున్న వేర్పాటు వాదం. ఆంగ్లం వల్ల అధికారం, అధికారం వల్ల భాగ్యం క లుగుతాయి.

- మనం తెలుగువాళ్ళం అనీ, మన తెలుగును రక్షించుకుందాం అనీ పోరాడేతెలుగు వీరులు చెప్పే సమాధానాలు ఏమిటి?:
- మాతృభాషను కాపాడుకోవటం భాషా దురభిమానం ఎలా అవుతుంది? అలాగయితే ఇంగ్లీషువాళ్ళది భాషా సామ్రాజ్య వాదం కాదా? సొంతభాష కంటే మనకు ఇంగ్లీషే గొప్పగా కన బడటం బానిస మనస్తత్వం కాదా?
- మన భాషను రక్షించుకోవాలంటే నిర్బంధ చట్టాలు ఉండాల్సిందే. ఇంటి భాషకు సైతం చోటు కల్పిస్తూ పారిభాషక పదజాలం మనం సమకూర్చుకోవాలి. ఇంగ్లీషుకంటే తెలుగే సుళువుగా వస్తుంది. మన లిపిని కంప్యూటర్‌కు అనుకూలంగా మార్చుకోవాలి. అవసరమయితే ఆంగ్లలిపినే తెలుగుభాషకు వాడుకుందాం.
- ప్రపంచవ్యాప్తంగా 15 కోట్లమంది తెలుగు వాళ్ళున్నారు. 110 దేశాలకంటే మన తెలుగు నేల పెద్దది. ఎన్నో యూరోపియన్ దేశాల భాషలు తెలుగుకంటే చిన్నవే. వాటికున్న గౌరవం మర్యాద కూడ తెలుగుకు రాదా? మనల్ని మనమే కించపరచుకోవటం ఏమిటి?
- తెలుగు పనికిమాలిన భాషా? దెబ్బ తగిలితే మమ్మీ అని కాకుండ అమ్మా అని ఎందుకరుస్తారు? వచ్చీరాని ఇంగ్లీషు నడమంత్రపు సిరిలాంటిది. బాల్యంలో తీరని కోరికల్ని యవ్వనంలోనైనా తీర్చుకోవాలి గానీ ఆంగ్ల ప్రావీణ్యం అనే యవ్వన గర్వంతో బాల్యాన్ని మరిచి, తల్లిభాషను అధోగతికి దిగజార్చటం ఏరు దాటాక తెప్ప తగలేసే లక్షణం.
- మన సాహిత్యం, చరిత్ర, విజ్ఞానం, విద్య, పరిపాలన మన భాష లోనే ఉండలి. కంప్యూటర్ కోసం తెలుగును బలి పెట్టటం ఎలుకలున్నాయని ఇంటిని తగులబెట్టడంతో సమానం. కంప్యూటర్నే తెలుగులోకి వంచుతాం. ఎన్నో భాషల గ్రంథాలు ఇంగ్లీషులోకి అనువదించుకున్నారు. అవసరం అటు వంటిది.
- ఇక్కడ చదివి ఎక్కడికో వెళ్ళి సేవలు చేసే మనస్తత్వం స్వజాతికి ద్రోహం చెయ్యడమే. తెలుగులోనే ఇంజనీరింగు, వైద్యశాస్త్రాలు చదివి తెలుగు ప్రజలకే సేవచేయగలిగితే మన భాషతో పాటు మన జాతి వికసిస్తుంది గదా? మీ భోగభాగ్యాల కోసం తెలుగు ప్రజలందర్నీ ఇబ్బందులకు గురి చేస్తారా? వారి మీద మోయలేని భారం మోపుతారా? వారి భాషను నాశనం చేసి వాళ్ళను మూగవాళ్ళుగా చేస్తారా? మాతృ భాషకు ప్రాథమిక విద్యలోకూడ స్థానం లేకుండ చేసే వాళ్ళది ఇంటి కూడు తిని ఎవరి వెంటో పడే తత్వం కాదా? ఇది ప్రజాద్రోహం కాదా? మాతృభాషాతృణీకారం మాతృదేవీ తిరస్కారం అన్నారు మహాత్మాగాంధీ. మాతృ భాష సరిగా నేర్చుకోని వాళ్ళకు ఇతర భాషలు కూడ సరిగా రావు అన్నారు జార్జి బెర్నార్డ్ షా.

**మాతృమూర్తికి ఎంతటి గౌరవం ఇస్తామో మాతృభాషకు అంతటి సమున్నత స్థానం దక్కాలి. నేను తల్లితో సమానంగా తల్లిభాషనూ గౌరవిస్తాను. అందరూ మాతృభాషలో మాట్లాడండి. న్యాయ స్థానాల్లో వాదనలు కార్యకలాపాలు ఆంగ్లంలో కొనసాగడమేంటి? ఇంకా ఎంతకాలం ఈ దారుణం? న్యాయస్థానాల్లో వ్యవహారాలు సామాన్యు డి భాషలో కొన సాగినపుడే సామాన్యుడికి న్యాయం అందివ్వగలం.**

**మన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంఘ్వీ ఇలా అన్నారు:** మాతృమూర్తికి ఎంతటి గౌరవం ఇస్తామో మాతృభాషకు అంతటి సమున్నత స్థానం దక్కాలి. నేను తల్లితో సమానంగా తల్లిభాషనూ గౌరవిస్తాను. అందరూ మాతృభాషలో మాట్లాడండి. న్యాయ స్థానాల్లో వాదనలు కార్యకలాపాలు ఆంగ్లంలో కొనసాగడమేంటి? ఇంకా ఎంతకాలం ఈ దారుణం? న్యాయస్థానాల్లో వ్యవహారాలు సామాన్యుడి భాషలో కొన సాగినపుడే సామాన్యుడికి న్యాయం అందివ్వగలం. (అమ్మనే మరుస్తారా! ఈనాడు 27-2-2006) అమ్మభాషను మనవాళ్ళు మరచిపోతుంటే ఫ్రాన్సు నుండి పెద్దాపురం వచ్చి బుర్ర కథల మీద, తెలుగుభాష మీద పరిశోధన చేస్తున్న డాక్టర్ డానియల్ నెగర్స్ ఇలా అంటున్నారు: తెలుగునేల మీద విదేశీ భాషలు నేర్చుకోడానికి సీఫెల్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి గానీ, తెలుగుపై మక్కువతో వచ్చే విదేశీయులకు తెలుగు నేర్పే సంస్థ ఏదీ ఇక్కడ కనిపించ లేదు. అమెరికా పలుకుబడి, ఆంగ్లభాష ప్రపంచంలోని అన్ని భాషా సంస్కృతులకు నష్టం కలిగిస్తోంది.

ప్రపంచీకరణ పేరుతో ప్రతి ప్రాంతానికీ ఈ ప్రమాదం విస్తరిస్తోంది. ప్రస్తుతం ప్రపంచంలో రెండువేల భాషలున్నాయి. మరో వందేళ్ళు ప్రపంచీకరణ దాడి ఇలాగే కొనసాగితే 200 భాషలే మిగులుతాయి. భాషల సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవ అవసరం. ఫ్రెంచి, తెలుగు భాషలు దాదాపు ఒకే సమయంలో సాహిత్య భాషలుగా పరిణతి చెందాయి. అయితే ఫ్రెంచిభాషను ప్రపంచంలో ఎక్కడయినా నేర్చుకునే వీలుందికానీ తెలుగును తెలుగు నేలపై నేర్చుకోవడమే కష్టంగా ఉంది. ఎంతో ప్రాచీనమైన తెలుగు భాష ఉనికిని కాపాడుకోవాలి. ఆంగ్లభాషను రుద్దడం వల్ల భాషల మధ్య ఘర్షణ తప్పదు. (ఆంధ్ర జ్యోతి 22-2-2006) ప్రపంచం లోని అన్ని భాషల కంటే ఎక్కువగా ఆంగ్లభాషలో 7,90,000 పదాలున్నాయట. వాటిలో 3 లక్షల పదాలు సాంకేతికమైతే, 4,90,000 పదాలు వాడుకలో ఉన్నాయట. అయితే భాషాశాస్త్రజ్ఞుల లెక్కప్రకారం ఏ ఒక్కరూ తమ జీవితకాలంలో 60 వేలకు మించి రాయడంలోకానీ, చదవడంలో కానీ ఉపయోగించలేరట. అంటే అరవై వేల అవసరమైన పదాలను రాయడంలో, చదవడంలో ఉపయోగిస్తూ ఉంటే భాషను సజీవంగా కాపాడుకోవచ్చు. మెదక్ జిల్లా రాయికోడు మండలం షంషుద్దీన్ పూర్ గ్రామనివాసి ఏర్పుల కమలమ్మ 50 రకాల విత్తనాలు సాగుచేసి సరఫరా చేస్తోందట. విత్తనాల పేర్లు చూడండి: తైదలు, ఉలవలు, సజ్జలు, పచ్చజొన్నలు,

గౌరవం పోతే, బుద్ధి క్షీణిస్తుంది.

తోక జొన్నలు, తెల్లమల్లెజొన్న, ఎర్రజొన్న, బుడ్డ జొన్న, అత్తకోడళ్ళ జొన్న, నల్లతొగరి, ఎర్రతొగరి, తెల్లతొగరి, అనుములు, కొర్రలు, బొబ్బర్లు, పెసర్లు, వడ్లు, తెల్లనువ్వులు, ఎర్రనువ్వులు, గడ్డినువ్వులు, పుంట్లు, శనగలు, ఆవాలు, తెల్లకుసుమ, ధనియాలు, వాము, బటాని, సిరిశనగ, మిరప, కోడిసామలు, పల్లీలు, గోధుమ, సాయి జొన్న, నల్లకుసుమ, అవశలు, లంకలు, సిరిశనగ. (వార్త 6-3-2006) ఈ తెలంగాణా తల్లికి ఏమి ఇంగ్లీషొచ్చు? అయినా ఈ తెలుగు నేల తల్లులు ఎన్నో వందల ఏళ్ళనుండి మొక్కల పేర్లు, విత్తనాల పేర్లు మక్కువగా గుర్తు పెట్టుకొని వ్యవసాయం నడపలేదా? ఇంగ్లీషు, లాటిన్ పదాల కిచ్చిన ప్రాముఖ్యత, ప్రాధాన్యత మన తెలుగు పదాలకు కూడ ఇవ్వలేకపోవటానికి కారణం ఏమిటి? మనం మనకి అర్థం కాకపోయినా, ఇంగ్లీషు వాళ్ళకు అర్థం కావాలి. ఈ బాబులు దేశంలో భారతీయులంతా ఒకరికొకరు అర్థం కావాలంటే ఇంగ్లీషే మంచిదనే నిర్ణయాని కొచ్చారు. బాషాప్రయుక్త రాష్ట్రాలన్నీ ప్రత్యేక దేశాలుగా అంటే మొగలులు, బ్రిటీష్ వాళ్ళు రాకముందున్నట్లుగా ఉంటే ఎవరి భాషకు వాళ్ళు పట్టం గట్టేవాళ్ళే. ఇప్పుడది సాధ్యంకాదు కాబట్టే మన భాషలకు ఇంగ్లీషు సారథ్యం వహిస్తోంది. తెలుగు భాషకు మూలపురుషులు ఎవరు? యానాదులు. తెలుగుభాషను నిత్యమూ వాడుతూ బ్రతికిస్తున్నది ఎవరూ? వివిధ కులవృత్తుల్లో ఉన్న శ్రామికులు, గ్రామీణులు. అరవైవేలు కాదు దాదాపు 3 లక్షల పదాలు వీళ్ళంతా కలిసి వాడుతున్నారు. వీళ్ళందరూ వాడుతున్న పదాలలో చాలా వరకూ వివిధ పదకోశాల్లోకి ఎక్కాయి. ఇంకా రక్షించుకోవాల్సిన పదజాలం ఎంతోఉంది. మాటకు ప్రాణము వాడుక. వాడుక ఎప్పుడు జరుగుతుంది? మన పంచాయితీలు, న్యాయ స్థానాలు, అసెంబ్లీ అన్నీ తెలుగులో నడిచి నపుడు. కనీసం మన పిల్లలకు ప్రాథంమిక విద్య అయినా తెలుగులో అందించినప్పుడు. ప్రైవేట్ స్కూళ్ళు తెలుగు నేర్పవు. మార్కుల కోసం కళాశాల విద్యార్థులు సంస్కృతం రెండోభాషగా తీసుకుంటున్నారు. సంస్కృత పరీక్షలో జవాబులు తెలుగు, ఇంగ్లీషు లిపుల్లో దేంట్లోనైనా రాయొచ్చట. మార్కులు బాగా వేస్తారట. హిందీ పరీక్షకైతే 20 మార్కులు తెచ్చుకున్నా పాస్ చేస్తున్నారు. మరి ఈ రకం రాయితీలు, ప్రోత్సాహకాలు మన తెలుగు భాషకే ఇవ్వవచ్చుగదా? కర్నాటకలో కన్నడ మాతృభాషకాని వాళ్ళైనా సరే కన్నడాన్ని మూడో భాషగానైనా

**ఈ తెలంగాణా తల్లికి ఏమి ఇంగ్లీషొచ్చు? అయినా ఈ తెలుగు నేల తల్లులు ఎన్నో వందల ఏళ్ళనుండి మొక్కల పేర్లు, విత్తనాల పేర్లు మక్కువగా గుర్తు పెట్టుకొని వ్యవసాయం నడపలేదా? ఇంగ్లీషు, లాటిన్ పదాల కిచ్చిన ప్రాముఖ్యత, ప్రాధాన్యత మన తెలుగు పదాలకు కూడ ఇవ్వలేకపోవటానికి కారణం ఏమిటి? మనం మనకి అర్థం కాకపోయినా, ఇంగ్లీషు వాళ్ళకు అర్థం కావాలి. ఈ బాబులు దేశంలో భారతీయులంతా ఒకరికొకరు అర్థం కావాలంటే ఇంగ్లీషే మంచిదనే నిర్ణయాని కొచ్చారు.**

చదవాల్సిందేనట. మరి మన రాష్ట్రంలో? కర్నాటకలో కన్నడం లేకుండ హైస్కూలు విద్య పూర్తికాదు. పైగా 15శాతం మార్కులు కన్నడానికి ప్రోత్సాహకంగా ఇస్తున్నారు. తమిళనాడులో ఎనిమిదవ తరగతి దాకా తమిళాన్ని ఒక భాషగా నిర్బంధం చేశారు. కోయ, గోండు, కొలామి, ఆదివాసి, ఒరియా, సవర, బంజారా, కొండ, కువి మొదలైన గిరిజనులకు వారి మాతృభాషల్లోనే మన రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ముద్రించి బోధిస్తోంది. ఇదే పని తెలుగు పిల్లలకు కనీసం అయిదో తరగతి వరకు నిర్బంధం చేస్తే బాగుంటుంది. ప్రైవేట్ స్కూళ్ళమీద కర్నాటక, తమిళనాడు ప్రభుత్వాలు ఎలా వ్యవహరిస్తున్నాయో మన ప్రభుత్వం కూడా అలానే వ్యవహరించాలి. భాషను సాహిత్యానికీ కవిత్వానికీ పరిమితం చేస్తే భాష తోపాటు దాన్ని మాతృభాషగా కలిగిన వారుకూడ వెనుకబడిపోతారు.

భాషను ఉపాధితో ముడిపెట్టండి అన్నారు మౌలానా అబుల్ కలాం ఆజాద్. గిడుగురామ్మూర్తి జయంతి ఆగష్టు 29ని తెలుగు భాషా దినోత్సవం గానూ, కాళోజీ జయంతి సెప్టెంబరు 19ని తెలుగు మాండలిక భాషా దినోత్సవం గానూ జరుపుకుంటున్నాము. ఇంటిబాస ఎసుంటిదైనా మందే కదా? ఆదరిచ్చుదాం. ఇంపుగా నేరుద్దాం. ఇంగిలీసు నేర్చుకోటల్లా? అట్టా.

**- సూర్యాషా రహంతుల్లా**

గీటురాయి 31-3-2006

(అంతర్జాలం నుంచి సేకరణ. ఈ వ్యాసం రాసి దశాబ్దం గడిచినా పరిస్థితిలో పెద్దగా మార్పు రాలేదు. తెలంగాణలో ఈ మార్పు ఇప్పుడిప్పుడే మొదలవుతోంది. అది కొనసాగాలని ఆశిద్దాం) ద

DECCAN tv
Voice of Telangana

**Watch On Hathway Network, Channel No.70**

బలమే అధిపతి అయినచోట న్యాయం నౌకరు అవుతుంది.

## అద్భుత నిర్మాణ శైలికి ప్రతీక

# పైగా టూంబ్స్



హైదరాబాద్‌కు చారిత్రకంగా పేరు ప్రఖ్యాతులు అందించిన వారసత్వ కట్టడాల్లో ఇవి కూడా ఉన్నాయి. నిజామ్‌లకు విధేయులుగా ఉండిన పైగా కుటుంబీకుల సమాధులివి. ఉన్నతాధికారులుగా, దాతలుగా, వీరులుగా పైగా కుటుంబీకులు పేరొందారు. హైదరాబాద్ లో ఆర్కిటెక్చర్ అద్భుతాలకు పేరొందిన వాటిలో ఈ సమాధులు కూడా ఉన్నాయి. అక్కడి మొజాయిక్ టైల్స్, హస్తకళానైపుణ్యాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఊహకు అందని రీతిలో ఆనాటి వారు అక్కడ తమ అద్భుతాలను ఆవిష్కరించారు.

హైదరాబాద్‌లో చార్మినార్‌కు 4 కి.మీ. దూరంలో బర్హానా షా సాహెబ్ దర్గాకు చేరువలో ఉన్న పైగా టూంబ్స్ ఉన్నాయి. లైమ్, మోర్టార్‌లతో మార్బుల్స్‌తో వీటిని నిర్మించారు. ఈ సమాధులు సుమారుగా 200 ఏళ్ళ క్రితం నాటివి.

పైగా టూంబ్స్‌ను చూడగానే తొలిచూపులో అక్కడ అంతా పాడుబడినట్లుగా, ఎవరూ పట్టించుకోనట్లుగా, ఎలాంటి విశేషాలు లేనట్లుగా కనిపిస్తుంది. దగ్గరగా వెళ్ళి వాటిని పరిశీలించడం మొదలు పెడితే మాత్రం ఒక అద్భుత ఆర్కిటెక్చర్ ప్రపంచంలోకి వెళ్ళినట్లుగా ఉంటుంది. ఆయా నిర్మాణాలను ఎంతో సున్నితంగా చెక్కారు. అక్కడి మార్బుల్ ఫకేడ్స్ ఆకట్టుకునేలా ఉంటాయి. వీటిలో కొన్ని వరుసలుగా ఉంటే, కొన్ని అందంగా చెక్కిన స్క్రీన్‌లుగా, కానోపీస్‌గా ఉంటాయి.

ఇండో-ఇస్లామిక్ నిర్మాణశైలి ఇక్కడ కనిపిస్తుంది. అసఫ్‌జాహీ, రాజ్‌పుతానా ఆర్కిటెక్చర్ మిశ్రమశైలిలో ఇవి నిర్మితమయ్యాయి. మొఘల్, పర్షియన్, దక్కన్ నిర్మాణ శైలులకు ప్రాతినిథ్యం వహించే కట్టడాలు సైతం ఇక్కడ చూడవచ్చు.

**చరిత్ర**

నిజాంల హయాంలో పైగా కుటుంబాలు ఎంతో శక్తివంతమైనవిగా ఉండినవి. ఈ కుటుంబీకులు ఇస్లాం రెండో ఖలీఫా అయిన హజ్రత్ ఒమర్ బిన్ అల్-ఖతాబ్ వారసత్వానికి చెందిన వారుగా చెబుతారు. వీరు జాగీర్లు 4,000 చ.మైళ్ళకు విస్తరించి ఉండినవి. అప్పట్లో అసఫ్ జాతో కలసి దక్కన్‌కు వచ్చిన అబ్దుల్ ఫతే ఖాన్ తెగ్ జంగ్ పైగా కుటుంబీలకు మూలపురుషుడు. క్రీ.శ.1760 నుంచి 1803 వరకు పాలించిన రెండో నిజాంకు కమాండర్ ఇన్ చీఫ్ అనే అత్యున్నత స్థానంలో ఆయన తన సేవలను అందించారు. ఆయనకు షమ్స్-ఉల్-ఉమ్రా అనే బిరుదు ఉండింది. ఉన్నత కుటుంబీకుల్లో సూర్యుడు అని దానికి అర్థం. వారి గౌరవప్రద కుటుంబ నేపథ్యం, నిజామ్‌లకు అందించిన విలువైన సేవలు, నిజాం వంశీకులతో వివాహ బాంధవ్యాలు లాంటివాటితో నిజాంల తరువాత అంతటి గొప్ప కుటుంబంగా పైగాలకు గుర్తింపు లభించింది. క్రీ.శ. 1797 నుంచి నిజాం రాజులు, పైగా కుటుంబీకుల మధ్య వివాహ అనుబంధాలు మొదలయ్యాయి.

హైదరాబాద్ నగరంలో పైగా కుటుంబీకులు ఎన్నో గొప్ప భవనాలను నిర్మించారు. అస్మాన్ జాహీ ప్యాలెస్, ఖుర్షీద్ జాహీ ప్యాలెస్, వికార్-ఉల్-ఉమ్రాహి ప్యాలెస్ లాంటివెన్నో వీటిలో ఉన్నాయి. ప్రపంచప్రఖ్యాతి గాంచిన ఫలక్‌నుమా ప్యాలెస్ వీరు నిర్మించిందే. దేశంలో అప్పటికి ఉండిన సగటు రాజుల కన్నా కూడా వీరు సంపన్నులని భావిస్తారు. వీరికి సొంత ప్రైవేటు సైన్యం కూడా ఉండేది. వేలాది మంది ఈ సైన్యంలో పని చేసేవారు.

పైగా కుటుంబీకులు గొప్ప కళాపోషకులు. అది వారి సమాధుల నిర్మాణ తీరుతెన్నుల్లోనూ కనిపిస్తుంది. 1786లో అబ్దుల్ ఫతేఖాన్ తెగ్ జంగ్‌ను ఈ ప్రాంతంలో ఖననం చేశారు. నాటి నుంచి ఆ కుటుంబీకుల్లో మరణించిన వారి సమాధులను ఇక్కడ నిర్మించం మొదలుపెట్టారు. అబ్దుల్ ఫతా ఖాన్ షమ్స్ ఉల్ ఉమ్రా I మొదలుకొని షమ్స్ ఉల్ ఉమ్రాv, సర్ అస్మాన్ జా, సర్ ఖుర్షీద్ జా, సర్ వికార్-ఉల్-ఉమ్రా, సుల్తాన్ ఉల్ ముల్క్, లేడీ వికార్ ఉల్ ఉమ్రా, లేడీ

తప్పు లేకపోతే క్షమాపణా లేదు.





ఖుర్షీద్ జా, లేడీ అస్మాన్ జా, మొయినుద్దౌలా, జహీర్ యార్ జంగ్ తదితరుల సమాధులు ఇక్కడ ఉన్నాయి.

సంతోష్‌నగర్‌లో ఒవైసీ హాస్పిటల్‌కు చేరువలో ఉన్న పైగా టూంబ్స్ హైదరాబాద్ నగర ప్రధాన చారిత్రక ఆకర్షణల్లో ఒకటిగా ఉన్నాయి. పైగా టూంబ్స్ ప్రాంతం సుమారుగా 30 నుంచి 40 ఎకరాల స్థలంలో విస్తరించి ఉంది. ప్రధాన సమాధులు మాత్రం రెండు ఎకరాల స్థలంలోనే ఉన్నాయి. నిజాం రాజుల కుమార్తెలను వివాహం చేసుకున్న పైగా కుటుంబీకుల సమాధులు ప్రధానంగా ఈ స్థలంలో ఉన్నాయి. ఈ సమాధులకు చుట్టూ ప్రహరీలు ఉన్నప్పటికీ పై కప్పులు మాత్రం ఉండవు. ఏడో నిజాం కాలం నాటికి, అప్పటికి మరణించిన నిజాం రాజుల సమాధులకు పైకప్పు లేకపోవడంతో అదే సంప్రదాయాన్ని పైగా కుటుంబీకులు పాటించినట్లుగా చెబుతారు. ఈ ప్రహరీలపై అందమైన లతలను చెక్కారు. స్టక్కో వర్క్, జాలీ వర్క్ అప్పటి నిర్మాణశైలిని ప్రతిబింబిస్తాయి.



అందం, హస్తకళానైపుణ్యం చెట్టపట్టాలు వేసుకుంటే ఎలా ఉంటుందన్న దానికి ప్రతీకగా పైగా టూంబ్స్ నిలుస్తాయి. వాటిని చూస్తుంటే ఆనాటి అచ్చెరువొందించే నిర్మాణశైలికి ఎంతో సన్నిహితమై పోయామన్న భావన కలుగుతుంది. టైమ్ మెషిన్ లేకుండానే ఆనాటి కాలంలోకి ప్రవేశించిన అనుభూతి కలుగుతుంది.

ఇక్కడి నిర్మాణాల్లోని డిజైన్లలో ఉన్న ఒక విశిష్టత ఏమిటంటే ఒక చోట ఉన్న డిజైన్ తిరిగి మరోచోట కన్పించదు. ప్రతీది విభిన్నంగా, విశిష్టంగా, విలక్షణంగా ఉంటుంది. తొలినాటి నిర్మాణాలకు నవాబ్ సర్ అస్మాన్ జా బహదూర్, సర్ ఖుర్షీద్ జా, సర్ వికార్ ఉల్ ఉమ్రా మరిన్ని జోడింపులు చేశారు. ఈ తరహా నిర్మాణశైలి ఎంతో ప్రత్యేకమైందని, ప్రపంచంలోనే మరెక్కడా కానరాదని చెబుతారు.

ఇక్కడ ఉన్న టూంబ్స్‌లో ప్రధానంగా చెప్పుకోదగ్గవి అస్మాన్ జా, బేగం ఖుర్షీద్ జా సమాధులు. అత్యధిక సంఖ్యలో సందర్శకులను ఇవి ఆకర్షిస్తుంటాయి. వీటిని మార్బుల్‌తో నిర్మించారు. సీజన్‌ను బట్టి రంగు మారే రాళ్ళతో వీటిని అలంకరించినట్లుగా చెబుతారు. సమాధుల చుట్టూరా ఉండే గోడలపై లతలు, రేఖాగణిత చిత్రాలు ఉంటాయి.

ప్రతీది విభిన్నంగా పండ్లు, పూలు, డ్రమ్స్, పాములు లాంటివాటితో అలంకృతమై ఉంటాయి. ఈ సమాధులన్నీ చూసేందుకు ఒకేలా కనిపించినా, ప్రతీ దాంట్లోనూ ఒక విభిన్నత దాగి ఉంటుంది. అదేమిటో కనుగొనడం కూడా ఆసక్తిదాయకంగానే ఉంటుంది.

పైగా టూంబ్స్ ప్రధాన భాగంలో మొత్తం 27 సమాధులున్నాయి. పైగా టూంబ్స్ ఆవరణకు వెలుపల సందర్శకులకు స్వాగతం పలుకుతున్నట్లుగా రెండంతస్తుల నిర్మాణాలున్నాయి.

-యం.వేదకుమార్

మొబైల్: 98480 44713

మెయిల్: vedakumar52@gmail.com

ద

పశుసంపద వున్నచోట ధనం వుంటుంది.




## అదనపు పింఛను ఇవ్వాలి

ఏడు పదుల వయసు దాటిన పింఛ నుదార్లకు ప్రస్తుతం ఇస్తున్న దానితో పాటు అదనపు పింఛను మంజూరు చేయాలని ముఖ్య మంత్రి కేసీఆర్‌ను తెలంగాణ వి శ్రాంత ఉద్యోగుల సంఘం సహాధ్యక్షుడు పి.ఎస్.జి.కృష్ణశర్మ కోరారు. 20 ఏళ్ల కిం దట పదవీవిరమణ చే సిన అధికారులు.. ఇటీవల పదవీవిరమణ చేసిన వారితో పోలిస్తే తక్కువ పింఛను పొందుతున్నారన్నారు. ఈ వ్యత్యాసాన్ని తొలగించి సీనియర్లకు న్యా యం చేసేందుకు పదో వేతన సవరణ సంఘం 70 ఏళ్లు నిండిన వారికి అదనపు పింఛను ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిం చాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ సహా అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్య కార్డులు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 'ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం'

గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఏ ర్పాటు చేయాలని పలు ఆదివాసీ, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. కొమురం భీమ్ పేరుతో ఉట్నూర్‌లో ఏర్పాటుచేస్తామని, ఆదిలాబాద్ జిల్లాను ప్రత్యేక దృష్టితో చూస్తామని 2014లో ముఖ్య మంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని ఆయా సంఘాల నేతలు ఆచార్య జయధీర్ తిరు మల్‌రావు,ఆత్రం భుజంగరావు (హెచ్ఆర్ఎఫ్), రుద్ర శంకర్ (కొము రం భీమ్ స్మారక సమితి), బొంత ఆశారెడ్డి (ఉట్నూర్ సర్పంచి), కనక వెంకటేశ్వరరావు (ఆదివాసీ ఐకాస), రవిచంద్ర (విరసం), వెడ్మ బొజ్జు (గిరిజన విశ్వవిద్యాలయం సాధన కమిటీ కన్వీనర్), నలమాస కృష్ణ (టీపీఎఫ్) గుర్తుచేశారు. చదువుల తల్లి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నా విశ్వవిద్యాలయం మాత్రం లేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని ఏ జిల్లాలో లేని విధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఎనిమిది ఆదివాసీ తెగలు ఉన్నాయని, వారి ప్రయోజనాలను దృష్టి లో ఉంచుకుని గిరిజన విశ్వవిద్యాలయం ఆ జిల్లా లోనే ఏర్పాటు చేయాలని కోరారు.

### సాగుతో 'ఉపాధి' అనుసంధానం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ప థకంలో గత కొంత కాలం నుంచి పెం డింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి, పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని వ్యవసాయ కార్మిక సం ఘం (వ్యకాస) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సుందరయ్య కళా నిలయంలో సంఘం రాష్ట్ర కమిటీ ఆ ధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్స్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను వేసవి ముగిసే వరకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల్లోపు చేపట్టాల న్నారు.

## ముస్లిం బోర్డును సవరించొద్దు

ముస్లిం పర్సనల్ లా బోర్డును సవ రించే ప్రయత్నాలను విరమించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ అస్మా జీ రా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డు వల్ల ముస్లిం మహిళలకు నష్టం జరుగుతోందన్న సాకుతో ఇ స్లాం ఆచారాలను, సంప్రదాయాలను దూరం చేసేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. ఈ బోర్డు పట్ల ముస్లిం మహి ళలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ముస్లిం పర్సనల్ లా బోర్డును సవరించాలనుకునే ప్రయత్నాలు మానుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జమీల్, హాష్మీ, షమీం, ఫాతీమా, అక్తర్, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

తెలంగాణా న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణా న్యాయవాదుల ఐకాస ఛైర్మన్ ఎం.రాజేందర్ రెడ్డి ప్రభు త్వాన్ని కోరారు. ఈ మేరకు బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో న్యా యవాదుల హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రం - న్యాయవాదుల సంక్షేమం అంశంపై చర్చాగోష్ఠిని నిర్వహించారు. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన న్యాయవాదులకు పక్కాఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. మాణిక్‌ప్రభు, రంగారావు, కే. శ్రీనివాస్, తిరుమల్‌రావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మందుల కుల సంఘాన్ని ఎస్టీలో చేర్చాలి

తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల మందుల కులసంఘాన్ని బీసీ ఏ గ్రూప్-38 నుంచి ఎస్టీలో చేర్చాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మందుల గోపాల్ విముక్త సంచార జాతుల కమిషన్ కార్యదర్శి హెచ్‌కె.దాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంఘాన్ని 1962లో వెన్నెగంటి రాఘవయ్య కమిషన్ ఎస్టీ జా బితాలో చేర్చాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయగా 1971లో బీసీ ఎ గ్రూప్38లో అనంతరామన్ కమిషన్ చేర్చిన విషయాన్ని వివరిం చారు. 1984లో నక్కల కులాన్ని ఎస్టీలో చేర్చే సమయంలోనే మందుల కులాన్ని కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరగా అని వార్య కారణాలతో 2013లో చేర్చరాదంటూ అభ్యంతరం తెలిపారని పేర్కొన్నారు. ఏప్రిల్ 5న నగరానికి విచ్చేసిన జాతీయ విముక్త సంచార జాతుల కమిషన్ కార్యదర్శి హెచ్‌కెదాస్, సభ్యులు శ్రవణ్‌సింగ్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్‌తో కూడిన బృందం కలిసి ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరింది.

మనసుంటే మార్గం వుంటుంది.

## కరువుపై ఢిల్లీకి అఖిలపక్షం

రాష్ట్రంలో కరువు నివారణ, నీటి ఎద్దడి, పశుగ్రాసం కొరత, ప్రభుత్వ సహాయక చర్యల గురించి చర్చించేందుకు అఖిలపక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈ సంవత్సరం వర్షాలు లేక, పంటలు పండక ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తాగునీరు లేక, పశుగ్రాసం లేక రైతులు పశువులను కబేళాలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు రావడం దురదృష్టకరమన్నారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.10వేల పరిహారం చెల్లించాలని కోరారు. గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన తగు పనులు చేపట్టాలని, ఇతర రాష్ట్రాల నుంచి పశుగ్రాసం, దాణా తెప్పించి సబ్సిడీపై రైతులకు అందజేయాలని కోరారు.

## ఓయూను ఆదుకోవాలి

నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ఓయూను తక్షణమే ఆదుకోవాలని పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్సిటీలను ఆదుకోవాలని కోరుతూ ఓయూ టీచర్స్ అసోసియేషన్, ఓయూ ఎన్‌జీఓ అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి బహిరంగ లేఖ విడుదల చేశారు. ఓయూ ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఉద్యోగుల వేతనాలు ఇవ్వడం కూడా కష్టంగా మారిందన్నారు. ఉద్యోగుల వేతనాలు పెరిగినప్పటికీ బ్లాక్‌గ్రాంట్లు మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది కేటాయించిన బ్లాక్‌గ్రాంట్లనే ఈ ఏడాది కూడా కేటాయించారని పేర్కొన్నారు. తక్షణమే బ్లాక్‌గ్రాంటును పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్సిటీ శత వసంతాలు పూర్తి చేసుకోనున్న సందర్భంగా వేడుకలకు ప్రత్యేకించి నిధులు కేటాయించాలని కోరారు. వర్సిటీలో ఎన్నో సమస్యలు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వీటిపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అధ్యాపకులు బట్టు సత్యనారాయణ, మనోహర్, లక్ష్మీకాంత్‌రాథోడ్, జ్ఞానేశ్వర్, సత్య నారాయణరెడ్డి, శంకర్, రామకృష్ణ, శంకరయ్య, వినోద్‌కుమార్, ఖాదిర్‌ఖాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకంలో సెంట్రింగ్ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ, ఛైర్మన్ బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చాంద్ పాషా, సలహాదారులు మల్లేష్ వంశీ రాజ్, చిన్నారావు తమ డిమాండ్లను వివరించారు. దీక్షలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు యాదగిరి, కే. ఎం.కృష్ణ, సాయిబాబా, కార్మికులు ప్రవీణ్, కె.రాములు, కృష్ణ, రమేస్, సుధాకర్, పోచయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

## జీవో 45ను రద్దు చేయాలి: వెటర్నరీ విద్యార్థులు

రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు విద్యార్థుల నిరసనలతో అట్టుడికిపోతున్నాయి. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకాల్లో బీఎస్సీ అగ్రికల్చర్, డిప్లొమా చేసిన వారికే అవకాశమివ్వాలని, బీఎస్సీ కమర్షియల్ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ (సీఏబీఎం), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ చేసినవారికి అవకాశమివ్వవద్దని వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిరసన చేపట్టారు. వెటర్నరీ ఆఫీసర్ల నియామకాలను డిపార్ట్‌మెంట్ సెలక్షన్ ద్వారా మాత్రమే భర్తీ చేయాలని టీఎస్ పీఎస్సీ విడుదల చేసిన జీవో నవంబర్ 45ను విరమించుకోవాలని కోరుతూ వెటర్నరీ కళాశాల విద్యార్థులు రాస్తారోకోకు దిగారు. దీంతో రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ, వెటర్నరీ వర్సిటీల క్యాంపస్‌లలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ వెటర్నరీ స్టూడెంట్ అసోసియేషన్ (టీవీఎస్ఏ) అధ్యక్షుడు డాక్టర్ కాటం శ్రీధర్, డాక్టర్ బి.అనిల్‌రెడ్డి, డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెటర్నరీ ఆఫీసర్లు, అసిస్టెంట్ల నియామకాలను డిపార్ట్ మెంటల్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) ద్వారానే నియమించాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ ఆందోళనను కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకాల్లో బీఎస్సీ అగ్రికల్చర్, డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ పూర్తిచేసిన వారికే అవకాశం కల్పించాలని, అలాకాకుండా ఎంపీసీ స్ట్రీమ్‌లోని సీఏబీఎం, అగ్రి ఇంజనీరింగ్ చదివిన వారికి అవకాశాలు ఇస్తే ఊరుకునేది లేదని విద్యార్థి నాయకులు స్పష్టం చేశారు.

## 54 శాతం పెరిగిన మరణ శిక్షల అమలు: ఆమ్నెస్టీ

2015లో ప్రపంచ వ్యాప్తంగా అమలైన మరణ శిక్షల సంఖ్య 54 శాతం మేర పెరిగినట్లు మానవహక్కుల సంస్థ ఆమ్నెస్టీ పేర్కొంది. ఈ శిక్షల్లో 90 శాతం వరకు ఏవలం మూడు దేశాల్లోనే అమలయ్యాయని ఇందులో పాక్ కూడా ఒకటని బుధవారం ఆమ్నెస్టీ ప్రకటించింది. 2015లో అమలైన మరణశిక్షలకు సంబంధించి చైనా, ఇరాన్, పాకిస్థాన్, సైదీ అరేబియా, అమెరికా మొదటి అయిదు స్థానాల్లో ఉన్నాయి.

చెడు వున్నచోటికి పగ వస్తుంది.

## పాత పద్ధతిలోనే వెటర్నరీ పోస్టులు భర్తీ చేయాలి

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను పాత పద్ధతిలో (డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ ద్వారా)నే చేయాలని తెలంగాణ పశువైద్య విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 45 ప్రకారం టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామక ప్రక్రియ చేపట్టవద్దని వారు విజ్ఞప్తి చేశారు. దినపత్రికల్లో ప్రచురితమైన అడ్డదారిలో పోస్టుల కోసమేనా? వార్తల్లో వాస్తవం లేదని తెలంగాణ వెటర్నరీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు కాటం శ్రీధర్, సంఘం నాయకులు కే తిరుపతిగౌడ్, బీ అనిల్‌రెడ్డి, కే శ్రీకాంత్ తెలిపారు. మొత్తం పోస్టులు 276 ఉండగా అర్హులైన అభ్యర్థులు 176 మంది మాత్రమే ఉన్నారని, అభ్యర్థుల కంటే పోస్టులు ఎక్కువగా ఉన్నందున అక్రమాలకు అవకాశం లేదని వారు పేర్కొన్నారు. భారత పశువైద్య మండలి(వీసీఐ) తమకు డాక్టర్ పట్టాలు ఇచ్చిందని, ఉద్యోగాలకు పూర్తి అర్హతలు ఉన్నందున మళ్లీ టీఎస్ పీఎస్సీ ద్వారా పరీక్షించాల్సిన అవసరంలేదని అన్నారు. టీఎస్ పీఎస్సీ ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను ఏవిధంగా పరీక్షిస్తారని ప్రశ్నించారు. వీసీఐ ద్వారా వెటర్నరీ ప్రాక్టీషనర్స్‌గా గుర్తింపు లభించిన వెటర్నరీ డాక్టర్లకు మళ్లీ పరీక్ష నిర్వహించాల్సిన అవసరం లేదు అని వారు పేర్కొన్నారు.

## ఆర్టీసీలోనూ ఆ జీవో కావాలి: ఎన్ఎంయూ

ప్రభుత్వ ఉద్యోగులు మరణించిన సందర్భంలో అంత్యక్రియలకు రూ.10వేల నంచి 20వేలకు పెంచిన విధానాన్ని ఆర్టీసీలోనూ వర్తింప చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. పదో వేతన కమిటీ సిఫార్సుల మేరకు తెలంగాణ ప్రభుత్వం అంత్యక్రియల ఖర్చును రూ.20వేలకు పెంచుతూ జీవో విడుదల చేసిందని యూనియన్ నేతలు చెన్నారెడ్డి, కమల్‌రెడ్డి పేర్కొన్నారు.

## పునరావాసం కల్పించండి

నాగార్జునసాగర్ టేల్‌పాండ్ ప్రాజెక్టు ప్రారంభిస్తే తమ గ్రామాలు ముంపునకు గురవుతాయని, తమకు పరిహారం, పునరావాసం కల్పించాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరు ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఈ వ్యాజ్యాలను నల్గొండ జిల్లా, దామరచర్ల మండలంలోని చిట్యా, నడిగడ్డ గ్రామాల రైతులు దాఖలు చేశారు. పిటిషన్లలో ఏపీ, తెలంగాణ రెవెన్యూ శాఖల ముఖ్య కార్యదర్శులు, గుంటూరు జిల్లా కలెక్టర్, నీటిపారుదలశాఖ అధికారులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రాజెక్టు ప్రారంభిస్తే మత గ్రామాలు ముంపునకు గురవుతాయన్నారు. సాగర్ టేల్‌పాండ్ ప్రాజెక్టు వల్ల ఇళ్లు కోల్పోతున్న తమకు తగిన పరిహారం, పునరా వాసం కల్పించాలంటూ ప్రభుత్వాలను ఆదేశించాలని, అంతవరకు ఈ ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయవద్దని ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్‌లో అభ్యర్థించారు.

## పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు వద్దు

దేశంలోని పొగాకు ఉత్పత్తులపై 85 శాతం మేర ఛాయచిత్ర హెచ్చరికలు ఉండాలన్న ఆలోచనను ఉపసంహరించుకోవాలని పాన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రంగరాజు శంకర్‌రావు డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలావుద్దీన్ దక్కనితో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో సుమారు 1.5 లక్షల మంది ట్రేడర్లు, రిటైలర్లు, పాన్‌షాప్ నిర్వాహకులు ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల తమ జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ద

www.oxfordgrammarschool.com

OXFORD - THE FOUNDATI



N

EVERY CHILD NEEDS.

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్

అడ్మిషన్లు ప్రారంభం

At Oxford Grammar School, the academic perspective is distinctly future-focused. It aims at building a child's confidence beyond classrooms, by taking them through life itself. Now CBSE is also available at Oxford raising the bar on learning standards. Enroll your child at Oxford and see him/her flourish.

ogs now also offers CBSE

ADMISSIONS ARE IN PROGRESS

2016-17

Oxford Grammar School

Street No.12, Himayatnagar. Ph: 99590 20512

ఇద్దరు ఆడితే ఒకరు ఓడిపోవాల్సిందే.

## తెలంగాణ సమగ్ర చరిత్ర రావాలి

తెలంగాణ సమగ్ర చరిత్ర పుస్తకాల రూపంలో రావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రమణాచారి అన్నారు. నగర కేంద్ర గ్రంథాలయంలో హైదరాబాద్ సంస్థానం ఎనిమిదో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా పనిచేసిన మీర్ లాయక్ అలీ రచించిన హైదరాబాద్ ట్రాజడీ పుస్తకాన్ని ప్రముఖ రచయిత ఏనుగు నర్సింహారెడ్డి హైదరాబాద్ విషాదం పేరిట తెలుగులో అనువదించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయినప్పుడు మీర్ లాయక్ అలీ ప్రత్యక్ష సాక్షిగా నిలిచారన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ భారత్‌లో విలీనం కాకుండా ఉన్నట్టయితే తెలంగాణ చరిత్ర వేరేగా ఉండేదన్నారు. ప్రముఖ రచయిత నందిని సిద్ధారెడ్డి, నమస్తే తెలంగాణ సంపాదకులు కట్టా శేఖర్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'కొన్ని నక్షత్రాలు కాసిన్ని కన్నీళ్లు' పుస్తకావిష్కరణ

ప్రముఖ రచయిత్రి విమల రచించిన 'కొన్ని నక్షత్రాలు కాసిన్ని కన్నీళ్లు' కథల పుస్తకాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. విరసం నేత వరవరరావు మాట్లాడుతూ విమల రచనల్లో ఆమె హృదయం ఆవిష్కరించబడిందన్నారు. ప్రముఖ రచయిత్రి కాత్యాయని మాట్లాడుతూ విమల కవిత్వానికి, కథలకు పోటీ పెట్టాల్సిన అవసరమేమీ లేదన్నారు. శివసాగర్ కవిత్వం తర్వాత మళ్లీ అంతగా తనను కల్లోల పరిచిన కవిత్వం విమలదని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవులు వాసిరెడ్డి నవీన్, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, సుధాకిరణ్, చినుకు రాజగోపాల్, రామారావు పాల్గొన్నారు.

## 'సలీం రచనల్లో మానవీయ విలువలు'

సమాజంలో ప్రజాసమస్యలను తనవిగా చేసుకొని ఉత్తమ నవలలు అందించిన సలీం రచనలు మానవీయ విలువకు ప్రతిరూపాలని నవ్య వారపత్రిక సంపాదకులు జగన్నాథశర్మ అన్నారు. శ్రీ మానస ఆర్ట్స్ థియేర్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత విహారి రచించిన దీపిక గ్రంథావిష్కరణ సభను నారాయణగూడలోని తాజ్‌మహల్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సభకు జగన్నాథశర్మ అధ్యక్షత వహించి గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సలీం రచించిన ఏడు నవలల విశ్లేషణగా రూపొందించబడిన దీపిక గ్రంథంలో మానవతా దృక్పథాన్ని, మనో సంఘర్షణలను హృద్యంగా ఆవిష్కరించారన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సాహితీవేత్తలు వి.రాజారామ్మోహన్‌రావు, డాక్టర్ కె.బి.లక్ష్మి మాట్లాడుతూ వాస్తవికతను ఆకట్టుకునేలా పదకల్పన చేస్తూ నిశిత పరిశోధనాశైలిని ప్రతిబింబిస్తూ ప్రతి మనిషిని ఆలో చింపజేసే విధంగా పుస్తక రచన ఉందన్నారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సలీం, గ్రంథకర్త విహారి, మానస సంస్థ కార్యదర్శి రఘుశ్రీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిజాలకెప్పుడూ గుర్తింపు

### 'తెలంగాణ సంస్కృతి-కళలు' పుస్తకావిష్కరణ

తెలంగాణ ఉద్యమ చరిత్రకు సంబంధించి ఇటీవల అనేక పుస్తకాలు వస్తున్నా, నిజమైన చరిత్రను అందించగలిగినప్పుడే అవి చరి తాత్మకం అవుతాయని రాజ్యసభ సభ్యుడు కే.కేశవ రావు అన్నారు. రచయిత జూలూరి గౌరీశంకర్, పెన్నా శివరామకృష్ణ సంపాదకత్వంలో 33 మంది రచయితల సంకలనం 'తెలంగాణ సంస్కృతి-కళలు' పుస్తకాన్ని ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ

**జూన్ నెలలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం నిర్వహిస్తున్న గ్లోబల్ తెలంగాణ కన్వెన్షన్ 2016 సభలకి హాజరు కావాల్సిందిగా మంత్రి కె. తారక రామారావును టిడియఫ్ ప్రతినిధి బృందం మంత్రి నివాసంలో కలిసి ఆహ్వానాన్ని అందించింది. టిడిఎఫ్ అధ్యక్షులు కలవాల విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సభ్యులు మంత్రిని కలిశారు.**



సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిపై 33 మంది సాహితీవేత్తలు రచనలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ పుస్తకం తెలంగాణాకే ప్రాణమని తెలంగాణ భాష మొదలుకొని పండుగలు, జానపద సాహిత్యం, సంప్రదాయ సాహిత్యం, నటరాజ రామకృష్ణ పేరణి నృత్యం నుంచి పీర్లపండగ వరకు పొందుపరిచారన్నారు. ప్రెస్ అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఉద్యమంలో సంస్కృతి, కళలు ముఖ్య భూమిక పోషించాయన్నారు. కోస్తాంధ్ర, తెలంగాణ రెండు తెలుగు ప్రాంతాల్లో భిన్నమైన సంస్కృతి ఉందని, తెలంగాణ చరిత్ర గురించి ఎవరూ చెప్పరని ఇది ఒక చీకటి చరిత్ర అని మాట్లాడతారని, ఇక్కడ జరిగిన ఉద్యమాలు ఇంకెక్కడా జరగలేదన్నారు. ముఖ్యమంత్రి పీఆర్ఓ జ్వాలా నర్సింహ రావు మాట్లాడుతూ తెలంగాణ మెడికల్, ఇంజనీరింగ్ చరిత్రలు వెలికి తీసి పుస్తకంగా అచ్చువేయాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మన్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎంత గొప్పదో ఈ పుస్తకం తెలియజేస్తుందన్నారు. రచయిత జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ ఈ పుస్తకం పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారికి, ప్రయోగాలు చేసేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉం టుందన్నారు. వెంకటేశ్వర్లు (తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ) మాట్లాడుతూ 33 మంది ప్రముఖులు రాసిన వ్యాసాలను తమ తల్లి తూకుంట్ల లలితమ్మకు అంకితమివ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్‌రెడ్డి, శివ రామకృష్ణ, రామానంద తీర్థ డైరెక్టర్ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీయదనాన్ని పంచిన కవి సమ్మేళనం

దాదాపు 50మంది తలపండిన, యువ కవులు నిర్వహించిన కవి సమ్మేళనం మాతృభాషలోని తీయదనంతో పాటు తెలంగాణ యాసలోని భావార్థాన్ని ఆవిష్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ దుర్ముఖి ఉగాది వేడుకల్లో భాగంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు.

'ప్రభాకరుని ప్రతి కిరణం కొత్తదే..
గంగానది ప్రతి కెరటం కొత్తదే..
పేరుమార్చి ప్రతి ఏటా వచ్చినా ఉగాది..!

నీ ప్రతి క్షణం కొత్తదే... అని ఉగాది విశిష్టతను చాటుతూనే.. పాలు పప్పులను కల్తీ చేసినాం.. నూనెలు తేనెలు కల్తీ చేసినాం. నెయ్యాన్నే కాదూ.. తినే బియ్యాన్ని.. దేన్నీ వదలక కల్తీ చేసినాం..' అంటూ సమకాలీన పరిస్థితులను కళ్లకు కడుతూ... ప్రముఖ కవి తిరుమల శ్రీనివాసాచార్య గానం చేసిన కవిత ఆద్యంతం ఆకట్టుకుంది.

దేవరాజు మహారాజ్ అచ్చ తెలంగాణ యాసలో నవ్వుల పువ్వులు పూయించారు. రావికంటి వసునందన్ అధ్యక్షతన జరిగిన తొలి కవి సమ్మేళనంలో అమ్మంగి వేణుగోపాల్, అన్వర్, దెంచనాల శ్రీనివాస్, బాణాల శ్రీనివాసరావు, షాజహాన, డా. జ్యోత్స్నప్రభ, హిమజ, మాస్టార్జీ కవితా గానంలో పాల్గొన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు హరికృష్ణ పర్యవేక్షించారు. ద

# పాలమూరు సాహితి అవార్డుకు కవితా సంపుటాల ఆహ్వానం

తెలుగు సాహిత్యంలో ఉత్తమ వచన కవితా రచనలు చేస్తున్న కవులకు ఏటా పాలమూరు సాహితి అవార్డులను ప్రదానం చేస్తున్న సంగతి సాహితీప్రియులకు తెలిసిందే. తొలి సారిగా 2010 సంవత్సరానికి గాను డాక్టర్ రాధేయ రచించిన 'మగ్గం బతుకు'కు, 2011 సంవత్సరానికి డా॥ కాసుల లింగా రెడ్డి రచించిన 'ఎన్నాద్రి'కు, 2012 సంత్సరానికి డా॥ పెన్నా శివరామకృష్ణ రచించిన 'దీపఖడ్గం'కు పాలమూరు సాహితీ అవార్డులను ప్రదానం చేశారు. అలాగే 2013, 2014, 2015 సంవత్సరాలకు గాను పాలమూరు సాహితీ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ పురస్కారాల కోసం 2013 నుండి 2015 వరకు ముద్రితమైన వచన కవితాసంపుటాలను మూడేసి ప్రతులను పంపించాల్సిందిగా పాలమూరు సాహితి అవార్డు వ్యవస్థాపకులు డా॥భీంపల్లిశ్రీకాంత్ తెలిపారు. కవులు తమ ప్రతులను డా॥భీంపల్లి శ్రీకాంత్, ఇ.నం.8-5-38,టీచర్స్ కాలనీ, మహబూబ్‌నగర్ -509001కు మే 31 లోపు పంపాలి.

బహుమతి పొందిన ఉత్తమ కవితా సంపుటికి రూ. 3,116 నగదు బహుమతులతో పాటు జ్ఞాపికను అందజేస్తారు. మిగతా వివరాలకు 9032844017, 9848667875 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరు.







మనసులో వున్నది మాటలో వస్తుంది.

# గోదారమ్మ

అమ్మా చూడమ్మ బయలెల్లినాదో– గోదారమ్మ
గంగమ్మ తల్లై బయలెల్లినాదో – గోదారమ్మ
॥అమ్మా॥

అదిగదిగో అటుచూడు బయలెల్లినాదో
అలలల్లె అందెల్ల చప్పుల్లతోటి
గలగల గజ్జెల్ల మోతల్లతోటి
ఆదిలాబాద్‌కొచ్చి అడుగేసినాదో
పరుగుపరుగున వచ్చి
పల్లెల్నితాకి – గోదారమ్మ
తెలంగాణను జూసి
తల్లడిల్లిందో – గోదారమ్మ
॥అమ్మా॥

చిటపట చినుకుకు సెలయేరుఅయ్యి
జలజల జల్లుకు జలపాతమైయ్యి
ఆ పల్లె ఈ పల్లె మా పల్లె రేపల్లె
పల్లెపల్లెలన్ని కండ్లార జూసింది
పల్లెల్లో మొలిసిన పల్లేర్లు
జూసి – గోదారమ్మ




ఎడారి ఈ బతుకెవ్వలు
కారణమంది – గోదారమ్మ
॥అమ్మా॥

ఏమి చెయ్యలేక ఏడ్వసాగింది
ఎక్కిఎక్కి తల్లీ ఏడ్వసాగింది
ఎనకకు మల్లొక్కసారి జూసింది
మల్లీ జన్మ ఉంటే తిరిగొస్తనన్నది
తెలంగాణకు నేను
తల్లైతనంది – గోదారమ్మ
తనివితీరా నేల
తడిపేస్తనన్నది – గోదారమ్మ
॥అమ్మా॥

ఆదిలాబాద్ జిల్లా అగ్గైయ్యి లేసి
కరీమనగర్ జిల్లా కత్తైయ్యి మెరిసి
ఖమ్మం, వరంగల్లు కట్టుగ నడిసి
నల్లగొండను పోరుజెండెత్తమంది
తెలంగాణ ప్రజల తెగువ
జూపమంది – గోదారమ్మ
హోరు కెరటాలై పోరు
జెయ్యమంది – గోదారమ్మ
॥అమ్మా॥

–కొమెర వెంకన్న

# పూలింగ్ పోటీ

పనామా పత్రంలోని
పరమ రహస్యం వెల్లడైంది
ప్రపంచం విస్తుపోయింది.
చిలుక దేహంలో దాగిన
మాయలఫకీరు ప్రాణంలా
సప్త సముద్రాలకావల
అంచనాలకు అందక
ఇంతకాలం గోప్యంగా దాగిన
నల్ల కుబేరుల గుట్టు రట్టయ్యింది
ఒకరో ఇద్దరో కాదు
ఏకంగా ఐదువందల మంది
భారీ సంఖ్యలో భారతీయులేనంట
అక్రమార్జనపు నల్ల ధనాన్నంతా
విదేశీ బ్యాంకులకు
చాటుగా తరలించడమేనంట
అందరూ గుమ్మడికాయ దొంగలే
సాంఘిక జీవనంలో
ప్రఖ్యాతి గాంచిన ప్రముఖులే
వృత్తులు అంతస్తులు వేరైనా
అందరి ప్రవృత్తి ఒక్కటేనంట
ఎనలేని భోగ విలాసాల్లో మునిగి తేలుతూ
ఆనందపు లోకాల్లో విహరించే పెద్దలేనంట..
మళ్ళీ పాలకుల్లో
హడావుడి మొదలయ్యింది
అక్రమార్కులను వదిలేది లేదంటూ
అలవాటైన భావజాలంతో
ప్రగల్భాల ప్రకటనల
పోటీ హోరెత్తుతోంది
పూలింగ్ టెక్నాలజీలో ఆరితేరి
మాటల్ని సుందర శిల్పాలుగా చెక్కి
ప్రజల్ని మభ్య పెట్టడంలో
గొప్ప నైపుణ్యం, ప్రతిభ
అపార అనుభవం కలిగిన నేతలకు
చిలుక రహస్యం తెలుసు

–డా॥ సమ్మన్న ఈటెల
ఫోన్: 9885238654

## పాఠకులకు గమనిక

గత మూడేళ్ళుగా దక్కన్‌ల్యాండ్ మాస పత్రికను ఎన్నో కష్టనష్టాలకోర్చి తీసుకు వస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ఉద్యమకాలంలో సామాజిక, సాహిత్య పత్రికగా ముందు నిలిచిన దక్కన్ ల్యాండ్ తెలంగాణ పునర్‌నిర్మాణంలోనూ తన వంతు కీలకపాత్రను పోషించనుంది. ఈ క్రమంలో పాఠకుల నుంచి సహకారాన్ని కోరుతున్నాం.

● పత్రికకు పాఠకులే ప్రాణం. పాఠకులంతా తమ చందాలను పునరుద్ధరించుకోవడంతో పాటుగా కొత్త చందాదారులను చేర్పించాల్సిందిగా కోరుతున్నాం.

● పత్రిక వెల ఈ మాసం నుంచి రూ. 20కి పెంచాం. ఈ విషయాన్ని గుర్తించాల్సిందిగా కోరుతున్నాం.

– ఎడిటర్

సందేహంగా వున్నప్పుడు ఏమీ చెయ్యొద్దు.

# సమాజం కోసమే సాహిత్యం

సాహిత్యం కేవలం మానసిక ఆనందం కోసం కాదని సమాజం కోసమని దూరదర్శన్ మాజీ ప్రొడ్యూసర్ ఓలేటి పార్వతీశం అన్నారు. శ్రీ దుర్ముఖినామ ఉగాది పండుగను పురస్కరించుకొని ఏప్రిల్ 5న మహబూబ్‌నగర్ లో లుంబిని టెక్నో హైస్కూల్, పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో లుంబిని టెక్నో హైస్కూల్‌లో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవిత్వం సమాజంలోని అన్ని సమస్యలను పట్టి చూపివాటి పరిష్కారం కోసం దారి చూపుతుందన్నారు. రాబోయే ఉగాది అందరికీ సుఖసంతోషాలు ఇవ్వాలని కవి కోకిలలు పలకడం అభినందనీయమన్నారు. సాహిత్యంలో ఎన్ని ఉద్యమాలు వచ్చినా అందులో కవిత్వం అగ్రభాగంలో నిలిచిందన్నారు. ఉగాది పండుగలకు కవి సమ్మేళనాలు నిర్వహించడం తెలుగుజాతి అదృష్టమన్నారు. సభాధ్యక్షులు కె.లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా ఉగాది కవి సమ్మేళనాలను నిర్వహిస్తూ అనేక మంది కొత్త యువకవులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి కమలేకర్ దాగోజిరావు, ప్రముఖ నటులు దుప్పల్లి శ్రీరాములును ఉగాది పురస్కారాలతో సన్మానించారు.

ఈ సమావేశంలో విశిష్ట అతిథులు వి.మనోహర్‌రెడ్డి, బుర్రి వెంకట్రామారెడ్డి, ఆత్మీయ అతిథులు జలజం సత్యనారాయణ, డాక్టర్ శివార్చక విజయకుమార్, వేణుగోపాల్‌గౌడ్, జి.సంయుక్తరాయ్ తదితరులు మాట్లాడారు. పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో జిల్లా నుంచి 55 మంది కవులు పాల్గొని ఉగాది పండుగను ఆహ్వానిస్తూ కవితాగానం చేశారు.

-దక్కన్ న్యూస్

# విద్యుదాఘాతాల పరిహారానికి ఆన్‌లైన్లో దరఖాస్తులు

విద్యుత్తు బిల్లుల చెల్లింపు, కొత్త విద్యుత్ కనెక్షన్ వంటి సేవలకు కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్లోనే దరఖాస్తు చేసుకునే సౌలభ్యాన్ని ప్రవేశపెట్టిన దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ.. తాజాగా మరో సేవను ఆన్‌లైన్లో అందుబాటులోకి తీసుకొచ్చింది.

విద్యుత్తు పంపిణీ సంస్థ కరెంట్ తీగల మూలంగా ప్రమాదాలకు గురై మరణించి, ప్రమాదాల బారిన పడిన బాధితుల కుటుంబ సభ్యులు.. విద్యుత్తు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఆన్‌లైన్లోనే దరఖాస్తు చేసుకునే ప్రక్రియను డిస్కం అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్ జిల్లాల్లోని పది సర్కిళ్ల పరిధిలో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

వ్యక్తులు, జంతువులు విద్యుదాఘాతాల బారినపడితే పరిహారం కోసం చాలా మంది బాధితులు సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో జాప్యం నివారించేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసే వ్యవస్థను తీసుకు వచ్చింది.

దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ వెబ్‌సైట్లోకి www.tssouthernpower.com వెళ్లి 'ఎలక్ట్రికల్ యాక్సిడెంట్స్ రిపోర్టింగ్' పై క్లిక్ చేసి ప్రమాద వివరాలు దరఖాస్తు ఫారంలో నింపవచ్చు. బాధితుల వివరాలు, ప్రమాదం జరిగిన ప్రాంతం, చిరునామా వివరాలు భర్తీ చేయాలి.

ఎఫ్ఐఆర్, శవపరీక్ష నివేదిక, పంచనామా, మరణ ధ్రువపత్రం, దరఖాస్తుదారు సంతకాన్ని దరఖాస్తుతోపాటు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

### 'ఐ అండ్ పీఆర్' ఎన్జీఓ సంఘం అధ్యక్షురాలిగా ఆకుల వనజ

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఐ అండ్ పీఆర్ యూనిట్ అధ్యక్షురాలిగా ఆకుల వనజ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా కొరుదు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా దర్గా జితేందర్, గోపినేని శ్రీలతను సభ్యులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి టీఎన్జీవో నేతలు రవీందర్‌రెడ్డి, హమీద్ అభినందనలు తెలిపారు. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను రాష్ట్రానికి తెచ్చేందుకు, హెల్త్ కార్డుల అమలుకు కృషి చేస్తామని కొత్త సభ్యులు తెలిపారు.



ట్రీ ప్రొటెక్షన్ కమిటీ కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌లో పర్యటించిన కమిటీ సభ్యులు యం.వేదకుమార్ తదితరులు

చెయ్యతగినదాన్ని బాగా చెయ్యాలి.

# ఎంబిటి అధ్యక్షుడు ఖయ్యూం ఖాన్ కన్నుమూత

ఎంబిటి (మజ్లిస్ బచావో తెహరిక్) పార్టీ అధ్యక్షుడు డా. ఖయ్యూంఖాన్ (53) కన్నుమూశారు. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ, యాఖుత్‌పురా శాసనసభ్యుడు ముంతాజ్ అహ్మద్‌ఖాన్, దక్షిణమండలం డీసీపీ సత్యనారాయణ తదితరులు ఖయ్యూంఖాన్ మృ తదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓ దార్చారు. ఆయన మృతి పార్టీకి, పాతనగరానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి సంతాపం వ్యక్తం చేశారు. ఎం బిటి పార్టీ వ్యవస్థాపకులు అమానుల్లాఖాన్ పెద్ద కుమా రుడే ఖయ్యూంఖాన్. తండ్రి మృతి తర్వాత పార్టీ సారథ్య బాధ్యతలు చూస్తున్నారు.

**వైద్యుడిగా ప్రస్థానం.. రాజకీయాల్లో పోరాటం**

ఎంబిటి అధ్యక్షుడు డాక్టర్ ఖయ్యూం ఖాన్ (54)కు చాంద్రాయణ గుట్ట నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉంది. జమ్ము కశ్మీర్ విశ్వవిద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పట్టా పొందిన ఖయ్యూంఖాన్ కొంతకాలం హఫీజ్ బాబానగర్‌లో వైద్యు నిగా సాధన చేశారు. నామమాత్రపు రుసుము తీసుకుంటూ స్థానికంగా మంచి పేరు తెచ్చుకున్నారు. అనం తరం రాజకీయల్లోకి వచ్చారు. పార్టీ వ్యవస్థాపకుడైన తన తండ్రి అమానుల్లా ఖాన్ మరణానంతరం ఎంబిటి సమ న్వయకర్తగా ఖయ్యూం ఖాన్ కొనసాగారు. 2013 జులై 24 నుంచి పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. 2002 ఎన్నికల్లో తొలిసారిగా నగర మేయర్ పదవికి ఎంబిటి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం ఆసిఫ్‌నగర్ శాసన సభ ఉప ఎన్నికల్లో ఎంబిటి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2004, 2009, 2014 శాసనసభ ఎన్నికల్లో చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం నుంచి ఎంబీటీ అభ్యర్థిగా పోటీచేసి మజ్లిస్‌కు గట్టి పోటీ ఇచ్చారు. ద



# ఏప్రిల్ మాసంలో జరిగిన కొన్ని సంఘటనలు...

1: 'చిన్నారి పెళ్లికూతురు'లో ఆనందిగా నటించిన ప్రత్యూష ఆత్మహత్య– భారత్ మాతా కీ జై నినాదం చేయవద్దంటూ ప్రముఖ ఇస్లామిక్ సంస్థ దారుల్ ఉలూమ్ దేవ్‌బంద్ నుంచి ఫత్వా జారీ.

2: ప్రధాని మోదీ సౌదీ పర్యటన – శనిసింగనాపూర్ ఆలయంలోకి ప్రవేశించేందుకు 'భూమాత రణ్ రంగిణి బ్రిగేడ్' మహిళలు ప్రయత్నించడంతో ఉద్రిక్తత – కశ్మీర్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు ముఫ్తీని ఆహ్వానించిన రాష్ట్ర గవర్నర్ ఎన్.ఎన్. వోహ్రా.

5: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి – పనామా పత్రాల ఉదంతంలో ఐస్‌లాండ్ ప్రధాని రాజీనామా – జూపార్క్‌లో యువకుడి ప్రాణం తీసిన సెల్ఫీ సరదా – ఓయూ ప్రొఫెసర్ కేఆర్ ఆచార్య మృతి – స్టాండప్ ఇండియా కొత్త పథకం ప్రారంభం– బీహార్‌లో సంపూర్ణ మద్యనిషేధం.

6: అద్వానీ భార్య కమలా అద్వానీ కన్నుమూత – ట్రైబ్యునల్ సభ్యుడిని మార్చే యోచన లేదని స్పష్టం చేసిన జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ – ఐపీఎల్ మ్యాచ్‌ల కోసం నీటిని వృథా చేయడం పై బొంబాయి హైకోర్టు విమర్శ.

7: ఐఐటీ ఫీజులు భారీగా పెంపు – శ్రీనగర్ నిట్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తత – కేంద్ర మంత్రి సుజనా చౌదరిపై అరెస్టు వారెంటు – నాగపూర్‌లోని కేంద్రకారాగారం నుంచి ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా విడుదల.

8: ఉగాది వేడుక – బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా లక్ష్మణ్ – బీజేపీ కర్ణాటక అధ్యక్షుడిగా యడ్యూరప్ప – ఐపీఎల్ వేడుక ప్రారంభం.

9: హైదరాబాద్‌లో రాష్ట్రాల న్యాయాధికారుల జాతీయ సదస్సు.

10: కేరళలో పుట్టింగల్ ఆలయం వద్ద బాణసంచా పేలుళ్ళతో జరిగిన అగ్నిప్రమాదంలో 106 మంది దుర్మరణం – భారత్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, చైనాలలో భూకంపం – హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం – హైదరాబాద్‌లో శిక్షణ కేంద్రానికి క్రేన్‌తో తరలిస్తుండగా 70 అడుగుల ఎత్తు నుంచి కిందపడిన విమానం – జేడీయూ చీఫ్‌గా నితీశ్.

11: జ్యోతిరావు పూలే జయంతి – నీట్‌పై సుప్రీం కోర్టు తీర్పు వెనక్కి... వైద్యవిద్యలో ఉమ్మడి ప్రవేశపరీక్ష రద్దు నిర్ణయం ఉపసంహరణ – టీఆర్ఎస్ కార్పొరేటర్లకు శిక్షణ.

12: పద్మ అవార్డుల ప్రదానం.

13: ఘనంగా ఖల్సాపంత్ ఆవిర్భావ దినోత్సవం– తెరాస గూటికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి – మందమర్రి భూగర్భ గనిలో పైకప్పు కూలి ముగ్గురి మృతి.

14: అంబేద్కర్ జయంతి – మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్రారంభం – అగ్ని మాపక శాఖ వారోత్సవాలు.

15: తెలంగాణ కొత్త వంగడాలకు కేంద్రం గుర్తింపు – శ్రీరామ నవమి – జపాన్‌లో భూకంపం. ద

# భాగ్యరెడ్డి వర్మ రచనలు వెలుగులోకి రావాలి!

**అం**బేద్కర్ 125వ జయంత్యుత్సవాలు దేశ, విదేశాల్లో ఘనంగా జరుపుకుంటున్నాం. ఆయన రచనలన్నీ ఇప్పుడువివిధ భాషల్లో ఉచితంగా అందరికి అందుబాటులోకి వచ్చాయి. తెలుగు యూనివర్సిటీ ప్రచురించిన తెలుగు సంపుటాలు కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. అంబేద్కర్‌ని భిన్న పార్శ్వాల్లో దర్శించడానికి ఆయన రచనలు దారి చూపిస్తున్నాయి. అయితే అంబేద్కర్ కన్నా ముందే దేశవ్యాప్తంగా 'ఆది హిందువు'ల, నిమ్నజాతుల (హరిజన అనే పదాన్ని భాగ్యరెడ్డివర్మ నిర్ద్వందంగా వ్యతిరేకించిండు) వారి నాయకుడిగా గుర్తింపు పొందినవాడు భాగ్యరెడ్డి వర్మ. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు మొదలు ఎం.సి. రాజా వరకు ఎందరో మన్ననలు అందుకున్న ఆయన 128వ జయంతి ఈ మే 22న జరుపుకుంటున్నాం. తెలంగాణ ఉద్యమం పుణ్యమా అని భాగ్యరెడ్డి వర్మ గురించి కొంత సమాచారం వెలుగులోకి వచ్చింది. భాగ్యరెడ్డి వర్మ కుమారుడు, 1952లోనే హైదరాబాద్ అసెంబ్లీకి ఎన్నికైన గౌతమ్ 'భాగ్యోదయం' పేరిట ఇంగ్లీషులో చిన్న పుస్తకాన్ని వెలువరించాడు. ఈ పుస్తకానికి మాతృక అంతకుముందు 1921లోనే వడ్లకొండ నరసింహారావు రాసిన రచన. ఈ పుస్తకం ఇప్పుడు



తెలుగు పాఠకులకు కూడా అందుబాటులోకి వచ్చింది. సంతోషం. అయితే భాగ్యరెడ్డి వర్మ రచనలు, ఉపన్యాసాలు, సంపాదకీ యాలు, సృజనాత్మక రచనలు ఇంతవరకూ పుస్తక రూపంలో రాలేదు. వాటి గురించి చాలా తక్కువ మందికి తెలుసు. గతంలో ఒకరిద్దరు భాగ్యరెడ్డి వర్మ రచనల్ని ఈ వ్యాసకర్త నుంచి తీసుకొని ముద్రించడానికి ప్రయత్నం చేసినారు కాని అది ముందుకు సాగలేదు. అంబేద్కర్ ఉత్సవాల్ని ఏడాది పొడవునా జరుపుకుందామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం గానీ, ఈ ఉత్సవ నిర్వాహకులు గానీ ఇప్పుడు భాగ్యరెడ్డి వర్మ రచనల్ని వెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరముంది. ఇంకా చెప్పాలంటే ఆ రచనల్నీ ఆంగ్లంలోకి కూడా తర్జుమా చేసి ఆయన గొప్పతనాన్ని జాతికి చాటి చెప్పాలి.

నిజానికి ఈ దేశ మూలవాసులు దళితులేనని బోధిస్తూ, వారి పట్ల సమాజం చూపిస్తున్న వివక్షా వైఖరిని ఖండిస్తూ ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే ఉద్దేశంతో 1906లోనే 'జగన్మిత్రమండలి' అనే సంస్థను నెలకొల్పి దాని ద్వారా కృషి చేసిండు. 50 సంవత్సరాల జీవితంలో 32 యేండ్లు ప్రజాశ్రేయస్సుకోసం వినియోగించిన భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. నిజాం ప్రభుత్వంతో పోరాడి దళితుల కోసం ప్రత్యేక పాఠశాలలు, బ్రహ్మసమాజ్, ఆర్యసమాజ్, సంఘసంస్కార నాటక మండలి, దేవదాసీ నిర్మూలనోద్యమం, ఆది హిందువుల ఐక్యత, రాజకీయ వాటా కోసం, దళితుల ఆర్థిక, సామాజిక ప్రగతి కోసం ఆయన చేసిన కృషి ఇప్పటికీ గుర్తింపుకు నోచుకోలేదు. ఊరూరా అంబేద్కర్ విగ్రహాలు పెట్టుకుంటున్నప్పటికీ భాగ్యరెడ్డి వర్మకు గతంలో ఉన్న విగ్రహం కూడా కనుమరుగైంది. ఆయన విగ్రహం ఒక్కటి కూడా లేదంటే తెలంగాణ చైతన్యం, ద ళిత చైతన్యమూ రెండూ తగినంతగా లేవని అర్థమవుతోంది.

ఇక అసలు విషయానికొస్తే నేను ఎంతో శ్రమకోర్చి సేకరించిన/ కాపాడిన భాగ్యరెడ్డి వర్మ రచనలు త్వరలో పుస్తక రూపం దాల్చనున్నాయి. నిజానికి ఇప్పటి వరకు భాగ్య రెడ్డి వర్మ ఒక దళితోద్యమ నాయకుడిగానే అందరికి తెలుసు. అయితే ఈయన భాగ్య నగర్, ఆదిహిందూ పత్రికల్ని నడిపించడమే గాకుండా దళితుల హక్కుల కోసం పోరాటం చేసిన తొలి నాయకుల్లో ప్రథముడు. హక్కులు కాపాడడంలో భాగంగానే 1938లోనే ఆది హిందూ పత్రికలో 'ప్రాథమిక హక్కులు' అనే సంపాదకీయం రాసిండు. ఆ కాలంలో తెలంగాణాలో మొత్తం చదువు కున్న తెలుగువారి జనాభా ఐదారు శాతానికి మించదు. అందులో దళితుల అక్షరాస్యతా శాతం మరీ అధ్వాన్నం. అయితే నిమ్నజాతుల వారి గోడు అగ్రకులాల వారికి కూడా తెలియాలి. ముందు వారు స మస్యను సానుకూలంగా అర్థం చేసుకునేందుకు పత్రికా రచన ఉప యోగ పడుతుందని నమ్మి దాన్ని నిర్వహించిన వినయ సంపాదకుడు భాగ్యరెడ్డి వర్మ. పత్రికల్లో రాజరామ్‌మోహన్‌రాయ్, బ్రహ్మసమాజ్, బుద్ధ జయంతి సందర్భంగా రాసిన సంపాదకీయాలు ఆనాటి అనేక విషయాల్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తాయి.

"గ్రామహిందువులు, ఆదిహిందువుల బాలురను స్కూలునకు పంపించినందున వారిబావులలో గాజునూనెను పోసి పారదోలిరి. మరొకచోట నూనెతో భక్ష్యములు చేసుకొనినందున అతనిని చావతన్ని అన్న ఆహారములతో మన్నుగప్పిరి. ఇంకొకచోట సర్కారువారితో ఆజ్ఞను పొంది గోధుమరొట్టెలు చేసుకొని విందారగించు సమయమున హిందువులు తండోపతండాలుగా వచ్చి ఆహారము నంతయు మట్టిలో

కాలం వ్యర్థం కావడంకంటే పెద్ద నేరం యేం వుంటుంది?

**ఆంధ్రమహాసభ వాళ్ళు ప్రతి యేటా 1930 నుంచి నిర్వహించిన సభలకు భాగ్యరెడ్డి వర్మ తప్పనిసరిగా హాజరయ్యే వారు. ఆయా సభల్లో ఆయన చేసిన ప్రసంగాలు కూడా ఆ కాలంలో పత్రికల్లో అచ్చయ్యాయి. ఖమ్మం సభకు తాను వెళ్ళలేక పోయినప్పటికీ తన ఉపన్యాసాన్ని రాసి పంపించడంతో అక్కడ చదవడం జరిగింది.**

కలిపి దుడ్డుకర్రలతో చావమోదిరి. మరొకచోట కూరలలో నెయ్యిని వాడినందులకు, ఊరేగింపులో గుర్రమెక్కినందులకు, సైకిళ్ళపైనెక్కి దారి పోవుచుండ ఆవులను చూచి దిగిదండము పెట్టనందులకు, మొన్న నర్సాపురం తాలూక తూర్పుతాళ్ళ శివారు శిరంశెట్టిల యింట్లో జరిగిన ఆదియాంధ్రుల వివాహ సందర్భమున పెండ్లివారు పీటలపై కూర్చొని యుండగా గడ్డిబుట్టలతో పోవు కాపులను జూచి లేవనందున మాల లంజాకొడుకులారా, మంచములపై పీటలపై కూర్చున్నారా కండ్లు కనబడుటలేదాయాని ఊరుకాపులందరు యేకమై వచ్చి తలుపులు విరగగొట్టి దాగుకొనిన వారందరిని చావమోదిరి. ఆనేకులను గాయములొర్చిరి. కొల్లాబత్తుల వెంకన్న తల పగులగొట్టిరి. కుండల మధ్య దాగుకొనిన 80 సం॥ల ముసలమ్మ నడుము విరగగొట్టిరి. చేతుల జోడించి మొక్కబోయినవారికి చేతులు విరగగొట్టిరి. స్త్రీలను, వృద్ధులను, పిల్లలను వారి ఇష్టమువచ్చినట్లు గాయములు పొందిన నాడు ఆసుపత్రిలో చికిత్స బడయుచున్నట్లు స్థలాంతరమున ప్రకటించిన వార్తవలన తెలియుచున్నది" అని ఆంధ్రా ప్రాంతంలో జరిగిన దాడులను ఏకరు పెడుతూనే, అలాంటివి తెలంగాణలో జరుగకుండా నిజాం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రాథమిక హక్కులు పేరిట రాసిన సంపాదకీయంలో అభిప్రాయ పడ్డారు.

దీనితో పాటుగా ఆదిహిందూ వార్షిక సభల సందర్భంగా చేసిన సుదీర్ఘ వ్యాసాలు ఇది వరకే కొన్ని చిన్న చిన్న బుక్‌లెట్స్‌గా ప్రచురింపబడ్డాయి. వాటిలో పోలీసు, సైనిక విభాగాల్లో ఆది హిందువులను చేర్చుకోవడంలో చూపిస్తున్న వివక్ష, వెట్టి చాకిరిలను విమర్శిస్తూ చేసిన ఉపన్యాసాలు తర్వాతి కాలంలో వ్యాసాలుగా పత్రికల్లో అచ్చయ్యాయి. అలాగే ఆంధ్రమహాసభ వాళ్ళు ప్రతి యేటా 1930 నుంచి నిర్వహించిన సభలకు భాగ్యరెడ్డి వర్మ తప్పనిసరిగా హాజరయ్యే వారు. ఆయా సభల్లో ఆయన చేసిన ప్రసంగాలు కూడా ఆ కాలంలో పత్రికల్లో అచ్చయ్యాయి. ఖమ్మం సభకు తాను వెళ్ళలేక పోయినప్పటికీ తన ఉపన్యాసాన్ని రాసి పంపించడంతో అక్కడ చదవడం జరిగింది. ఇవే గాకుండా సందర్భానుసారంగా వివిధ విషయాలపై భాగ్యరెడ్డి వర్మ దాదాపు 1911 నాటి నుంచి వివిధ పత్రికలకు వ్యాసాలు రాసే వారు. అలా ఆయన రాసిన మొదటి వ్యాసం ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో 1911లో అచ్చయింది.

వీటితో పాటుగా మొత్తం తెలుగులోనే మొట్టమొదటిసారిగా కథలు రాసిన దళితుడు భాగ్యరెడ్డి వర్మ. మాదిగల వెట్టి చాకిరి జీవితాల పట్ల చలించి 'అజ్ఞాతవాసి' అనే పేరిట 1931లోనే 'వెట్టి మాదిగ' అనే కథను భాగ్యరెడ్డి వర్మ రాసిండు. వీటితో పాటుగా గణపతి తత్వం అనే సెటైరికల్ నాటికను కూడా ఈయన రాసిండు.

నిజానికి భాగ్యరెడ్డి వర్మ రచనలు చాలా వరకు అలభ్యంగా ఉన్నాయి. భాగ్యరెడ్డి వర్మ తన పేరు, హైదరాబాద్ పేరూ రెండూ వచ్చే విధంగా ఏర్పాటు చేసిన 'భాగ్యనగర్' పత్రిక ప్రతులు నాలుగైదు సంచికలు మించి ఇప్పుడు అందుబాటులో లేవు. నిజానికి ఈ భాగ్యనగర్ ప్రతులన్నింటినీ ఆంధ్రా ప్రాంతానికి చెందిన కుసుమ ధర్మన్నకు ఇచ్చినట్లు ఈ వ్యాసకర్తతో గతంలో గౌతమ్ గారు చెప్పారు. అయితే ఆ ప్రతులన్నీ అగ్ని ప్రమాదంలో కాలిపోయి ఉండవచ్చనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం జేసిండు. భాగ్యనగర్, ఆదిహిందూ పత్రికా ప్రతులు దొరికినట్లయితే భాగ్యరెడ్డి వర్మ రచనలపై మరింత లోతుగా పరిశీలన చేయడానికి వీలవుతుంది. ఇప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి భాగ్యరెడ్డి వర్మ మీద ఒక ఎంఫిల్ పరిశోధన జరిగింది. నిజానికి నాలుగైదు పిహెచ్‌డీలు చేయగలిగినంత సమాచారం, ఉన్నతి ఉన్న వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ. తెలంగాణ ప్రభుత్వంలోనైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆయన రచనలన్నింటినీ వెలుగులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తే బాగుంటుంది. అలాగే భాగ్యరెడ్డి వర్మ విగ్రహం హైదరాబాద్‌లోని ఆదిహిందూ పాఠశాలలో బస్ట్‌సైజ్‌ది ఏర్పాటు చేసింద్రు. అయితే ఆయన నిలువెత్తు విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి నివాళి అర్పించాలి.

– సంగిశెట్టి శ్రీనివాస్
ఫోన్: 98492 20321
మెయిల్: sangishettysrinivas@gmail.com

## తెలంగాణ ఆందోళన - గాంధీ వాదం పునర్‌స్థాపన



**తెలుగులోకి అనువదించబడిన హిందీ రచన "తెలంగాణ ఆందోళన - గాంధీ వాదం పునర్‌స్థాపన" పుస్తకం, హిందీ, తెలుగు ప్రతులను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు బహుకరిస్తున్న పుస్తక రచయిత రాంజీసింహ ఉదయన్. వృత్తిరీత్యా జర్నలిస్టు అయిన బెనారస్ వాసి ఉదయన్ తెలంగాణ ఉద్యమ సమయంలో హిందీ మిలాప్ దినపత్రికకు హైదరాబాద్ నుంచి చీఫ్ ఎడిటర్‌గా పనిచేశారు.**

సంపద ఆరాధన చేయిస్తుంది.

# 1896 లోనే హైదరాబాద్‌లో మూకీల ప్రదర్శన

**1889**లో థామస్ ఆల్వా ఎడిసన్ కెనెటోస్కోపు కనుగొనడంతో ఈ సినిమా కళ పుట్టింది. తొలుత ఒక నిముషం, రెండు నిముషాలు తర్వాత అయిదు నిముషాల వ్యవధి వరకు నడిచే చిన్న మూకీ సినిమాలు తయారైనవి. ఇట్లాంటి సినిమాలను ముందుగా ఇండియాకు తెచ్చిన వారు లూమియర్ బ్రదర్స్. వీరు 1896లో బొంబాయిలోని వాట్సన్ హొటల్‌లో 'ది సీ బాత్', 'ది అరైవల్ ఆఫ్ ట్రైన్' వంటి చిన్న సిని మాలను ప్రదర్శించి భారతీయులకు సినిమాలను పరిచయం చేశారు. వీటి ప్రేరణతో 1913లో దాదా సాహెబ్ ఫాల్కే తొలి భారతీయ కథా చిత్రం 'రాజా హరిశ్చంద్ర' తీశారు. దీనికన్నా ముందే నిజాం స్టేట్‌లో తెలంగాణ సినిమా చరిత్రకు బీజాలాపన జరిగిన విషయం చాలా మందికి తెలియదు.



తెలంగాణ సినిమా ఏమిటి? తెలంగాణలో సినిమా ఎక్కడిది? తెలంగాణలో సినిమా వాళ్లెవరున్నారు? వంటి ప్రశ్నలు పరిశ్రమలో విజయ విహారం చేసినవి. ఇప్పటి దాకా హైదరాబాద్‌లో జరిగిన సినిమాల సంగతులు వివక్షతో కూడి తెలుగు సినిమా చరిత్రలో ఒక ఉపశీర్షికగా పేర్కొనబడినవి. కానీ తెలంగాణ సినిమాకు భారతీయ సినిమాతో బాటు సమాంతర చరిత్ర ఉన్నది.

1908లో హైదరాబాదులో మూసినదికి పెద్ద ఎత్తున వరదలు వచ్చి జననష్టం,ఆస్తినష్టం భారీగా జరిగింది. ఈ వరదల దృశ్యాలను చిత్రీకరించడానికి ఆరవ నిజాం మహబూబ్‌అలీ కలకత్తాకు చెందిన జె.ఎఫ్.మదన్ బృందాన్ని రప్పించి సినీ కెమెరాలతో వరద దృశ్యాలను షూట్ చేయించారు. ఆ తరువాత ఈ దృశ్యాలను ప్రజల కోసం ప్రదర్శించారు కూడా. దీంతో నిజాం స్టేట్‌లో 1908కి ముందే సినిమాల గు రించిన పరిచయం ఉందని రుజువవుతున్నది. లేకుంటే నిజాం జె.ఎఫ్.మదన్‌ని పిలిచి చిత్రీకరణ జరిపించి వుండే వాడు కాదు. కచ్చితంగా హైదరాబాదులో 1908కి ముందే ఫిలిం స్క్రీనింగ్స్ జరిగినవి. ఇది కాదనలేని సత్యం. 1908లోనే బాబూ పి.ఎస్ అనే ఒకాయన తెలంగాణ అంతటా తిరిగి 'ఇంపీరియల్ బయోస్కోప్ కంపెనీ' పేరున మూకీ సినిమాలు ప్రదర్శించారు. ఈయన 1935లో తయారైన 'శ్రీకృష్ణ తులాభారం'లో కృష్ణుడుగా నటించిన ఎస్.జైసింగ్‌కి తండ్రి. ఈ బాబూ పి.ఎస్. ఎక్కడివాడో తేలాల్సి ఉంది. దీంతో 1908కి ముందే తెలంగాణ సినిమా ప్రారంభమైనదని రూఢీ అవుతున్నది. అదే తెలుగు సినిమా పితామ హుడుగా చెప్పుకునబడుతున్న రఘుపతి వెంకయ్య 1909లో సినిమా ప్రదర్శన మొదలు పెట్టిన విషయం ఇక్కడ గమనార్హం.

పోతే, ఇటీవల 2010లో లండన్ సేజ్ పబ్లికేషన్స్ వారు ప్రచురించిన 'బయోస్కోప్' అనే గ్రంథంలో హైదరాబాదులోని మూకీల నాటి కొన్ని చారిత్రక వాస్తవాలు వెలుగులోకి వచ్చినవి. ఇవన్నీ కూడా 1908కి ముందే హైదరాబాదులో స్క్రీనింగ్స్ జరిగినట్లు రుజువు పరుస్తున్నవి. 1896 సెప్టెంబర్ మొదటి వారంలోనే సికింద్రాబాదు నుండి చిన్న సినిమాల (మూకీలు)తో కూడిన పీప్ హొల్ షోస్ మద్రాసు వెళ్లినట్లుగా స్టీఫెన్ పుట్నాం హ్యూస్ రాశారు. 1897 ఆగస్టులో స్టీవెన్‌సన్ అనే విదేశీ మూకీ చిత్రాల ప్రదర్శకుడు దక్షిణ భారతదేశమంతటా పర్యటిస్తూ హైదరాబాద్ జంటనగరాల్లో ప్రదర్శనలు ఇచ్చినట్లు when film came to madras అనే అధ్యాయంలో రాశారు. పై విషయాలన్నీ 1896 సెప్టెంబర్ 2, 1897, ఆగస్టు 31 నాటి మద్రాసు మెయిల్ దినపత్రికలో రిపోర్టు అయినవి. ఈ స్టీవెన్‌సన్ హైదరాబాదులో ధన వంతుల కుటుంబాల వారికి ప్రైవేటుగా కూడా ఆ రోజుల్లో సినిమా ప్రదర్శనలు వేసి చూపాడు. ఇవి హైదరాబాదులో మూకీల చరిత్రకు బలమైన సాక్ష్యాధా రాలు. దీంతో 120 ఏళ్ళ కిందనే తెలంగాణలో సినిమా ఉందనేది రుజువవుతున్నది.

ఏడవ నిజాం (1911) పాలనకు వచ్చిన తరువాత కూడా సినిమా పట్ల తమ ఆదరణను ప్రకటిస్తూ వచ్చారు. 1920లోనే సెలక్ట్ టాకీస్ కట్టించారాయన. ఇదే సంవత్సరం బీడ్ జిల్లా పర్భనీలో సర్దార్‌ఖాన్ 'దక్కన్ సినిమా' అనే థియేటర్‌ని నిర్మించారు. కాగా మొన్నటి దాకా తెలుగు నాట నిర్మించిన తొలి థియేటర్‌గా విజయవాడలో 'మారుతి'ని చెప్పుకున్నా అది 1921 అక్టోబర్‌లో మొదలైంది. దీంతో థియేటర్ల నిర్మాణంలో కూడా తెలంగాణనే ముందున్నదని తేలిపోయింది. సిని మాల ప్రదర్శన రంగంలో భారతదేశంలో ఎక్కడా జరగని ప్రక్రియ హైదరాబాదులో జరిగింది. అదే మహమూద్‌మియా సినిమా బండి. ఈ ప్రక్రియను పీప్ హొల్ షోలకు కొనసాగింపుగా చెప్పు కోవచ్చు.

1921లో మద్రాసులో తయారైన భీష్మప్రతిజ్ఞ తెలుగువారు తీసిన తొలి మూకీ అంటున్నా అది అరవదేశంలో తయారైన తెలుగు వారి తొలి మూకీ. అయితే తెలుగు నేల (ఆంధ్ర)లో తొలిసారిగా కాకినాడలో సి.పుల్లయ్య 1925లో భక్త మార్కండేయ మూకీ తీశారు. మూకీల కాలంలో మద్రాసు నుండి ఇక్కడికి వచ్చి మూకీలు తీసినట్లు గానీ, ఇక్కడి వారు అక్కడికి వెళ్లినట్లు గానీ ఎక్కడా రికార్డు కాలేదు. ఇక్కడ ఏర్పడిన నిర్మాణ సంస్థలన్నీ హైదరాబాదుకు చెందినట్లు 'దక్కను' అని రాసుకున్నవి. కనుక మూకీల చరిత్రలో హైదరాబాదులో జరిగిన మూకీల చిత్ర నిర్మాణం గురించిన వివరాలను తెలంగాణ సినీ చరిత్రకు తొలి రోజులుగా చూడాలి. కాని మద్రాసుతో ముడిపెట్టరాదు. ఎందుకంటే మద్రాసు కన్నా మూకీల కాలంలో హైదరాబాదు ముందుంది కనుక. అరవ దేశంలో తెలుగు సినిమాలు తీసినదే తెలుగు సినిమా చరిత్ర అయితే, హైదరాబాద్‌లో తయారైన సినిమాలది తెలంగాణ సినిమా చరిత్ర అవుతుంది. ఇది తనదైన స్వంత అస్తిత్వంతో విభిన్న రీతిలో సాగింది.

- హెచ్.రమేష్‌బాబు,
మొబైల్: 94409 25814
మెయిల్: hrameshbabu5@gmail.com

ద

# 'జైలు లోపల' కథలు - అనుశీలన

జీవితాన్ని ఉద్యమమయంగా, ఆలోచనను చైతన్యవంతంగా మలచుకుని తెలంగాణ సమాజంలో స్ఫూర్తి నింపేందుకు అహ ర్నిశలు తపించిపోయిన తెలంగాణ వైతాళికుడు వట్టికోట ఆళ్వారు స్వామి. ఉద్యమ కార్యకర్తగా, సృజనాత్మక రచయితగా, ఆదర్శానికీ, ఆచరణకు మధ్య సమన్వయాన్ని సాధించిన క్రియాశీలి. రచనకు లౌకిక వ్యవ హారాలకు మధ్య అభేద జీవితాన్ని గడిపిన సార్థక జీవన శిల్పకారుడు. తెలంగాణ సమాజానికే కాదు విలువలు కోల్పోతున్న ఉద్యమ ప్రపంచానికి దిశానిర్దే శం చేసిన దార్శనికుడు. సమాజంలోని ప్రతి మనిషి తో అనుబంధాన్ని ఆశించిన సామాజిక చింతనాశీల ర చయిత కనుకే ఆళ్వారుస్వామి 'జైలులోపల' కథ లను రచించగలిగాడు.




వట్టికోట ఆళ్వారుస్వామి జీవితాన్ని జైలు లో పల, జైలు బ యట అని రెండువిధాలుగా విభజించి చూడవచ్చు. నలభై ఆరేండ్లు జీవించిన ఆళ్వారు స్వా మి ఆరు సంవత్సరాలకు పైగా జైలు శిక్షను అనుభ వించాడు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొ న్నందుకు ముషీరాబాద్ జైలులో ఒక సంవత్సరం, హైదరాబాద్ ప్రజల రేషన్ కష్టాలపై ప్రభుత్వ వ్యతిరేక కరపత్రం తీసినందుకు వారం రోజులు, నిజాం ప్రభుత్వంపై పాలనా పరమైన డిమాండ్ల కోసం జరిగిన ప్రజా ఉ ద్యమానికి నాయకత్వం వహించినందుకు ఐదేండ్లు జైలు జీవితాన్ని గడిపాడు. హైదరాబాద్, సికింద్రాబాద్, సంగారెడ్డి, వరంగల్, గుల్బర్గా, నిజామాబాద్ జైళ్లలో ఆళ్వారు స్వామి ఉన్నారు. జైలు జీవితంలో ఆళ్వారుస్వామికి ఎందరో ఉద్యమకారులతో, విభిన్న వర్గాల వారితో పరిచయం కలిగింది. వారి జీవిత నేపథ్యాలను సన్నిహితంగా గమనించడంవల్ల అనేక విషయా లపై విస్తృత అవగాహన పొందడానికి అవకాశం కలిగింది. ఆ విలు వైన అవకాశాల నుంచి విభిన్న వర్గాల జీవన పరిణామాలను, వైవిధ్య మయ మనస్తత్వాలను ఒక చారిత్రాత్మక, సామాజిక వాస్తవికతను 'జైలు లోపల' కథలుగా డాక్యుమెంట్ చేయగలిగాడు. ఆళ్వారుస్వామి జైలు జీవితాన్ని కూడా తన అభిరుచికి, దృక్పథానికి అనుగుణంగా మలచుకున్నాడు. ఆళ్వారు స్వామి బయటి ప్రపంచంలో ఏవిధంగానైతే వ్యవహరించారో జైలు లోపల కూడా దానికి భిన్నంగా జీవించలేదు. ఆళ్వారుస్వామి 1941 లో రచనా వ్యాసంగాన్ని ఆరంభించినట్లుగా తెలుస్తున్నా 1952లో వచ్చిన 'జైలు లోపల' కథాసంపుటి తొలి పుస్తకం నుండే వారి ప్రభావపూరిత సృజనాత్మక రచనలు ప్రారంభమయ్యా యని చెప్పవచ్చు. తెలంగాణ సాయుధపోరాట విరమణ తర్వాత 1951 లో జైలు నుండి విడుదలయిన ఆళ్వారుస్వామికి కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలపై ఏదో వైముఖ్యం కలిగి రాజీనామా చేశాడు. ఆ విధంగా దైనందిన కార్యక్రమాల భారం తగ్గడం వలన, కాలపరమైన వెసులుబాటు వల్లనే ఆళ్వారుస్వామి నుండి అనేక రచనలు వచ్చాయని అర్థమవుతుంది. ఆ వరసలో వచ్చిన తొలిపుస్తకం 'జైలు లోపల'. ఆ ళ్వారు స్వామి, సామాజిక అవగాహనకు, ప్రాపంచిక పరిణామాల విశ్లేషణకు, మానవీయ భావనలకు వేదికగా నిలబడి ఈ కథాసంపుటి అనేక విషయాల ను చర్చించింది.

'జైలు లోపల' సంపుటిలో ఆరు కథలున్నా యి. ఈ ఆరు కథలు అభూత కల్పనలు కావు. ర చయితలు చుట్టూ ఉన్న ప్రపంచం నుండి కథా వస్తువులను స్వీకరించినట్లుగానే జైలు లోపల తన చుట్టూ తిరుగాడుతున్న తన తోటి ఖైదీల దయనీయ జీవితగాథలను వస్తువుగా తీసుకున్నాడు ఆళ్వారు స్వామి. ఖైదీల నిజజీవిత సంఘటనల ఆధారంగా అల్లుకున్న కథలివి. జైలులోని ఖైదీల మీద ఉండే వ్యతిరేక ఆలోచనలు, అనుమానాలను తొలగిస్తూ వారిపట్ల సానుభూతిని కలిగించే కథలు ఇవి. బాహ్య ప్రపంచంలో వుండే కష్టాలు, వేదనలు, పోరాటాలు, అభిప్రాయ భే దాలు, విశ్వాసాలు జైలులోపల కూడా ఎదురవుతాయని తెలుపుతాయి ఈ కథలు. ఈ కథాసంపుటి మొదటి పేజీలో కనిపించే నెహ్రూ మా టల్లో ఒక సత్యం ఆవిష్కృతమౌతుంది. "నిజానికి మనదేశం జైళ్ళలో శిక్ష అనుభవిస్తున్న వారిలో నూటికి 85 మంది నేరప్రవృత్తి గలవారు కాదు. తక్కిన 15 మంది కూడా స్వభావత: నేరకాంఢ్రు కారు. పరిస్థి తులే వారినా విధంగా చేశాయి". ఆళ్వారుస్వామి నెహ్రూ మాటల్ని ప్రత్యేకంగా ప్రస్తావించడంలో అనేక అంతరార్థాలు దాగి ఉన్నాయి. దేశంలోని చట్ట న్యాయవ్యవస్థలు ఎవరికి అనుకూలంగా నడుస్తున్నా యనే అనుమానం మొలకెత్తుతుంది. శిక్షాకాలంలో ఖైదీల నేరప్రవృత్తి లో జైళ్ళు మార్పును తీసుకువస్తున్నాయా అనే సందేహం ఎదురవుతుం ది. నైతికశీలురను కూడా నేరస్థులుగా మార్చే పరిస్థితుల్ని ఎవరు సృ ష్టిస్తున్నారనే మౌలికమైన ప్రశ్నను సంధిస్తుంది. ఈ అనుమానం, సందేహం, ప్రశ్నలనే ఆళ్వారుస్వామి జైలులోపల కథలుగా వినిపించా డు.

'జైలులోపల'లోని మొదటికథ 'పరిగె'. ఒక ఖైదీ ఏడ్పుతో మొదలవుతుంది కథ. తాము ఉద్యోగకాలంలో జైళ్ళలో చేసిన దౌర్జ

మన సంతోషాన్ని చెప్పుకోవాలి, బాధల్ని దిగమింగుకోవాలి.

న్యాలను ఘనకార్యాలుగా, ఖైదీలను క్రూరంగా అణచివేసిన పద్ధతులను అమూల్య అనుభవాలుగా చెప్పుకుంటున్న జవాన్లకు వినబడకుండా దు:ఖాన్ని ఆపుకున్నా ఆపుకోలేకపోతున్న ఖైదీ మల్లయ్య ఏడ్పు అది. 'ఇది జేలు, ఏడ్వటానికి కూడా స్వాతంత్ర్యము లేని' పరిస్థితిని వర్ణిస్తుంది. కథలోని సంఘటనల్ని చూస్తే మల్లయ్య ఏడ్పు ఎందుకో అర్థమవుతుంది.

ఖైదీ మల్లయ్య వంతు మాదిగ. తల్లి చిన్నప్పుడే కూతుర్ని కని ప్రసూతి రోగంలో మరణించింది. తండ్రి కండలు కరిగించి పొట్టలు నింపే ప్రయత్నం చేసాడు. చివరకు ముసలితనంలో మంచం పట్టాడు. తండ్రి బేగారిపని మల్లయ్య మెడబడ్డది. చెల్లెలి పెండ్లి బాధ్యత, తండ్రి చికిత్స, కుటుంబ పోషణ భారంతో మల్లయ్య బతుకు పోరు మొదలైంది. బేగారి పని తర్వాత వేరే కూలిలేక దినమంతా పొట్ట మాడ్చుకునే పరిస్థితి. ఒకరోజున తండ్రి ఆరోగ్యం క్షీణించి ప్రమాద స్థితిలోకి వెళ్ళింది. చెల్లెలి ఏడ్పు ఒకవైపు. ఒకవైపు కడుపుల్లో ఆకలి. మరోవైపు ఎలాగైనా ఈ రాత్రికి తిండిగింజలు సంపాదించాలనే పట్టుదలతో బయటికి వెళ్ళాడు. గ్రామం వెలుపల పొలాల్లో వరి కుప్పలు పేర్చి ఉన్నాయి. వాటి జోలికిపోకుండా ముసిముసి చీకట్లో పరిగె కర్రలను ఏరుకుని కట్టకట్టుకుని సంతోషంగా ఇంటికి బయలుదేరాడు. దారిలో ఎదురైన రైతు తన పొలంలోని కుప్పలనుంచి ఆ ధాన్యం కట్టలను దొంగిలించాడని కోపంతో పోలీస్ పటేలుకు పట్టిస్తాడు. ఇవి పరిగెకట్టలని తన దీనస్థితిని, తండ్రి గతిని తెలుపుతూ బతిమిలాడుకున్నా ఎవరూ వి నలేదు. తుదకు చెల్లెల్ని బలవంతంగా పక్కగ్రామానికి వంతుకు పంపుతారు. 'ఘుమురాత్రివేళ బిక్కురు బిక్కురు మనుకుంటూ దిక్కులు చూస్తూ వంతుకు వెళ్ళిన చెల్లెలు, ఆకలితో, అనారోగ్యంతో ఏ దిక్కూలేని ముసలితండ్రి మంచంలో, తను జైల్లో... చివరికి తండ్రి మరణం, పాడుపడిన ఇల్లు, ఊరు విడిచి ఎక్కడికి వెళ్ళిందో తెలియని చెల్లెలు... ఇది మల్లయ్య ఏడ్పు వెనుకున్న విషాదగాథ. కథ ముగిసినా మల్లయ్య ఏడ్పుమాత్రం లీలగా విన్పిస్తూనే ఉంటుంది.

'పరిగె' కథలో శ్రమదోపిడి, శ్రామిక సౌందర్యం, భూస్వాముల లోభం, పోలీసు పటేండ్ల జులుం, ఆడామగా తేడాలేకుండా చేయించుకునే వెట్టిచాకిరి అంశాలన్ని స్పృశించబడినాయి. రోజంతా పొలాల్లో పనిచేసినా అనుకున్నంత కూలీ ఇవ్వని భూస్వామిని కూలీలు బిచ్చపు గింజలకై ప్రాధేయపడే సన్నివేశం కదిలిస్తుంది. పొలాల్లో చిన్నచిన్న గుట్టలుగా పేర్చి ఉన్న వరికుప్పలను, తన చంకలోని పరిగె కట్టతో పోల్చుకుంటూ మల్లయ్య "అవి ఎంత పెద్దగా నున్నప్పటికి ఈ కట్ట కిందికి రావు. పనికిరాని కుప్పలు కుక్కగొడుగులు" అనుకుంటాడు. కష్టపడి సంపాదించిన పరిగె కట్ట, ఏదైనా అమూల్యమైనదన్న భావాన్ని పేదవాడి స్వభావాన్ని మిళితం చేసి చెప్పిన తీరు రచయిత నైతిక విలువలకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని తెలుపుతుంది. అంత పేదరికంలోనూ, నిర్బంధంలోనూ రక్తబంధాన్ని తలచుకుంటూ తపించిపోయిన మల్లయ్య హృదయం వరికుప్పలకన్నా ఉన్నతమైంది. మల్లయ్య హృదయంలోని దు:ఖ గాఢతను మనలో కలిగించి ఖైదీల వెనుక వున్న యథార్థాన్ని చూపుతూ వారిని ఏవిధంగా అర్థం చేసుకోవాలో తెలుపుతుంది పరిగె కథ.

**ఖైదీ మల్లయ్య వంతు మాదిగ. తల్లి చిన్నప్పుడే కూతుర్ని కని ప్రసూతి రోగంలో మరణించింది. తండ్రి కండలు కరిగించి పొట్టలు నింపే ప్రయత్నం చేసాడు. చివరకు ముసలితనంలో మంచం పట్టాడు. తండ్రి బేగారిపని మల్లయ్య మెడబడ్డది. చెల్లెలి పెండ్లి బాధ్యత, తండ్రి చికిత్స, కుటుంబ పోషణ భారంతో మల్లయ్య బతుకు పోరు మొదలైంది.**

ఈ సంపుటిలో 'మెదడుకు మేత' కథ చాలా సున్నితమైన హిందూ, ముస్లిం మతాల మధ్య గల ఘర్షణను, అనైక్యతను వాదోపవాదాల్ని గురించి చర్చిస్తుంది. ఈ కథలోని హుకుంసింగ్ హిందూమతానికి, లతీఫ్ ముస్లిం మతానికి ప్రాతినిధ్యం వహించే పాత్రలు. వీరిద్దరి మధ్య జరిగే మతపరమైన కవ్వింపు చర్యలు, మతపూరిత ఇష్టాయిష్టాలు, నియమాలు, వాదనలు కథలో ప్రధాన విషయం. వీరిద్దరి మధ్య సయోధ్య నెలకొల్పేలా మాట్లాడుతు, మత సహనాన్ని బోధించే కీలకపాత్ర రాజకీయ ఖైదీ మోహన్‌బాబుది. జైలులో హుకుంసింగ్, లతీఫ్ వాళ్ళ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, తమ మతాన్ని బలపరిచే వాదనలు చేయడంతో కథంతా నడుస్తుంది. జైలు మొత్తం ఇండియా, పాకిస్తాన్‌లుగా హిందూ, ముస్లిం మతాలుగా విడిపోయి కొట్టుకోవడంతో ఒక యుద్ధ వాతావరణం కథలో చిత్రితమైంది. హిందూ ముస్లింల మధ్య భావావేశాలు పెరిగి పోయి మతఘర్షణలుగా ఎలా పరిణామం చెందుతాయనే విషయాన్ని చాలా సహజంగా చూపించాడు ఆళ్వారు స్వామి. అంత చిన్న జైలు ప్రపంచంలో రెండు మతాలకు మధ్య విద్వేషాలు ఎలా పుడుతాయో, పరస్పరం వాదించుకునే మాటలు, విభేదించుకునే మత సంప్రదాయాలు చివరకు ఎంతటి తీవ్రస్థాయికి వెళతాయో స్పష్టంగా, వాస్తవికంగా సహేతుకంగా నిరూపించిన కథ మెదడుకు మేత. నేటికీ అలాంటి సున్నితమైన పరిస్థితులు పునరావృతం కావడం దురదృష్టం. మతాన్ని దాటి మనుషులు ఎదగలేకపోతు న్నారనడానికి నిదర్శనం. భారతదేశంలోని లౌకికవాదులకు, లౌకిక వాదానికి ప్రతీకగా మోహన్‌బాబు పాత్రను నిలిపాడు ఆళ్వారు స్వామి. మరో మాటలో చెప్పాలంటే మినీ భారతం లాంటి హైదరాబాద్‌లో ఎలా లౌకికంగా జీవించాలో మోహన్‌బాబును శాస్త్రీయ విమర్శకుడిగా, భౌతికవాదిగా రచయిత మలిచారు.

మోహన్‌బాబు రాజకీయ ఖైదీ. చురుకుపుట్టించే విమర్శలు, వాదనలు చేస్తాడు. ఆలోచింపజేసే కీలకమైన ప్రశ్నలు వేస్తూ రెండు మతాల మధ్యగల విద్వేష భావజాలాన్ని ఎండగడతాడు. లతీఫ్, హుకుంసింగ్‌లతో జరిగిన వాదనల్లోని వాస్తవికతను, హేతుబద్ధతను విశ్లేషించవలసిన అవసరం ఉంది. వర్తమాన ప్రపంచంతో ముడిపడిన సంక్లిష్ట సమస్యలు ఈ కథలో చర్చించబడ్డాయి.

మనం కోరుకున్న దాన్ని త్వరగా నమ్ముతాం.

ఫ్యాక్టరీలో కూలీలకు, ఇంట్లో పనివాండ్లకు సరైన జీతాలివ్వ కుండా, దానధర్మాలు, అన్నదానాలు చేసే ధనవంతులను గురించి మోహన్‌బాబు ఏమంటాడో వినండి. "దానము, ధర్మము, కారుణ్యము పేర వేలు ఖర్చుపెట్టి వచ్చే కీర్తిప్రతిష్ఠల ముసుగులో కష్టజీవుల నెత్తికొట్టి కోట్లరూపాయలు గడిస్తారు. అంటే వాండ్లీ విధంగా ఖర్చు పెట్టే డబ్బు వాండ్ల విపరీత లాభాల కింద చేతిమైలతో సమానము." నేటికీ ఈ సమాజంలో దానధర్మాల ముసుగులో కోట్లు గడించే పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు కనిపిస్తూనే వున్నారు. వారి కీర్తిప్రతిష్ఠల ముసుగు వెనకున్న రహస్యవ్యూహాన్ని ఆనాడే బట్టబయలు చేసాడు రచయిత.

లతీఫ్ ఇరవై ఏళ్ళ జైలుశిక్ష అనుభవిస్తున్న ఒక హంతక ఖైదీ. మిలిట్రీ క్రమశిక్షణ నియమాలు ఉల్లంఘించినందుకు కోర్టు మార్షల్ విచారణలో మూడేండ్లు శిక్షను పొందిన సెంట్రీ హుకుం సింగ్. మోహన్‌బాబు రాజకీయ ఖైదీ. ముగ్గురూ ఒకే బారక్‌లో ఉండటం వలన అనేక విషయాలు మాట్లాడుకునే అవకాశం ఉండేది. హుకుం సింగ్ ముస్లిం మత వ్యతిరేక విధానాలపై మోహన్‌బాబు మాట్లాడిన మాటలు చాలా లోతైనవి. "హుకుంసింగ్ నీకు లతీఫ్‌కు ఏమిటి భేదం? ఇద్దరూ ఖైదీలు, ఇద్దరూ బీదవాండ్లు. నీ హిందూ మతం నిన్ను విద్యావంతునిగా, బుద్ధిమంతునిగా చేసి నిన్నొక ఆదర్శ మానవునిగా చేసింది లేదు. అదేవిధంగా లతీఫ్‌ను అతని మతం త్రాగుబోతుల నుండి, రౌడీలనుండి, బీదతనం నుండి వేరుచేసి ఉత్తమ పౌరునిగా చేయజాలలేదు. ఈ రోజు అన్నిటికి ప్రధానం రాజకీయాలు. పాలకుడు దుర్మార్గుడా, ప్రజాసేవకుడా అన్నదే ప్రశ్న. పరిపాలనా విధానం వల్లనే ఆయాదేశాల ప్రజల యొక్క ఆర్థిక, సాంఘిక, నైతిక కట్టుబాట్లేర్పడుతుంటాయి. మనము గత చరిత్రను గమనిస్తే ఆర్థిక పునాదులపై పరిణామం పొందుతున్న ప్రపంచ రాజకీయాలతో మన సూత్రాలు ఎదుర్కోజాలనట్లు తేలుతుంది. మతవిధులు కాలము తోకబట్టుకొని పరిస్థితుల కనుగుణంగా తమ ఉనికిని ఇముడ్చుకున్నాయి". 1951లో ఆళ్వారుస్వామి చేసిన పరి శీలనాత్మక విశ్లేషణ సమకాలీన భారతీయ సమాజం లోని ముఖ్యమైన వ్యవస్థలకు అనుసంధానించుకోవలసిన అవసరం ఉంది.

నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మత ఉద్రిక్తతలు చెలరేగు తున్న కాలం ఇది. మతం మనిషిని ఆదర్శమానవునిగా, ఉత్తమ పౌరునిగా మార్చలేకపోతుంది. పైగా అమానవీయ దుశ్చర్యలను రెచ్చగొట్టేశక్తిగా మతాన్ని మనిషి మార్చుకోవడం ఒక వైపరీత్యం.

ఆళ్వారుస్వామి మతానికి, రాజకీయాలకు గల అవినాభావ సంబంధాన్ని ఆనాడే నిశితంగా పసిగట్టగలిగారు. దేశంలో కీలకమైన మతతత్వ రాజకీయ కోణాల్లోని వికృత పార్శ్వాలను స్పష్టంగా చర్చించిన కొన్ని కథల్లో ఈ కథకు చారిత్రక ప్రాధాన్యం ఉంది. కాలదోషం పట్టని కథ ఇది. రాజకీయాలు, పాలకుల పరిపాలనా విధానాలు దేశప్రజలను ఎలా ప్రభావితం చేస్తాయో సూచనాత్మకంగా వివరిస్తుంది.

**ఆళ్వారుస్వామిలోని విస్తృతమైన, లోతైన అవగాహనకు, రాజకీయ చైతన్యానికి, మతసహనానికి, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల గల విశ్వాసానికి, సమన్వయ దృక్పథానికి సాక్ష్యం ఈ కథ. ఇందులో ఇంకా చర్చించవలసిన విషయాలు చాలా ఉన్నాయి. నిజంగా 'మెదడుకు మేత' లాంటి కథ.**

బలమైన ఆర్థికస్థితి ద్వారా ప్రపంచ రాజకీయాల్లో వచ్చిన పరిణామాల్లాంటివి మన విధానాల స్థితిగతులు అవరోధంగా మారుతాయనే పరిశీలన ఇందులో కనిపిస్తుంది. ఆర్థిక కారణాలు రాజకీ యాలను ప్రభావితం చేస్తాయంటూనే సమాంతరంగా మతపూరిత విధానాలు పాలనలోకి ప్రవేశించి తమదైన ఉనికిని ప్రదర్శిస్తాయనే చేదునిజాలను వెల్లడిచేస్తుంది. ఆళ్వారుస్వామిలోని విస్తృతమైన, లోతైన అవగాహనకు, రాజకీయ చైతన్యానికి, మతసహనానికి, లౌకిక ప్రజాస్వామ వ్యవస్థపట్ల గల విశ్వాసానికి, సమన్వయ దృక్పథానికి సాక్ష్యం ఈ కథ. ఇందులో ఇంకా చర్చించవలసిన విషయాలు చాలా ఉన్నాయి. నిజంగా 'మెదడుకు మేత' లాంటి కథ.

'పతితుని హృదయం' కథ న్యాయవ్యవస్థ అమలుచేస్తున్న ఉరి శిక్షను నిరసిస్తుంది. జైలుశిక్ష ఖైదీ నేరపూరిత స్వభావాన్ని మార్చివేసి తదనంతర జీవితం నిజాయితీగా, సాత్వికంగా గడిపే జీవన విధానాన్ని అందించాలి. దానికి విరుద్ధంగా ఉన్న ఉరిశిక్షను చర్చిస్తుంది ఈ కథ. ఒక మనిషి ప్రాణాన్ని తీసే ఉరిశిక్షను నిషేధించాలనే నిర్మాణాత్మక వాదన ఈ కథ ఇతివృత్తం. అనేక హత్యలు, ఘోరనేరాలు చేసిన క్రూర మనస్తత్వం గల ఖైదీ గండయ్య తోటి ఖైదీని ఉరితీశారని తెలిసి తీవ్రంగా దు:ఖిస్తాడు. ఇది అన్యాయం, ఒక మనిషిని ఉరి తీసిన దఫేదారు తిరుపతయ్యకు కఠినశిక్ష వేయాలంటాడు. "చదువుకున్న పెద్దలు, మావంటివాండ్లను జైల్లో పెట్టి బాగుచేయతలచుకున్న పెద్దలు, మనిషిని చంపేదానికి ఖానూను వ్రాస్తే వాండ్ల నుండి మావంటి వాండ్లు ఏం నేర్చుకోవాలె? ఒకడు మనిషిని చంపడమే తప్పు అంటున్న ఖానూను, ఇంకొకడిని ఉరి తీసి చంపమని ఎట్లా అంటుంది?" అని ప్రశ్నించిన గండయ్య గొంతులో పౌరహక్కుల పోరాటకారుల వాదన వినిపించడంలో ఆశ్చర్యమేమీలేదు. ఆళ్వారుస్వామి పౌర హక్కు ల కోసం, శ్రామికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన ఉద్యమకారుడు. ఉరిశిక్షకు వ్యతిరేకంగా మానవతా దృక్పథంతో మానవుడి ప్రాథమికమైన జీవించే హక్కు కోసం ఖైదీ హృదయం ద్వారా శిక్షాస్మృతిని ప్రశ్నించే ప్రయత్నం చేసాడు ఆళ్వారుస్వామి.

'అవకాశమిస్తే' వైవిధ్య శిల్పసమన్వయంతో సాగే కథ. రెండు విభిన్నమైన అంశాలను ఒకే కథలో ఇమిడ్చి ఒకే అంతరార్థాన్ని వినిపించిన సంభాషణాత్మక కథారూపం 'అవకాశమిస్తే...' భార్యాభర్తలైన సరోజిని, శాస్త్రిల మధ్య సరదాగా, వ్యంగ్యంగా జరిగిన వాదోపవాదాల సంభాషణల సారం ఈ కథ. భార్యాభర్తల సంభాషణలో స్త్రీలు నిర్వర్తించే బాధ్యతలు, వెలకట్టలేని చాకిరి, స్త్రీవిద్య, స్త్రీల స్వేచ్ఛ,

అందమైన దాన్ని పట్టుకుంటాం. అవసరపడేదాన్ని వదులుకుంటాం.

పురుషులపై వ్యంగ్యపు విసుర్లు, సుతిమెత్తగా, నిష్ఠూరంగా, నిర్మొహమాటంగా ప్రస్తావించబడ్డాయి. వీరి సంభాషణలో సమాంతరంగా జైలులో చూసిన పఠాను దుస్థితిని వర్ణించడం జరిగింది. పొట్టగడవని పఠాను మిలటరీలో చేరడం, చేరిన ఆరునెల్లకే స్వస్థానం నుండి చాలాదూరం వెళ్ళిపోవాల్సి వచ్చింది. భార్య, ముసలి తల్లి, పదినెల్ల కొడుకు వాళ్ళందరికి పెద్దదిక్కైన పఠాను మిలటరీ క్యాంపులో జరిగిన ఏదో జగడంలో ఇరికి పన్నెండు ఏండ్లు జైలు శిక్షకు గురయ్యాడు. తను నిర్దోషినని ఎంత మొత్తుకున్నా వినేవారు ఎవరూ లేరు. దుర్భరమైన జైలు జీవితం గడపలేక పోయాడు. అతని కుటుంబ స్థితిగతులు ఇతనికి తెలియదు. ఇతని స్థితి వాళ్ళకు తెలియదు. గుండె పగిలి ఇక్కడ, తిండికెళ్ళక అక్కడ బాధపడ్డారు. చివరకు పఠాను పిచ్చివాడుగా పరిగణింపబడ్డాడు. పిచ్చివాడుగా చచ్చాడు. నెహ్రూ జైలుశిక్ష అనుభవిస్తున్న వారి గురించి చెప్పిన మాటల్లోని వాస్తవం పఠాను జీవితంలో దర్శనమిస్తుంది.

ప్రముఖ రచయిత్రి, విమర్శకులు ముదిగంటి సుజాతారెడ్డి సంపాదకత్వంలో 2009లో 'జైలు లోపల' కథాసంపుటి వెలువడిం ది. ఈ సంపుటికంటే ముందే 2008లోనే 'అవకాశమిస్తే' కథపై లోతైన విశ్లేషణ చేశారు. "ఈ కథలో ఆళ్వారుస్వామి స్త్రీస్వేచ్ఛ గురించి, ఇంటిచాకిరీ గురించి మాట్లాడిన భావజాలం కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రభావం వల్ల ఏర్పడినవే. అతని మానవతా దృక్పథం నుంచి పుట్టినవే. కానీ ఆ రోజులలో కమ్యూనిస్టు పార్టీలో తాము ఏం చేస్తున్నారో వాళ్ళ బయటి జీవితంలో ఏం జరుగుతుందో భార్యలకు తెలియజేయని వాళ్ళే ఎక్కువ. పార్టీ ఉద్యమంలోకి ప్రవేశించిన స్త్రీలకు ఉత్తరాలందించటం, వంటపనులు చేయడం వంటి బాధ్యతలనే అప్పజెప్పారు కానీ, తమ ఉద్యమంలో భాగస్వాములను చేయలేకపోయారు. అటువంటి స్త్రీల పరిస్థితులను గమనించిన ఆళ్వారుస్వామి ఆ ప్రశ్నలను ఈ కథలో లేవనెత్తాడు. ఆ రోజుల్లోనే స్త్రీవాద భావజాలం ఆమడదూరంలో ఉన్నప్పుడే స్త్రీస్వేచ్ఛకు పురుషుల మనస్తత్వం, సంస్కారరాహిత్యం కారణాలని మాట్లాడటం మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది" అని సుజాతారెడ్డి ముఖ్యమైన అంశాలను చర్చకు దారి తీసేలా ప్రస్తావించారు. అసలు 'అవకాశమిస్తే..' అన్న కథ శీర్షిక ఖైదీ అయిన పఠాను వృత్తాంతంతోపాటు అంతర్లీనంగా స్త్రీల స్వేచ్ఛా సమస్యలను గురించి చర్చిస్తున్నదనే చెప్పాలి. అవకాశమిస్తే మేము స్త్రీలం మా శక్తిసామర్థ్యాలు ఎంతో చూపిస్తామన్నదే ఈ కథలో ధ్వనిస్తుంది. 'అవకాశమిస్తే...' కథ రెండు కత్తుల మీద సాముచేస్తున్నట్లుగా స్త్రీ స్వేచ్ఛను విషయంగా తీసుకొని ఆమెను ఒక ఖైదీతో పోలుస్తూ ఆ మెకు అన్ని విధాల సమాజంలో అవకాశాలు కల్పించబడాలనే భావజాలాన్ని చెప్పిన కథ ఇది" అని సుజాతారెడ్డి ఈ కథలోని కీలకమైన అంశాలను గుర్తించారు. ఆళ్వారుస్వామి ఈ ఆదర్శాలను, స్త్రీల స్వేచ్ఛను కథగానో, గొప్పదనం కోసమో, కీర్తికోసమో రాయలేదు. తన జీవితంలో ఆచరించిన వాటినే రాసాడు. ఇతరులు ఆచరించాలనే తపనతోనే రాసాడు.

**ప్రముఖ రచయిత్రి, విమర్శకులు ముదిగంటి సుజాతారెడ్డి సంపాదకత్వంలో 2009లో 'జైలు లోపల' కథాసంపుటి వెలువడింది. ఈ సంపుటి కంటే ముందే 2008లోనే 'అవకాశమిస్తే' కథపై లోతైన విశ్లేషణ చేశారు. "ఈ కథలో ఆళ్వారుస్వామి స్త్రీస్వేచ్ఛ గురించి, ఇంటి చాకిరీ గురించి మాట్లాడిన భావజాలం కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రభావం వల్ల ఏర్పడినవే.**

జైలు జీవితం మనిషిలో మానసిక పరివర్తన కలిగించాలి. నేరపూరిత స్వభావాన్ని మార్చివేయాలి. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా నడుచుకునేలా చేయగలగాలి. స్వశక్తితో జీవించగల ఆత్మస్థైర్యాన్ని అందించాలి. మనసును ప్రక్షాళితం చేసేలా జైలులోని వాతావరణం ఉండాలి. కాని దానికి భిన్నమైన వాతావరణాన్ని ప్రతిబింబిస్తుంది 'విధిలేక' కథ. పన్నెండేండ్లకే తల్లితండ్రులు చనిపోయిన నర్సయ్య జీవితంలోని విపరిణామాల చరిత్రే 'విధిలేక'లో చిత్రించబడింది.

చిన్నవయసులోనే పెళ్ళయినా, తల్లిదండ్రులు చనిపోయినా, భార్య పోషణ భారం లేకుండానే నర్సయ్య విద్యార్థి దశ నాల్గవఫారం వరకు సాఫీగానే నడిచింది. ఆ తరువాత నర్సయ్య జీవితం కష్టాలలో కూరుకుపోయింది. అన్నివిధాలా అదుకున్న స్నేహితులు దూరమయ్యారు. చదువు ఆగిపోయింది. నిరుద్యోగంతో భార్యను తల్లిగారింటికి పంపించాడు. వ్యాయామశాల వసతిగృహంగా మారింది. స్నేహితుడైన లక్ష్మయ్య జేబుదొంగగా మారి బతుకుతున్న తీరును చూసి నిశ్చేష్టితుడైతాడు. దొంగతనం అవమానకరమైన పని అని లక్ష్మయ్యను మార్చే ప్రయత్నం చేస్తాడు. లక్ష్మయ్య మారకపోగా తననే మార్చేలా ప్రభావితం చేస్తాడేమోననే భయంతో అతనికి దూరంగా ఉంటాడు. సహాయపడతాడనుకున్న సంపన్న స్నేహితుడు నిస్సహాయత వ్యక్తపరుస్తాడు. నర్సయ్య నిరాశలో మునిగిపోతాడు. అనుకోకుండా జరిగిన దోపిడీ సంఘటనలో అమాయకుడైన నర్సయ్య మూడునెల్ల కఠిన శిక్షతో జైలుకు వెళతాడు. జైలులో వృత్తి దొంగలతో పరిచయం ఏర్పడింది. నర్సయను జైలు జీవితం తీవ్రంగా ప్రభావితం చేసింది. గంజాయి త్రాగడం నేర్చుకున్నాడు. "ఏ విషయాలు సంకోచిస్తూ, ఆలోచిస్తూ పరిశీలించేవాడో అవి ఇప్పుడు నిస్సంకోచంగా వెనకముందు ఆలోచించకుండా జంకుగొంకు లేకుండా ఆచరించడానికి అలవాటు పడ్డాడు". జైలులోనే దొంగతనానికి సంబంధించిన నైపుణ్యాలను నేర్చుకున్నాడు. నర్సయ్య జైలునుండి విడుదలయ్యాక లక్ష్మయ్య ముఠా లోకి చేరాడు. అయితే మొదటి సారిగా దొంగతనం చేయబోయి పట్టుబడ్డాడు. తొమ్మిది నెలల కఠిన శిక్షకు గురయ్యాడు.

ఈసారి జైలులో స్వాతంత్ర్య పోరాటయోధులైన కాంగ్రెస్ వాదులతో పరిచయం అయింది. నర్సయ్య వారితో హేళనగా వాదన పెట్టుకునేవాడు. వట్టికోట ఆళ్వారుస్వామి ఇక్కడే తను చెప్పదలచుకున్న విషయాలన్నింటిని నర్సయ్య ద్వారా చెపుతాడు. "బీదతనము,

మనం సలహా యివ్వగలం గాని నడవడికని (గుణాలను) ఇవ్వలేం.

నిరాదరణ, నిరుద్యోగము, దుష్ట సహవాసము– వీటి ఒత్తిడే నన్నీ రూపానికి తెచ్చాయి. నావంటి వాండ్లందరికీ ఇదే కారణము కారణ మైందని నా అనుభవం. జీవితం ద్వారా ఒక తిరుగు లేని నిర్ణయానికి వచ్చాను" అంటాడు నర్సయ్య. స్వాతంత్ర్యానికి పూర్వము, స్వాతంత్ర్యా నంతరము పరిస్థితిలో, వ్యవస్థలో మార్పు లేదనే వాస్తవాన్ని బలంగా చెప్పదలచుకున్నాడు ఆళ్వారుస్వామి.

మరోవైపు జైలులో ఖైదీలు ఎంత దుర్భరమైన మానసిక క్షోభను అనుభవిస్తున్నారో చెప్పే నర్సయ్య ఆవేశపూరితమైన మాటలు పాఠకులను ఆలోచనా తీవ్రతలోకి తీసుకెళ్తాయి. "ఈ నాలుగు గోడలకు మధ్య కృంగి, కృశించి ఆయువును, వాయువుగా వదుల్తున్న ఒక్కొక్క జీవి కండ్లు విప్పి చూస్తే ఒక్కొక్క భయంకర చిత్రంగా కనిపిస్తారు. ఒక్కొక్కని గాథ పతిత మానవ చరిత్రలో ప్రత్యేక అధ్యాయాలుగా ప్రత్యక్షమవుతాయి. వారావిధంగా తయారుకావడానికి కారణాలైన ఆ దుష్టప్రబల శక్తులేవో తరచి చూడండి" అనే ప్రశ్నలు నేటికీ పాలనా వ్యవస్థలకు సూటిగా తాకుతూనే ఉన్నాయి. జైలు పరిసరాలు, జైలు అధికారుల మనస్తత్వంలో రావలసిన మార్పులు, జరగవలసిన సం స్కరణల కోసం ఆళ్వారుస్వామి అంతర్మథనం, ఆవేదన, తపనంతా ఈ కథలో వ్యక్తమయింది. "నర్సయ్య ఖైదీల పరిసరాల ప్రభావం నుండి తప్పించుకొన ప్రయత్నించ మొదలుపెట్టాడు" అనే మాటలు జైలులో నెలకొన్న నేరపూరిత దుస్థితికి, అమానవీయ ప్రవృత్తులకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఏ నేరం చేయకుండానే జైలుకు వెళ్ళిన నర్సయ్యకు జైలులో నేరస్థులతో సాహచర్యం దొరికి నేరపూరితుడవుతాడు. మళ్ళీ నిజంగా నేరస్థుడిగా జైలుకు వెళ్ళిన నర్సయ్యకు కాంగ్రెస్ వాదులతో స్నేహం ఏర్పడుతుంది. వారు వాస్తవ పరిస్థితుల పట్ల అవగాహన కలిగించి ఓదార్పుతో నర్సయ్య మంచివాడిగా మారే ప్రయత్నం చేస్తారు. ఇంతలో తన భార్య లక్ష్మయ్యను వివాహం చేసుకున్నదని తెలిసి కన్నీళ్ళతో 'చంపేస్తా లక్ష్మయ్యను' అని ఆగ్రహం వ్యక్తపరుస్తాడు. జవానులు లాఠీలతో మోదుతూ నర్సయ్యను ఒంటరిగా గదిలో మూసేస్తారు. నర్సయ్య 'విధిలేక విధిలేక' అని బుసలు కొట్టడంతో కథ ముగుస్తుంది. పాఠకుడి చుట్టూ అనేక ఆలోచనలు ముసురుకుంటాయి. బలీయమైన విధి. బలహీనమైన మనస్కత మధ్య మ నిషి ఎలా నలిగిపోతాడో శక్తివంతంగా చూపుతుందీ కథ.

'మాకంటే మీరేం తక్కువ' కథ నిజమైన పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు చేసే సామాన్య కార్యకర్తల దుస్థితిని సరళమైన సంభాషణలతో ఆవిష్కరిస్తుంది. పోరాటకాలంలో రంగడు, వెంకడు దొంగతనాలు చేసేవారు. అప్పుడు ఉద్యమ నాయకుడైన ఇంద్రసేనారెడ్డి ఇప్పుడు వీళ్ళున్న జైలుకు ప్రభుత్వ విజిటర్‌గా వస్తాడు. రంగడు, వెంకడు గుర్తుపట్టి పలకరిస్తారు. ఇంద్రసేనారెడ్డి మాత్రం వీరిని గుర్తుపట్టలేదు. కొంత ఆలోచన చేశాక పోరాట కాలంలో తన జీవిత ఘట్టాలు, కష్టాలు ఒక్కొక్కటి జ్ఞాపకం రావడంతో వాళ్ళను గుర్తుపడుతాడు. ఆనాటి ఉద్యమకాలంలో జరిగిన సంఘటనను ప్రస్తావిస్తాడు.

**వెంకడు, రంగడు చెప్పిన సమాధానాలు ఆనాటి నాయకుల స్వార్థపూరిత విధానాలను వెల్లడి చేస్తాయి. రంగడు వెంకడులకు దొంగతనం వారసత్వంగా అబ్బింది. వెంకడి అయ్య చిన్నప్పుడు కఠినంగా కొట్టి మరీ దొంగతనానికి సిద్ధం చేశాడు. దాంతోనే పొట్ట నింపుకున్నారు.**

"అందరు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని నిద్రాహారాలు లేక ఉంటుంటే మీరు సమయం కనిపెట్టి దొంగతనాలకు దిగటం ఏం బాగుంది?" అని ప్రశ్నిస్తాడు. అప్పుడు వెంకడు, రంగడు చెప్పిన సమాధానాలు ఆనాటి నాయకుల స్వార్థపూరిత విధానాలను వెల్లడి చేస్తాయి. రంగడు వెంకడులకు దొంగతనం వారసత్వంగా అబ్బింది. వెంకడి అయ్య చిన్నప్పుడు కఠినంగా కొట్టి మరీ దొంగతనానికి సిద్ధం చేశాడు. దాంతోనే పొట్ట నింపుకున్నారు. మరీ పోరాటాన్ని అడ్డుపెట్టుకుని ఇంద్రసేనారెడ్డి లాంటివాళ్ళు అందినకాడికి మరోవిధంగా దోచుకున్నారు. "దొరా మీకు కోపం రాకపోతే ఒకటి అడుగుత. మీరు సర్కార్ మీద కత్తికట్టిన ఆ రోజుల్లో మా నోట్లో మాత్రం మన్నుకొట్టిన్రు. ఎక్కడ పోయినా మీదే గోల, ఏది దొరికినా మీకేనాయె" అన్న రంగడి మాటల్లో ఇంద్రసేనారెడ్డి బండారం బయటపడింది. పోరాటాన్ని అడ్డుపెట్టుకుని అందినకాడికి దోచుకోవడం, ఆపై పోరాట విరమణ పేరుతో ప్రభుత్వ పదవులను సంపాదించుకుని దర్జాగా ఉన్నారు. రంగడు, వెంకడు లాంటి వాళ్ళు, నిబద్ధత గల కార్యకర్తలు బీదరికంలో మగ్గిపోవలసి వచ్చేది. నేటి ప్రజా ఉద్యమంలోనూ అదే దుస్థితి పునరావృతం కావడం విషాదకరం. జెండాలు మోసిన కార్యకర్తలు, సానుభూతిపరులు లాఠీచార్జిలో గాయపడుతూ, లాకప్‌లో మగ్గుతూ, కేసుల్లో ఇరుక్కుని దుర్భరమైన జీవితాన్ని వెళ్ళదీస్తున్నారు. మొక్కుబడి ఉద్యమ నాయకులు ఉద్యోగ జీవులుగా మారడం వట్టికోట కాలం నుండి కనిపించడం ఆశ్చర్యం, విచారకరం.

రంగడు వెంకడి మాటల్లోపల వట్టికోట రచయిత నాటి సమాజం, నాయకుల మీద వ్యంగ్యాత్మక విమర్శలను చేశాడు. నాయకుల దగ్గర నేర్చుకున్నదేముంది దొరా దీంట్ల. మీరే కొన్నాళ్ళు మా పనులకు ఎగబడ్డారని మావోడు అంటున్నాడు. అవునుమరి ఎవరికి నచ్చింది వాండ్లు చేస్తుంటారని" రంగడి కొంటె మాటల్లో నాయకుల దోపిడీ వృత్తాంతాలు దాగి ఉన్నాయి. జైలు నుంచి వెళ్ళిపోతున్న ఇంద్రసేనారెడ్డితో రంగడు "మేము బయటపడగానే మీకాడికే వస్తాం. ఏదైనా కొలువిప్పించురి" అని ఆశగా అడుగుతాడు. "దొంగలనెవరు కొలువుంచుకుంటారురా, మీ పిచ్చిగాని" అంటాడు రెడ్డి. "మీరు సర్కారు నడిపితే మేము చప్రాసి కొలువుకు కూడా పనికిరామా" అని రంగడు చెప్పిన సమాధానంలో అవినీతి మయమైపోతున్న పాలనా వ్యవస్థపై రచయితకు ఎంత ఆగ్రహం ఉందో అర్థమవుతుంది. గజదొంగల్లాంటి నాయకులున్న వ్యవస్థలో కూటికోసం దొంగతనం చేసే ఈ చిల్లర దొంగలే నయమన్నది ఆళ్వారుస్వామి అభిప్రాయం.

మనం జ్ఞాపకం పెట్టుకున్న వాటికంటే మర్చిపోయినవే యెక్కువ.

**వందమంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదు కాని ఒక్క అమాయకుడైనా శిక్షింపబడకూడదనే భారతీయ శిక్షాస్మృతిలోని మౌలిక సూత్రానికి భిన్నంగా జైళ్ళలో శిక్ష అనుభవిస్తున్న అమాయక ఖైదీలు గుర్తుకువచ్చి మనసు వికలం అవకతప్పదు.**

ఆళ్వారుస్వామి తెలంగాణ తొలి ప్రజారచయిత. ఒక రచనకు వస్తువును కాల్పనిక లోకం నుండి తీసుకుని భావుకతా ధోరణిలో రాసే సాధారణ ఆత్మాశ్రయ రచయిత కాదు ఆళ్వారు స్వామి. ప్రజాదరణ కోసమో, కీర్తి వ్యామోహంతోనూ, సంచలనాత్మక వైఖరితోనూ రచనా వ్యాసంగాన్ని స్వీకరించలేదు. తనచుట్టూ ఉన్న ప్రపంచంలోని సమస్యలు, అస్తవ్యస్త రాజకీయ పరిస్థితులు, అనివార్య స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు, తన ప్రాంత విముక్తికోసం, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలకోసం నిరంతరం తపించిన నిబద్ధ రచయిత. నిస్వార్థ ఉద్యమసారథి. జైలు జీవితంలోనూ సాటి ఖైదీల హక్కుల కోసం పోరాడాడు. ఖైదీలతో కాలక్షేపం చేయకుండా వాళ్ళ జీవిత మూలాల్లోకి వెళ్ళి ఒక్కొక్కరి విషాద వృత్తాంతాలతో మమేకమై వాటిని కథలుగా మలచగలిగాడు. పరిసరాలు, సామాజిక నేపథ్యాలు, రాజకీయ వాతావరణం మనుషులను ఏ దుస్థితికి తీసుకువెళ్తాయో 'జైలు లోపల' కథలు చదివితే అర్థమవుతుంది. వందమంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదు కాని ఒక్క అమాయకుడైనా శిక్షింపబడకూడదనే భారతీయ శిక్షాస్మృతిలోని మౌలిక సూత్రానికి భిన్నంగా జైళ్ళలో శిక్ష అనుభవిస్తున్న అమాయక ఖైదీలు గుర్తుకువచ్చి మనసు వికలం అవకతప్పదు.

కథకుడిగా ఆళ్వారుస్వామి సరళమైన వాక్యాన్ని సాధనంగా చేసుకుని కథనాన్ని నడిపించాడు. జైలులోపలున్న ఖైదీలను ప్రధాన వస్తువుగా తీసుకోవడమే సమాజం మీద రచయితకున్న బాధ్యతను, కథ సాధించవలసిన ప్రయోజనంపై రచయిత దృక్పథాన్ని ఆవిష్కరిస్తుంది. ఆ దృక్పథానికి అనుగుణంగా సహజమైన సంభాషణలతో, నిరాడంబరమైన స్థానీయ పలుకుబడులకు ప్రాధాన్యమిస్తూ స్పష్టమైన భావాలతో ఇతివృత్త చిత్రణ చేశాడు. ఎంతటి విషయ తీవ్రత గల సమస్యలైనా, సంక్లిష్ట పరిణామాలనైనా, సులభగ్రాహ్యంగా చర్చించగల కథనశైలి ఆళ్వారుస్వామిది. పౌరహక్కులు, పేదరికం, స్త్రీల సమస్యలు, ఉరిశిక్ష రద్దు, మతం, రాజకీయ సిద్ధాంతాలు, ఉద్యమ పోరాటాలు, సామాజిక వాస్తవికత, జీవన తాత్వికత లాంటి బ రువైన అంశాలు సులభతరంగా, ఆలోచనాత్మకంగా అందించారు. సంభాషణల్లో హాస్యం, వ్యంగ్య స్ఫూర్తి తొంగిచూస్తుంది. చెప్పదలచుకున్న సందేశం, ఆదర్శం కథలో అంతర్లీనంగా అందుతుంది. పఠితల్లో సున్నితంగా మేధోమథనం, హృదయమథనం ఏకకాలంలో జరగడం ఆళ్వారుస్వామి రచనాశిల్ప నైపుణ్యంగా గుర్తించవచ్చు.

ఆళ్వారుస్వామి కథల్లో తెలంగాణ పదజాలం జీవశక్తి తొణికిసలాడుతూ అచ్చమైన తెలంగాణాతనాన్ని ప్రతిబింబిస్తుంది. పాత్రల సహజవర్తనకు తెలంగాణ వ్యావహారిక పదప్రయోగాలు బలం చేకూరుస్తాయి. "వద్దురోలక్కమా అంటే వినక మా నాయన నాకొక పసిగుడ్డ నంటగడ్తే నేనెట్లా ఊరుకుంటా"ననే వాక్యంలో 'వద్దురోలక్కమా' అనే మాట నల్లగొండ ప్రాంతంలో విరివిగా వ్యవహరించబడే పదం. ఈ మాట క్రమంగా కనుమరుగవుతున్నట్లుగా కనిపిస్తుంది. అదేవిధంగా 'ఎంతమంది పెండ్లిండ్లను ఎత్తకొట్టారు రా', 'గట్టాగట్టా ఆ యంకల్లో ఇంకోడిని అడుగుపెట్టనిచ్చిందురా', 'గప్పాలు కొద్తుండు', 'ఇటే వస్తుండశ', 'ఎంబడి మన జమేదారే ఉండు' మొదలైన వాక్యాలు తెలంగాణ నుడికార సౌందర్యానికి సాక్ష్యాలు. తెలంగాణ గ్రామీణ ప్రజల వీర మాండలిక పదాలు, ప్రాంతీయ యాసా వైవిధ్యాలు ఈ కథల్లో కనిపించవు. ఉర్దూ పదాలు, తెలుగు ఉర్దూ సమ్మిళిత వాక్యప్రయోగాలు ఎక్కువగా కనిపించవు. ఒకచోట మాత్రం 'ఖానూనంటే ఏం, పిల్లకాయలాటనుకున్నావా? అనే వాక్యముంది. ఆళ్వారుస్వామి సాహిత్య సమావేశాలకు, పార్టీ సభలకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా విజయవాడ ఎక్కువగా వెళ్లేవాడని తెలుస్తుంది. ఆ ప్రభావంతోనే పిల్లకాయలాటనుకుంటున్నావా? అనే పదాన్ని రాసినాడనుకుంటా. ఆ సందర్భంలో అక్కడ "ఏం పిల్లలాట పరాషికమా' అనే ప్రయోగం సహజంగా ఉండేది. భాషపై ఇలాంటి ప్రభావాలు ఉండటం సాధారణమైన అంశంగా స్వీకరించవచ్చు. ఆళ్వారుస్వామి సంభాషణల్ని కథను నడిపించడానికి కాకుండా సమాజాన్ని కదిలించడానికి వాడుకున్నాడు. విభిన్న జ్ఞానభావాల చైతన్యం పెంపొందించడానికి ఆయా పాత్రల్లో కి ప్రవేశించి తన దృక్పథాన్ని ప్రకటించడానికి సంభాషణల్ని వాహికగా మార్చుకున్నాడు.

ఆళ్వారుస్వామిని జైలు జీవితం అమితంగా ప్రభావితం చేసిందని ఈ జైలు కథలు చదివితే తెలుస్తుంది. పాలనా వ్యవస్థకున్న హింసాత్మక ప్రవృత్తి, బతుకుదెరువుకు అడ్డంపడే ఆధిపత్య వర్గాల పెత్తనం, పుట్టు బానిసలా చూస్తూ వెట్టిచాకిరి చేయించుకోవాలనే వాతావరణం మీద జైలు జీవితం తర్వాత స్పష్టమైన అవగాహనకు వచ్చినట్లుగా ఆళ్వారుస్వామి తదనంతర జీవితాన్ని, రచనల్ని చదివితే అర్థమవుతుంది.

'ప్రజల మనిషి' నవలలోని బషీరు పాత్ర ద్వారా కూడా ఆళ్వారుస్వామి ఆలోచనా విధానాన్ని, అవగాహనా పరిణామ క్రమాన్ని మరింతగా తెలుసుకోవచ్చు. స్వాతంత్ర్యానికి పూర్వం జైలు జీవితం నేపథ్యంగా వచ్చిన సాహిత్యాన్ని పరిశీలిస్తే తెలంగాణలో నెలకొన్న సామాజిక వాతావరణం, రాజకీయ చైతన్యం, వ్యక్తుల ఆలోచనా ధోరణులు ఇంకా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా జైలు లోపల కథలపై ఈ పరిశీలనను ఒక చిన్న ప్రయత్నంగా భావించవచ్చు.

**–డా॥ ఎస్. రఘు,**
**ఫోన్: 9848208533**
**మెయిల్:** raghusr17@gmail.com

మనం నిజాయితీగా వుండి తీరాలి, సంపన్నులుగా కాదు.




పుస్తకం: గ్రంథావలోకనం (పీఠికలూ సమీక్షలూ)
రచన : ఆచార్య ఎస్వీ రామారావు
వెల : రూ.100
ప్రచురణ: పసిడి ప్రచురణలు
ప్రతులకు: శ్రీమతి ఎస్. స్వయంప్రభ
ఫ్లాట్ నెం.205, సాయి బాలాజి రెసిడెన్సీ
చిత్రలే అవుట్, ఎల్బీనగర్, హైదరాబాద్
ఫోన్: 984 801 2053




పుస్తకం: ఈలం విముక్తి పోరులో మహిళలు
రచన : అడిల్ యాన్
అనువాదం : షహీదా
వెల : రూ.50
ప్రతులకు : అన్ని పుస్తక కేంద్రాలు



పుస్తకం: గాలిలో తేలిపోతున్నాం
(అమెరికా అనుభవ కథలు)
రచన : కూతురు రాంరెడ్డి వెల : 100
ప్రతులకు : ప్లాట్ నెం.11, ఇం.నం. 6-67,
సుప్రభాత్-2, కాచవాని సింగారం పోస్ట్,
ఘట్‌కేసర్ మం, రంగారెడ్డి - 500088,
ఫోన్: 9000415353



పుస్తకం: కవి జనాశ్రయము
(తొలి తెలుగు గ్రంథము)
రచన : మల్లియ రేచన
వెల : రూ.150
ప్రచురణ: తెలంగాణ సాహిత్య పరిశోధన కేంద్రము
ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలలో




పుస్తకం: మధుగీత
రచన : వల్లపురెడ్డి బుచ్చారెడ్డి
వెల : రూ.300
ప్రచురణ: కుసుమ్ కుమారి ప్రచురణలు
ప్రతులకు: ఎస్.బి. కుసుమ్ కుమారి,
మహబూబ్‌నగర్, సెల్: 94908 04157
మరియు అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు



పుస్తకం: నది రేపటి గీతం
(కవితా సంకలనం)
రచన : రేడియం వెల : రూ.80
ప్రతులకు : జె. కొండన్న, ఇంటి నెం.
23-4-338, సుల్తాన్‌షాహీ, గుమ్మాస్ ప్రక్కన,
హైదరాబాద్ -65.
ఫోన్: 9291527757, 9490909729



పుస్తకం: కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి
వెల : అమూల్యం
ప్రచురణ: 'సుధాధర' పబ్లికేషన్స్,
మానవతా పబ్లికేషన్స్
ప్రతులకు: బి-002, ప్రసాద్ ఎన్‌క్లేవ్,
హెచ్.నెం.3-4-778, బర్కత్‌పుర, హైదరాబాద్
సెల్: 9848994240




పుస్తకం: పక్షకులు ఎలా ఎగురుతాయి?
రచన : డా॥ కె.బి.గోపాలం
వెల : రూ.30
ప్రచురణ: విజ్ఞాన ప్రచురణలు, మంచి పుస్తకం
ప్రతులకు: 12-13-439, వీధి నెం.1
తార్నాక, సికింద్రాబాద్-17
ఫోన్: 94907 46614




పుస్తకం: సీమ గొంతుక వినండి
రచన : అరుణ్
వెల : రూ.50
ప్రచురణ: కర్నూలు యూనిట్
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో




పుస్తకం: మెయిన్, రాక్షసుడు
అనువాదం : కె.సురేష్
వెల : రూ.100
ప్రచురణ: మంచి పుస్తకం
ప్రతులకు: 12-13-439, వీధి నెం.1
తార్నాక, సికింద్రాబాద్-17
ఫోన్: 94907 46614

## పుస్తక పరిచయం

పుస్తక పరిచయం శీర్షిక ద్వారా వివిధ పుస్తకాలను పాఠకులకు పరిచయం చేసే ప్రయత్నం ఇది. ఈ వేదిక ద్వారా పాఠకులకు తమ పుస్తకాలను పరిచయం చేయాలనుకునే రచయితలు, ప్రచురణ సంస్థలు తమ పుస్తకాలు రెండు కాపీలను దిగువ చిరునామాకు పంపించవచ్చు. వీలు వెంట వాటిని ప్రచురిస్తాం. సమకాలీన సామాజిక అంశాలతో కూడిన కొత్త పుస్తకాలకు ప్రాధాన్యం.
పుస్తకాలు పంపించాల్సిన చిరునామా:

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND : "CHANDRAM" 490, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644 Mobile: 9030626288
E-mail: deccanlandindia@gmail.com www.deccanland.com

# CENTRAL BOOK SHOP

**ABIDS**
5-9-186,Behind SBH(H.O)
Gunfoundry,Hyd-1.
Ph: 66468646,23203108

**AMEERPET**
Lane Opp.Green Park Hotel,
Hyderabad.
Ph: 2340 0789

CBS Global Service

CENTRAL BOOK SHOP
ABIDS / AMEERPET

- SCHOOL BOOKS
- GENERAL BOOKS
- STATIONARY & GIFTS



DECCAN LAND, Telugu Monthly Magazine 1- May - 2016
Postal Dates: 2nd & 3rd Every Month

RNI Regn. No. APTEL/2012/46784
Postal Permission, LII/RNP/HD/1167/2015-17

# MNR EDUCATIONAL TRUST
# &
# MNR RESEARCH CONVENTIONS (P) LTD.

# 2-23 B / 350, Bhagyanagar (Phase III), Near HMT Hills, Opp : JNTU Kukatpally, Hyderabad – 500 072, India.
Ph : +91-40 - 23890835, 23899795 Fax : +91-40 -23897380
E-mail : info@mnrindia.org website : mnrindia.org

**EDUCATIONAL TRUST**

**MNR EDUCATIONAL TRUST** established in 1974 at Hyderabad is a leading education power house in South India. The Trust governs 73 Institutions with 45,000 students & 2100 teaching staff in its various institutions. MNR Educational Trust offers courses ranging from Primary education to Graduation / Post – Graduation & Research.

*73 top Grade Institutions*

- MNR Medical College
- MNR Dental College
- MNR Ayurveda Medical College
- MNR College of Physiotherapy
- MNR Master of Science (Medical) College
- MNR Institute of Paramedicals
- MNR College of Nursing
- MNR School of Nursing
- MNR College of Pharmacy
- MNR Teacher Education Colleges (D.Ed), (B.Ed) & (M.Ed)
- MNR College of Engineering & Tech
- MNR TPT Teacher Education Colleges
- MNR Degree Colleges
- MNR Junior Colleges
- MNR Residential Junior Colleges
- MNR Residential Schools
- MNR Group of Schools



M N Raju
Chairman



M. Ravi Varma
Vice-Chairman

**RESEARCH CONVENTIONS (P) LTD.**

E-mail : research@mnrrc.com website : mnrrc.com

**MNR RESEARCH CONVENTIONS (P) LTD.** is another wing of education. It has been functioning through its institutions of varied purposes.

- MNR GREEN EMIRATE EDUCATIONAL SERVICES LLC, Abu Dhabi, UAE.
- MNR TALENT & SKILL DEVELOPMENT INSTITUTE, Dubai, UAE.
- MNR INVESTMENT LLC., Dubai.
- MNR TEACH-TRILLION DMCC, Dubai.
- MNR GOLDEN KIDS, (A group of Play Schools in India and Abroad)
- MNR PRE-PRIMARY TEACHER TRAINING COLLEGES, (A group of Training Colleges in India and Abroad)
- i-Mantra e-magazine : one and only e-magazine aimed to create motivation and 'i Can' attitude among the readers, through sharing life experiences of the writers. www.imantra.org email : ican@imantra.org



Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, St.No.11, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar